Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 244 Issue No : 244 | శుక్రవారం Friday | మే 22, 2026 22 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## భారత్–ఆఫ్రికా ఫోరమ్ సదస్సు వాయిదా

ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో నెలకొన్న అత్యవసర "ఆరోగ్య పరిస్థితి" కారణంగా, భారత్-ఆఫ్రికా ఫోరమ్ సదస్సు వాయిదా పడింది.

2 పేజీలో..




## తమిళనాడు కేబినెట్ విస్తరణ..

59 ఏళ్ల తర్వాత అధికారంలో కాంగ్రెస్

2 లో

# హార్సవీణ..హార్సవీణ నే..!

## అరవ శ్రీదరా ఆలకించవా నామొర అన్నది మొన్న..

- మధురమైన గాయం మరిచిపోదు ఈ హృదయం అంటూనే..
- ఇలా ఎంతకాలం భరించా లంటూ గాణాన్ని పాడింది..
- ఇప్పుడేమో గుట్టుచప్పుడు కాకుండా చేసిన వాటిని బైట పెట్టింది..
- కట్టప్ప బాహుబలి వెన్నుపోటు పై ప్రశ్నించింది..
- జరిగే మదనంలో విషమేదో రసమేదో తేలేనా అంటూనే..
- వాటి వెనుక ఉన్న రసజ్ఞతను రట్టు చేస్తుంది..
- అంతులేని కథలా ఎమ్మెల్యే అరవ ఎపిసోడ్..
- అరవ శ్రీధర్ కోసం ఆవేదన తో ఆ మహిళ...
- అన్యాయం చేశాడని ఆరోపించింది..ఆరోపణలు చేస్తుంది..
- అరిచి గోల చేసి అనేక మార్గాలలో అవమానించబడుతూనే..
- చివరికి ఆవేదన తో ఆలాపనలు వినిపిస్తోంది..
- ఆనాడంతా ఆనందమయం..నేడంతా అయోమయం..
- ఇంకెన్నాళ్లీ ఈ అయోమయం..
- ఇదేనా ప్రజానీకానికి ఇచ్చే గౌరవం..
- ఈ కథకు ముగింపు పడేదెన్నడు..
- ఇంకెన్ని కథలు దాగి ఉన్నాయి వీరి కథలో..
- అరవ శ్రీదరా...ఏమిటయ్యా ఈ ఆడియో వీడియోలు..

(రామమోహన్ రెడ్డి)

రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతుంది. ఆయనపై గత కొన్ని నెలలుగా హార్సవీణ చేస్తున్న ఆరోపణలకు ముగింపు లేకుండా పోతుంది.బాధిత మహిళ ఓ వైపై న్యాయపోరాటం చేస్తూనే ఎమ్మెల్యే అరవశ్రీధర్ కు సంబంధించిన ఆడియో వీడియోలు ఒక్కొక్కటిగా బాహ్యప్రపంచానికి బహిర్గతం చేస్తూనే ఉంది. ఇక కొత్తగా "గెలుపులేని సమరం జరుపుతోంది సమయం ముగించేదెలా ఈ రణం మధురమైన గాయం మరిచిపోదు హృదయం ఇలా ఎంతకాలం.. భరించాలి ప్రాణం గతంలో విహారం కలల్లోని తీరం అదంతా భ్రమంటే.. మనశ్శాంత మంటే ఏవో జ్ఞాపకాలు వెంటాడే క్షణాలు దహిస్తుంటే దేహం..







వెతుక్కుందా మైకం అలలుగా పడిలేచే.. కడలిని అడిగావా తెలుసా తనకైనా.. తన కల్లోలం ఆకాశం తాకే.. ఆశ తీరిందా తీరని దాహం.. ఆగిందా జరిగే మదనంలో.. విషమే దో రసమేదో తేలేనా.. ఎప్పుడైనా ఎన్నాళ్ళైనా పగలై సెగలై.. యెదలో ఆ రగిలె.. పగలూ రేయీ ఒకటై నరనరాల లోనా.. విషమ యిందీ ప్రేమా చివరకు మిగిలేది.. ఇదే అయితే విధి రాత తప్పించ తరమా"అంటూ అలాపనలను అలపిస్తూ తన ఆవేదన ను వ్యక్తం చేస్తుంది హార్సవీణ. అయితే ఈ ఆలాపనలు, ఆరోపణలు చూసే వారికి వినేవారికి కొందరికి ఆనందం మరికొందరికి అసహ్యం పుట్టిస్తున్నప్పటికి ఆ సంఘటన కు సంబంధించిన వారికి మాత్రం ఈ సమా జం లో సిగ్గు ఎగ్గు లేకుండా సమాజ సేవం టూ తిరగడం చూస్తుంటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉందని చెప్పక తప్పడం లేదు.రెండు చేతులు కలిస్తేనే శబ్దం వస్తుందన్నది ఎంత నిజమో ఈ హార్సవీణ, అరవ శ్రీధర్ ల వ్యవహారంకూడా అలాగే అని వస్తున్న ఆరోపణలు, చూపిస్తున్న ఆధారా లపై అటు ప్రభుత్వం కానీ ఇటు పోలీసు అధికారులు కానీ ఎందుకు మౌనం వహిస్తున్నారన్న అనుమానం కలుగుతోంది.

2 పేజీలో..

### భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు

# మొదటి ప్రాధాన్యం

## 2028 చివరినాటికి ప్రాజెక్టులు ప్రారంభించేలా కార్యాచరణ


- మంత్రుల కమిటీ, అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సీఎం
- పెట్టుబడిదారులకు సింగిల్ పోర్టల్ ద్వారా సేవలు
- గోవా ప్లస్‌గా సూర్యలంక బీచ్
- త్వరలో బాపట్ల మాస్టర్ ప్లాన్
- 23 నెలల్లో ఏపీకి 756 ప్రాజెక్టులు, రూ.21.64 లక్షల కోట్ల పెట్టుబడులు
- రాష్ట్ర యువతకు 21.20 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు
- ఎంఓయూలు, ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల గ్రౌండింగ్ ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా జరగాలని, డిసెంబర్ 2028 కల్లా ప్రారంభమయ్యేలా చూడాలని మంత్రుల కమిటీ, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్రం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపాలన్నారు. విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఎంఓయూల స్థితిగతులు, ప్రాజెక్టుల పురోగతిపై ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. మంత్రుల కమిటీ తీసుకున్న చర్యలు, ప్రస్తుత కార్యాచరణ, భవిష్యత్ ప్రాజెక్టుల గురించి వివరించారు. ఈ 23 నెలల్లో రూ.21,64,258 కోట్ల విలువైన మొత్తం 756 ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని, వీటితో 21,20,567 ఉద్యోగాలు వస్తున్నట్టు తెలిపారు. ప్రైవేటు రంగంలో ఏవియేషన్ ప్రాజెక్టులను ఆకర్షించేలా చర్యలు చేపడతామని లోకేష్ చెప్పారు. పెట్టుబడుల సాధనలో దేశంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఏపీ పేరు మార్మోగుతోందని, ఎంఎస్ఎంఈల అనుమతులు, ఇతర వివరాలను త్వరలోనే వెబ్ సైట్ ద్వారా అందిస్తామని లోకేష్ తెలిపారు.

2 పేజీలో..





## ఎబోలా కలకలం..

- భారత్-ఆఫ్రికా శిఖరాగ్ర సదస్సు వాయిదా!
- విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చర్చించి నిర్ణయం
- ఆఫ్రికా కూటమితో సంప్రదింపులు
- డీఆర్‌సీ, ఉగాండాలో అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ

ఢిల్లీ : ఆఫ్రికా ఖండంలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ కలకలం రేపుతుండటంతో ఢిల్లీలో జరగాల్సిన నాలుగో 'భారత్-ఆఫ్రికా ఫోరమ్ సమ్మిట్' వాయిదా పడింది. మే 28 నుంచి 31 వరకు జరగాల్సిన ఈ సదస్సును ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితుల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డీఆర్‌సీ), ఉగాండా దేశాల్లో ఎబోలా వ్యాప్తి తీవ్రంగా

- మిగతా 2లో..

# మరి ఎవరిది గొడ్డలి పార్టీ?

## ఎవరివి హత్యా రాజకీయాలు?

- మా కుటుంబంలో ముగ్గురిని కోల్పోయాం
- మా తాతను చంపిందెవరు? వారిని కాపాడిందెవరు?
- మా నాన్ననూ అసెంబ్లీలో బెదిరించిన చంద్రబాబు
- ఆ తర్వాత ఒకటి, రెండు రోజుల్లోనే మహానేత మరణం
- మా బాబాయి వివేకానందరెడ్డిని ఎవరు చంపారు?
- ఆ హత్య చేసిన వ్యక్తి పోలీస్ వత్తాసుతో తిరుగుతున్నాడు
- తానే హత్య చేసినట్లు మీడియా ఇంటర్వ్యూల్లో చెప్పారు
- జైల్లో ఉండాల్సిన దస్తగిరి బయట ఎందుకున్నాడు
- దస్తగిరి కోసం చంద్రబాబు ఖరీదైన లాయర్
- వైసీపీ అధినేత వైయస్ జగన్



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : మావిగన్ అంటే చంద్రబాబుకు గుండె ఆగిపోయేలా ఉందని, ఆ పేరు వింటేనే ఆయన బీపీ పెరిగిపోతోందని, బదులివ్వలేక ఇష్టానుసారం మాట్లాడుతూ విరుచుకుపడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. తన కుటుంబంలో తాతతో సహా, ముగ్గురిని కోల్పోయానన్న ఆయన, అసలు ఎవరిది గొడ్డలి పార్టీ అని ప్రశ్నించారు. మల్లెల బాబ్జీ అనుమానాస్పద మృతి మొదలు, వంగవీటి రంగా, పింగళి దశరథరామ్ హత్య కేసుల్లో అందరి వేలు ఎవరిని చూపాయో గుర్తుంచుకోవాలన్న వైయస్ జగన్, అసలు హత్యా రాజకీయాలు ఎవరు చేశారని, చేస్తున్నారని సీఎం చంద్రబాబును నిలదీశారు. ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న చంద్రబాబు, చివరకు సోషల్‌మీడియాపైనా సెన్సార్‌షిప్ కోసం కుట్ర చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రం ఇప్పుడు ఒక జంగిల్‌రాజ్‌గా మారిందని తేల్చి చెప్పారు.

మాట్లాడితే బోత్ ఆర్ నాట్ సేమ్ అంటూ విమర్శిస్తున్న మంత్రి లోకేష్‌కు చురకలంటించిన శ్రీ వైయస్ జగన్.. వైయస్సార్‌సీపీకి, టీడీపీ ఎక్కడా సరికాదంటూ.. 'ఎస్. బోత్ కెనాట్ బి సేమ్' అని ఉదాహరణలతో సహా వివరించారు."ప్రజలు నిజంగా ఈరోజు తమ బతుకు బండిని నడపడానికి అష్టకష్టాలు పడుతున్న పరిస్థితుల మధ్య, వారి బాగులను గాలికి వదిలేసి, తామిచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచిన పరిస్థితి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దారుణమైన అవినీతి, దోపిడీ, మాఫియా సామ్రాజ్యాన్ని నడుపుతూ, ప్రశ్నించే గొంతులను పాశవికంగా అణగదొక్కుతూ రాష్ట్రాన్ని ఒక జంగిల్‌రాజ్ గా మార్చారు. రాష్ట్రంలో చంద్రబాబు గారి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లవుతోంది. ఈ రెండేళ్లుగా, ఆయన ప్రజలకు ఫలానా మంచి చేశాను అని చెప్పుకునే పరిస్థితి ఏదీ లేదు. రెండేళ్ల ప్రోగ్రెస్ రిపోర్టు చూస్తే ఒకే ఒక పాయింట్.. మనం దరికీ మళ్లీ మళ్లీ కనిపించే పాయింట్. 'బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ'. ఇదీ ఈ రెండేళ్ల బాబు పరిపాలన తీరును ఒకసారి గమనిస్తే, మళ్లీ ఒకసారి కనిపించే నిజం. ఈ రెండేళ్లుగా చంద్రబాబు ప్రజలకు తాను వెన్నుపోట్లు పొడుస్తూనే ఉన్నాడు. రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి, దోపిడీ జరుగుతూనే ఉంది.

2 పేజీలో..



### తెలంగాణలో కార్మికుల కనీస

# వేతనాలు పెంపు

- సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ :

తెలంగాణలో కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కార్మికుల కనీస వేతనాల పెంపుపై కేబినెట్ సబ్ కమిటీ నివేదిక మేరకు తీసుకున్న నిర్ణయాలను సిఎం మీడియాకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. "బిఆర్ఎస్ హయాంలో కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల 1.11 కోట్ల మంది నష్టపోయారు. కనీస వేతన పెంపుపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి కీలక సిఫార్సులు చేసింది. అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ కేటగిరీలుగా విభజించింది.

2 పేజీలో..

### సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లో

# మార్పులు..

- భద్రతా సిబ్బంది కోసం కీలక నిర్ణయం
- భద్రతా సిబ్బంది కోసం కొత్తగా రెండు మినీ బస్సుల ఏర్పాటు
- వాహనాల కుదింపుతో తలెత్తిన సమస్యకు పరిష్కారం
- పొదుపు, భద్రతను సమన్వయం చేస్తూ అధికారుల నిర్ణయం
- కుప్పం పర్యటనలో తొలిసారిగా కనిపించిన కొత్త బస్సులు





ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సీఎం చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌లో మరోసారి మార్పులు జరిగాయి. ఇంధన పొదుపు, భద్రతా అవసరాలను సమన్వయం చేస్తూ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఎం భద్రతా సిబ్బంది సౌకర్యార్థం కాన్వాయ్‌లోకి కొత్తగా రెండు మినీ బస్సులను చేర్చారు.

2 లో

# హార్సవీణ..హార్సవీణ నే..!

# మరి ఎవరిది గొడ్డలి పార్టీ?

## ఎవరివి హత్యా రాజకీయాలు?

వీటన్నింటి నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్. ఏ విషయంలో అయినా తనను ఎవరైనా గట్టిగా ప్రశ్నించే అంశం బయటకు వస్తే వెంటనే ఆ టాపిక్ డైవర్ట్.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్రం చేసుకున్న దురదృష్టం. చంద్రబాబు అనే వ్యక్తి రాష్ట్రానికి ఎన్నటికీ కూడా రాజధాని లేకుండా చేస్తున్నాడు. ఇప్పుడు కాదు. రాష్ట్రానికి భవిష్యత్తులో కూడా రాజధాని లేకుండా చేస్తున్నాడు. లక్ష ఎకరాల అమరావతిలో కేవలం రోడ్లు, నీళ్లు, కరెంటు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే అక్షరాలా రూ.2 లక్షల కోట్లు ఖర్చు అవుతున్న పరిస్థితుల్లో ఆచరణకు సాధ్యం కాదని తెలిసి కూడా, చంద్రబాబుగారు తన స్కాముల కోసం మాత్రమే రాజధాని అనే భ్రమలు కల్పిస్తూ రాష్ట్ర ప్రజల్ని మోసం చేస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాడు. ప్రాక్టికల్‌గా రాష్ట్ర పరిస్థితులను పూర్తిగా మనసులో పెట్టుకుని రాష్ట్రానికి ఒక రాజధాని ఉండాలి, రావాలి అన్న ఒక తపన, తాపత్రయంతో ప్రత్యామ్నాయంగా మచిలీపట్నం నుంచి విజయవాడ 70 కి.మీ, విజయవాడ నుంచి గుంటూరు మరో 40 కి.మీ. ఈ 110 కి.మీ హైవేకు అటు ఇటుగా రాజధాని కారిడార్‌గా పెట్టమని మావిగన్ అని మేం ప్రతిపాదించాం. మావిగన్ ప్రాంతంలో ఇప్పటికే మేం మా హయాంలో నాంది పలికిన పోర్టు శరవేగంగా ముందుకు సాగింది. మా హయాంలో పనులు కూడా జరిగాయి. విజయవాడలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కనిపిస్తుంది. 3 రైల్వే స్టేషన్లు, నాలుగు నేషనల్ హైవేలు కలుస్తాయి. 9 గవర్నమెంట్, ప్రైవేటు మెడికల్ కాలేజీలు ఉన్నాయి ఈ ప్రాంతంలో. యూనివర్సిటీలు ఉన్నాయి. మరెన్నెన్నో విద్యా సంస్థలున్నాయి. దాదాపుగా 35, 40 లక్షల జనాభా ఇక్కడే ఉన్నారు. అదే అమరావతి అయితే అంతా జీరో నుంచి మొదలు పెట్టాల్సి ఉంటుంది అని చెప్పాం.మేం ప్రతిపాదించిన మావిగన్ కు ప్రజల్లో నుంచి మద్దతు వచ్చే సరికే ప్రజలందరూ కూడా ఇది కరెక్ట్ ఆలోచన, చంద్రబాబు స్కాముల కోసం రాష్ట్రాన్ని ఇబ్బందుల పాలు చేయడం ధర్మం కాదు అని చెప్పి, మేం ప్రతిపాదించిన మావిగన్‌కు మద్దతు పలుకుతుంటే సమాధానాలు చెప్పలేక, తట్టుకోలేక ఆక్రోశంతో చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. దీంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆయనే కాకుండా ఆయన మంత్రులతో కూడా అబద్ధాలు చెప్పిస్తూ, బూతులు తిట్టిస్తున్నారు. పొరపాటున చంద్రబాబుకు ఎవరైనా నిద్రలో మావిగన్ అని అన్నారంటే చాలు బహుశా గుండె ఆగి చనిపోయి, పోయినా పోతాడు. అంతగా ఆయనకు మావిగన్ అనే పేరు వింటే బీపీ పెరుగుతోంది. ఎప్పుడైనా మీరు పొరపాటున అనండి ఎప్పుడైనా. మావిగన్ గురించి మీ కామెంట్స్ ఏంటి సార్ అని. గుండె ఆగిపోకపోతే అదృష్టం. వెంటనే మిమ్మల్ని తిట్టకపోతే, మీ మీద బ్లాస్ట్ కాకపోతే.. చూడండి నేను సూటిగా చంద్రబాబుగారిని అడుగుతున్నాను. ఎవరిదయ్యా గొడ్డలి పార్టీ?. ఎవరిదయ్యా గన్ కల్చర్?. ఎవరివయ్యా హత్యా రాజకీయాలు?. ఎవరిదయ్యా హత్యా రాజకీయాల సంస్కృతి?. మా కుటుంబంలో ముగ్గురు. మా తాతగారు, మా నాన్నగారు, మా చిన్నాన్న.. ముగ్గురూ బలైపోయారు. మేము బాధితులం. కానీ మాపైనే వీళ్లు తప్పుడు రాజకీయాలు చేయిస్తారు. మా తాతగారు రాజారెడ్డిని చంపిందెవరు? టీడీపీ వాళ్లు కాదా? ఈ ఘటన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాదా జరిగింది అని అడుగుతున్నా. 1999 అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు, చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మా తాతగారు రాజారెడ్డిగారిని చంపారు. కేవలం మా నాన్నగారు రాజశేఖర్ రెడ్డిని పులివెందులకు కట్టడి చేయాలన్న ఒక్క రాజకీయ కోణంతోనే. ఆ కేసులో దోషులను బరి తెగించి హైద్రాబాద్ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఉంచి, అధికార దుర్వినియోగం చేసి రక్షించారు జైలుకు పంపకుండా. మరి ఎవరిదయ్యా క్రిమినల్ బ్రెయిన్? అని చంద్రబాబుగారిని అడుతున్నా. మా నాన్నగారి విషయంలోనూ అంతే. మా నాన్నగారు చనిపోవడానికి రెండు, మూడు రోజుల ముందు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి అప్పట్లో. ఆ అసెంబ్లీ సమావేశాల క్లిప్పింగ్ మీరు కూడా చూడండి. చంద్రబాబుగారు అన్న మాట అసెంబ్లీలో. 'నువ్వు అసెంబ్లీకి ఎలా వస్తావో నేను చూస్తా' అని చంద్రబాబు అన్నారు. ఆ మాట చంద్రబాబు అన్నాక రెండు మూడు రోజులకే నాన్నగారు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఇప్పటికి కూడా దీనికి సంబంధించి నివృతి కాని అంశాలు ఎన్నో ఉన్నాయి. మరి ఎవరిదయ్యా క్రిమినల్ బ్రెయిన్? అని చంద్రబాబును అడుగుగుతున్నా.

మా చిన్నాన్న వివేకానందరెడ్డిగారు, ఇదే చంద్రబాబు ప్రభుత్వంలో హత్యకు గురైంది వాస్తవం కాదా అని అడుగుతున్నా. ఎన్నికల్లో అవినాష్‌రెడ్డి కోసం ప్రచారం చేస్తూ, జమ్మలమడుగుకు వెళ్లి వచ్చిన ఆయన్ను చంపేశారు. పైగా, తానే వివేకం చిన్నాన్నను హత్య చేశానంటూ సాక్షత్తూ లైవ్ టీవీ షోలో చెలరేగిపోయి, విచ్చలవిడిగా మాట్లాడిన వ్యక్తి దస్తగిరి. జైల్లో ఉండాల్సిన వ్యక్తి ఇవాళ స్వేచ్ఛగా పోలీసుల వత్తాసుతో కారులో దర్జాగా తిరుగుతున్నాడు. అంతే కాదు. చంద్రబాబు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా. దస్తగిరి లాయర్ కూడా సిద్ధార్థ్ లూథ్రానే. మరి ఎవరిది చంద్రబాబూ క్రిమినల్ బ్రెయిన్? రాజకీయ లబ్ధి కోసం ప్రలోభాలతో హంతకులను రక్షించడం.. నిర్దోషులను హింసించడం.. ఈ కేసులో జరుగుతోంది ఇదే కదా చంద్రబాబూ?

**ఇంకో ఉదాహరణ..** చంద్రబాబు బావమరిది, వియ్యంకుడు అయిన బాలకృష్ణ తన ఇంట్లో టపా టపా అని ఇద్దరిని కాల్చలేదా? మర ఎవరిది గన్ కల్చర్? తర్వాత ఆ ఘటన జరిగిన కొద్దిరోజులకే సాక్షులు ఉండకూడదని చెప్పి వాళ్ల ఇంట్లో ఉన్న వాచ్‌మెన్‌ను బండరాయితో మోది చంపారు. మరో ఘటన. ఎన్టీఆర్ గారి అబ్బాయి హరికృష్ణ యాక్సిడెంట్‌లో చనిపోతే.. పరామర్శకని వెళ్లి.. కేటీఆర్ తో పొత్తులపై చంద్రబాబు మాట్లాడాడు. శవాన్ని పెట్టుకుని. మరి ఎవరిదయ్యా శవ రాజకీయం?. అంతేకాదు. సొంత కూతురినిచ్చి రాజకీయ జీవితాన్నిఇచ్చిన సొంత మామ, తండ్రితో సమానమైన ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి.. సీఎం కుర్చీని, ఆయన పార్టీని, ఆయన గుర్తును లాక్కుని ఆయన్ను చనిపోయేటట్టుగా చేసింది ఎవరని అడుగుతున్నా? ఎవరివయ్యా కుట్ర రాయకీయాలు?

వంగవీటి రంగాగారు ఒక టైగర్. ఆయన ఎలా చనిపోయారు? పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిరాహారదీక్ష చేస్తుంటే.. అప్పుడు చంద్రబాబు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అర్ధరాత్రి నరికి చంపారు. ఈ ఘటనలో వేళ్లన్నీ చంద్రబాబుగారి వైపే చూపిస్తాయి. హరిరామజోగయ్యగారు అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి. చంద్రబాబుగారి సహచరుడు. ఆయన ఒక పుస్తకం రాశారు. ఈ ఘటనలో వేళ్లన్నీ కూడా చంద్రబాబు వైపే చూపించాయి. అందుకే అడుగుతున్నా చంద్రబాబును, ఎవరివయ్యా హత్యా రాజకీయాలు? ఎవరివయ్యా శవ రాజకీయాలు చంద్రబాబు తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఏకంగా పుస్తకమే రాశాడు. అనేక టీవీల్లో ఆయన ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. ఆయన పుస్తకంలో రాసినవి. ఆయన కూడా చంద్రబాబు సహచరుడు, మంత్రి. ఏ రకంగా చంద్రబాబు కుట్రలు చేస్తారు? రాక్షస రాజకీయాలు చేస్తారనేది ఆయన కూడా సవివరంగా వివరించారు. హత్యలతో.. వెన్నుపోట్లతో.. శవాలతో.. కుట్రలతో రాజకీయాలు చేసింది.. చేస్తోంది చంద్రబాబుగారైతే.. విలువలు, విశ్వసనీయత, మాటకు కట్టుబడి రాజకీయాలు చేస్తోంది మేము. గర్వంగా కూడా చెబుతా నేను ఈ మాట. వైయస్సార్ కాంగ్రెస్, జగన్ గురించి నేను గర్వంగా చెబుతున్నా. జగన్ మంచోడు కాబట్టి మా తాత రాజారెడ్డిని చంపిన వాళ్లు ప్రశాంతంగా బతుకుతున్నారు. జగన్ చెడ్డోడైతే వాళ్లంతా బతికి ఉండేవాళ్లా? మా తాతగారిని దారుణంగా నరికి చంపిన వాళ్లు ప్రశాంతంగా ఇప్పటికీ ఉన్నారు. జగన్ నైజం, మనస్తత్వం ఎలాంటివి అని చెప్పడానికి నిదర్శనాలు ఇవి. వారికెప్పటికీ ఏమీ కాదు. మాకు నాన్న నేర్పించింది హత్యలు చేయమని కాదు చంద్రబాబుగారి మాదిరిగా. ప్రజలకు మంచి చేసి మంచి పేరు తెచ్చుకుని రాజకీయాలు చేయాలి అని. అదీ చంద్రబాబుకు, మాకు ఉన్న తేడా. రాజకీయాల్లో ఎవరికి కుట్రలు అవసరమో? ఎవరికి కుట్రలు, గొడ్డళ్లు, గునపాలు అవసరమో ప్రజలకు బాగా తెలుసు. చంద్రబాబుగారు మీకు 75 ఏళ్ల వయసు.. బహుశా మీకు ఇది లాస్ట్ ఎలక్షన్ ఏమో. ఎన్నికలు వచ్చేసరికి 80 ఏళ్లు. ఈ వయసులో కూడా ఇలాంటి దౌర్భాగ్యమైన రాజకీయాలు చేయడానికి మీకు సిగ్గుగా అనిపించడం లేదా? అని అడుగుతున్నా. ఈ రెండేళ్ల చంద్రబాబు పాలన హయాంలో వైయస్సార్‌సీపీ కార్యకర్తలను ఏ మాదిరిగా దారుణంగా చంపిన ఘటనలు ఎలా ఉన్నాయో ఒక్కసారి గమనించండని"వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘాటుగా స్పందించారు.

తానొక ప్రజాప్రతినిదన్న స్పృహ లేకుండా వివాహిత పైగా సంతానం ఉన్న మహిళ పట్ల బాద్యత లేకుండా సభ్య సమాజం ఏమనుకుంటుదన్న స్పృహ లేకుండా ప్రజా సేవంటే పువ్వుల సేవలాగా భావించిన ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని వాస్తవ అవాస్తవాలను ప్రజలకు తెలియపరచాల్సిన ప్రభుత్వాలు ,ప్రజలకు రక్షణ ఉండాల్సిన సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కాని పరిస్థితి దాపురించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న ఖర్మ నా లేక ఇంకెదయిననా అన్న ప్రశ్న తలెత్తుతోంది అసలు రాజకీయం అనేది ఒక వ్యవస్థీకృత సమాజంలో వ్యవహారాలను చక్కబెట్టే కార్యకలాపం. రాజకీయాలు సాధారణంగా ఒక ప్రభుత్వం ద్వారా సమాజంలోని సమస్యలను పరిష్కరించడంతో ముడిపడి ఉంటాయి. రాజకీయ నాయకులు రాజకీయ కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులుగా ఉంటారు.వీరినే ప్రజాప్రతినిధులని కూడా అంటారు. ప్రజలకొరకు ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల కోసం పనిచేసి ప్రజల కష్ట నష్టాలను బాగుచేసేవారిని ప్రజాప్రతినిధులని గౌరవిస్తారు. ఇక్కడ రైల్వే



కోడూరు ప్రజాప్రతినిధి ఏ ప్రజల కష్టం తీర్చాడో రోజు రోజుకు బైట పడుతున్న ,హార్సవీణ బైట పెడుతున్న వీడియోలు చూస్తే అట్లే అర్థమవుతుంది.

ఇలాంటి వారిని శాసనసభలో కూర్చోబెట్టి ప్రజలకు ఉపయోగపడే శాసనాల రూపకల్పనలో భాగస్వామ్యం చేస్తే అవి ప్రజాస్వామ్య వ్యవస్థ కే అవమానించినట్లు కాదా అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ లో రాజకీయ పరిస్థితి భిన్నంగా ఉన్న నేపథ్యంలో ఇలాంటి వ్యవహారాలకు ముగింపు పలకలేని స్థితిలో పాలక పక్షాలు ఉన్నాయని ప్రజలు ఆలోచన చేసే పరిస్థితి తీసుక రావడం బాధాకరం. అరవ శ్రీదరా ఆలకించవా నామొర అంటూ మధురమైన గాయం మరిచిపోదు ఈ హృదయం అంటూ ఒక ఆడది రోడ్డెక్కి ఇలా అడుగుతున్నదంటే అందులో అర్థం పరమార్థం లేక పోదా అన్న ఆలోచన చేయక పోతే ఇక ఈ వ్యవస్థ తీరునే తప్పు పట్టాల్సిన అవసరం అసన్నం అయిందా అవుతుందా అన్న ప్రశ్న సామాన్య ప్రజానీకం నుండి ఉత్పన్నం కాక తప్పదు.నేడు సామాజిక మద్యమాల్లో చక్కర్లు కొడుతున్న అరవ శ్రీధర్ హార్సవీణ సంభాషణల వీడియోలో వినపడుతున్న మాటలు చాలా జుగుస్సాహకరంగా ఉన్నాయనే భావన కలుగుతుంది. మరి ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ పెద్దలు వీరిద్దరి ఎపిసోడ్ కు ముగింపు పలకకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే చెడ్డపేరు రాక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# భూ కేటాయింపుల్లో పర్యాటక ప్రాజెక్టులకు మొదటి ప్రాధాన్యం

**21 ప్రధాన ఆలయాలతో టెంపుల్ టూరిజం సర్క్యూట్**

ప్రాజెక్టుల గ్రౌండింగ్, అనుమతుల వివరాలు, ఉద్యోగాల కల్పనపై సింగిల్ పోర్టల్‌లో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భూ కేటాయింపుల్లో మొదటగా పర్యాటక ప్రాజెక్టులకు, తర్వాత ఐటీ కంపెనీలకు ప్రాధాన్యత కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. టూరిజం, ఐటీ లాంటి ప్రాజెక్టులకు వినూత్నంగా మల్టీ పర్పస్ భవనాల నిర్మాణం చేపట్టే ఆలోచన చేయాలని సూచించారు. సూర్యలంక బీచ్ ఫ్రంట్ ను గోవా ప్లస్‌గా తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేయాలని బాపట్ల బీచ్‌కు త్వరలో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీలోని 21 ప్రధాన ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం ప్రాజెక్టు వేగంగా చేపట్టాలన్నారు. ఐటీ ప్రాజెక్టులు తమ కార్యకలాపాలు 18 నెలల్లో ప్రారంభించేలా చూడాలని స్పష్టం చేశారు. సెమీ కండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్ తయారీ ప్రాజెక్టులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**నౌకా నిర్మాణ రంగంలో విస్తృత అవకాశాలు :** ట్రాన్స్‌మిషన్‌తో పాటు సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఏపీ నిర్దేశించుకున్న 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలని సీఎం అన్నారు. అయితే ఇప్పటికే 99 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించేలా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు త్వరితగతిన ఏర్పాటయ్యేలా చూడాలని సీఎం అన్నారు. 2027 డిసెంబరు నాటికి 46 ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఉత్పత్తి ప్రారంభించేలా నిరంతరం పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మాణం, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు. నౌకా నిర్మాణ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. గడచిన 30 ఏళ్లుగా ఏపీలో భూసేకరణ గురించి వివాదాలు ఏర్పడలేదని...రైతులకు, పరిశ్రమలకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా భూ సేకరణ ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

**పర్యావరణ హితంగా ప్రాజెక్టులు :** 'రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టుల్లో పర్యావరణ హిత టెక్నాలజీ వినియోగించాలని సీఎం సూచించారు. తీరప్రాంతాల్లో సముద్రంలోకి కాలుష్య కారకాలను విడిచిపెట్టకుండా చూడాలని అన్నారు. సూర్యలంక, నెల్లూరు మైపాడు వంటి బీచ్ ప్రాంతాల్లో పరిశుభ్రమైన పరిస్థితులు ఉండాలన్నారు. కాలుష్యాన్ని సముద్రంలోకి విడిచిపెడితే భవిష్యత్తులో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేసే విషయంలోనూ త్వరితగతిన కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎంఎస్ఎంఈ రైట్ టూ బిజినెస్ యాక్ట్ వెంటనే అమల్లోకి తీసుకురావాలని...నమోదు చేసుకుని పరిశ్రమ ప్రారంభించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈల్లో తయారయ్యే ఉత్పత్తులు నాణ్యతపై దృష్టి పెట్టాలని.. ప్రొడెక్టు పర్ఫెక్షన్ పై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ప్రాజెక్టులను సాకారం చేసేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం అన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో 114 గ్రౌండింగ్**

రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.11.47 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి మొత్తం 282 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.32 లక్షల కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సరం -- రూ. 4.72 లక్షల కోట్లు, 2026-27లో (ఈనెల వరకు) -- రూ. 2.39 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటిలో ఇప్పటికే 114 గ్రౌండింగ్ అయ్యాయి. 2026 సెప్టెంబర్ నాటికి అన్ని ప్రాజెక్టుల గ్రౌండింగ్ లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇందుకోసం పర్యావరణం సహా ఇతర అనుమతులు, విద్యుత్, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు, భూముల రిజిస్ట్రేషన్, స్థానిక సమస్యల పరిష్కారం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. బీపీసీఎల్, ఇండోసోల్, శ్రీ సిటీ ఫేజ్-xx వంటి ప్రాజెక్టులకు భూసేకరణ అత్యంత వేగంగా కొనసాగుతోందని, బీపీసీఎల్ ప్రాజెక్టుకు అవసరమైన సుమారు 3,000 ఎకరాల్లో 2,000 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కేవలం మూడు రోజుల్లో పూర్తి చేసినట్టు అధికారులు వివరించారు.

**అంశాల పరిష్కారానికి మంత్రుల కమిటీ కృషి**

పరిశ్రమల గ్రౌండింగ్ వేగవంతం కోసం మంత్రుల కమిటీ కృషి చేస్తుండగా, విదేశాల నుంచి రాష్ట్రంలో ఏర్పాటు చేసే పెట్టుబడుల వివరాలను ఈడీబీ సేకరిస్తోంది. అన్ని శాఖల పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు ఐటీ పోర్టల్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీ ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులతో సమావేశాలు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుల వేగవంతమైన గ్రౌండింగ్ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు నిర్దేశిత గడువులోగా కార్యకలాపాలు చేపట్టేలా చూడాలని మంత్రుల కమిటీకి సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తెలంగాణలో కార్మికుల కనీస వేతనాలు పెంపు



కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు జోన్లను మూడు జోన్లుగా విభజించాం. జోన్-1 మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2 మున్సిపాల్టీలు, జోన్ -3 కింద గ్రామీణ ప్రాంతాలు ఉంటాయి. జోన్ -1లో అన్‌స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికుల వేతనం రూ.13,592 నుంచి రూ.17 వేలకు, స్కిల్డ్ కార్మికుల వేతనాన్ని రూ.13,772 నుంచి రూ.18,500కి, హై స్కిల్డ్ కార్మికులకు రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుంది." అన్నారు.

# సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లో మార్పులు..



ముఖ్యమంత్రి ఇటీవల కుప్పం పర్యటనకు వెళ్లినప్పుడు ఈ కొత్త వాహనాలు తొలిసారిగా కాన్వాయ్‌లో కనిపించాయి.ప్రధాని మోదీ పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా సీఎం చంద్రబాబు తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 12 నుంచి 4కి తగ్గించిన విషయం తెలిసిందే. అయితే, ముఖ్యమంత్రికి జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్నందున, ఆయన వెంట నిత్యం 20 మందికి పైగా ఎన్ఎస్‌జీ సిబ్బంది, ఇతర భద్రతా సిబ్బంది ఉంటారు. వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించడంతో భద్రతా సిబ్బంది ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తాయి. తక్కువ వాహనాల్లో సర్దుకొని వెళ్లడం కష్టంగా మారడంతో ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అధికారుల కొత్త పరిష్కారం :** ఈ నేపథ్యంలో భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అధికారులు కొత్త పరిష్కారంతో ముందుకొచ్చారు. కార్ల సంఖ్యను పెంచడానికి బదులుగా, భద్రతా సిబ్బంది కోసం ప్రత్యేకంగా రెండు మినీ బస్సులను ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సులో 13 మంది చొప్పున మొత్తం 26 మంది సౌకర్యవంతంగా ప్రయాణించేలా ఏర్పాట్లు చేశారు. భద్రతా సిబ్బందితో పాటు మెడికల్ టీమ్ కూడా ఈ బస్సుల్లోనే ప్రయాణిస్తుంది.

ఇకపై ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలకు వెళ్లినప్పుడు ఈ బస్సులనే వినియోగించనున్నారని అధికారులు చెబుతున్నారు. ఈ నిర్ణయం వల్ల ఇంధన పొదుపు లక్ష్యం కొనసాగుతూనే, ముఖ్యమంత్రి భద్రతకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకున్నట్లయింది. ఏపీలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా తమ కాన్వాయ్‌లలో వాహనాలను తగ్గించుకుంటూ ఇంధన పొదుపు చర్యలు పాటిస్తున్న తరుణంలో భద్రతా అవసరాలకు అనుగుణంగా చేసిన ఈ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

## భారత్-ఆఫ్రికా ఫోరమ్ సదస్సు వాయిదా

ఎబోలా కారణంగా ఈ సదస్సును వాయిదా వేయాలని భారత్, ఆఫ్రికన్ యూనియన్ నిర్ణయించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఇఏ) గురువారం తెలిపింది.

వాస్తవానికి ఈ సదస్సు ఈ ఏడాది మే 28 నుండి 31 వరకు జరగాల్సి వుంది. ఈ సదస్సులో ఆఫ్రికన్ నేతలు పాల్గొనాల్సి వున్నందున ప్రస్తుతం ఆఫ్రికాలో తలెత్తిన ప్రజారోగ్య పరిస్థితి దృష్ట్యా శిఖరాగ్ర సమావేశం నిర్వహణ, అనుబంధ కార్యకలాపాలపై భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ ప్రభుత్వంతో చర్చలు జరిపిందని ఎంఇఏ ఒక ప్రకటనలో వెల్లడించింది. చర్చల అనంతరం శిఖరాగ్ర సమావేశాన్ని వాయిదా వేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయని పేర్కొంది. కొత్త తేదీలను త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండాలలో ఎబోలా ఉధృతంగా వ్యాప్తి చెందుతోంది. దీంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఒ) అంతర్జాతీయంగా అత్యవసర ఆరోగ్య పరిస్థితిని ప్రకటించిన సంగతి తెలిసిందే.




## తమిళనాడు కేబినెట్ విస్తరణ..

**చెన్నై :** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ గురువారం తన కేబినెట్ విస్తరించారు. తాజా విస్తరణతో మంత్రుల సంఖ్య 33మందికి చేరింది. ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు 23 మంది కొత్త ఎమ్మెల్యేలను క్యాబినెట్ లో చేర్చారు. దీంతో 59 ఏళ్ల తర్వాత తమిళనాడు అధికారంలో కాంగ్రెస్ భాగస్వామ్యం కావడం గమనార్హం. చెన్నైలోని లోక్ భవన్ లో విజయ్ సమక్షంలో గవర్నర్ రాజేంద్రర్ అర్లేకర్ కొత్త మంత్రులతో ప్రమాణం చేయించారు.మే 10న చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో తమిళగ వెట్రి కజగం (టివికె)అధ్యక్షుడు విజయ్, మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలు వరుసగా ముఖ్యమంత్రిగా, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సుమారు 10 రోజుల తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. ఈ విస్తరణలో ఇద్దరేసి ఎమ్మెల్యేలు ఉన్న విదుతలై చిరుతైగళ్ కచ్చి (విసికె), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్)లకు చోటు దక్కలేదు. ఇప్పటికే ఆ పార్టీలను పాలనలో భాగస్వామ్యం కావాలని టీవీకే బహిరంగ ఆహ్వానం పంపడంతో.. మరో విడత కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉంది.

## ఎబోలా కలకలం..

ఉండటంతో 'ప్రపంచ ఆరోగ్య సంస్థ' అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**ఆఫ్రికా కూటమితో చర్చించి నిర్ణయం :** సదస్సు వాయిదా వేసే ముందు భారత ప్రభుత్వం, ఆఫ్రికన్ యూనియన్ ఛైర్‌పర్సన్, ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, కీలక నేతలు అందరూ పూర్తి స్థాయిలో హాజరయ్యేలా చూడటంతో పాటు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సదస్సును మరో తేదీకి మార్చడమే మంచిదని ఇరుపక్షాలు నిర్ణయించాయి. ఆఫ్రికాలో ఎబోలాను అదుపు చేయడానికి 'ఆఫ్రికా సీడీసీ' తీసుకుంటున్న చర్యలకు భారత్ తన పూర్తి సంఘీభావాన్ని, మద్దతును ప్రకటించింది.



ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

శుక్రవారం, మే 22, 2026



# ఈ నెల 22న రెడ్డిగూడెంలో ప్రత్యేక గ్రీవెన్స్



- స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయిలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించడం జరుగుతోందని.. ఈ నెల 22వ తేదీ శుక్రవారం రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెంలోని కొత్త రెడ్డిగూడెంలో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి విజయ డెయిరీ కృష్ణా మిల్క్ యూనియన్ హాల్ లో కార్యక్రమం జరుగు తుందని, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా ల న్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్తో పాటు వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ప్రతి వినతిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.



## అరిశేపల్లి రైతులకు తీరిన డ్రైనేజీ కష్టం

**కూటమి ప్రభుత్వం, మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో మురుగుకాలువ పూడికతీత పనులు ప్రారంభం**

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక రైతాంగం**

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్
అరిశేపల్లి గ్రామం నుండి శివగంగ డ్రైన్ వరకు ఉన్న వ్యవసాయ మురుగుకాలువ పూడికతీత పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్యపై రైతులు ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయ కులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఫలితంగా కొద్దిపాటి వర్షాల కే పంటచేలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయేవారు.మంత్రి తక్షణ ఆదేశా లతో కదిలిన యంత్రాంగంకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు ఈ డ్రైనేజీ సమస్యను మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన మంత్రి... వర్షాలు ప్రారంభం కాకముందే, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే డ్రైనేజీని తవ్వించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో పనుల పరిశీలనమంత్రి ఆదేశాల మేరకు అరిశేపల్లి పంచాయతీ ఇంచార్జ్ అమ్మిరెడ్డి శివయ్య ఆధ్వర్యంలో ఈరోజు డ్రైనేజీ పూడికతీత, బాగుచేసే పనులను వేగంగా చేపట్టారు.కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలుదశాబ్దాలుగా నలుగుతున్న తమ సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు అరిశేపల్లి గ్రామ రైతులంతా కూటమి ప్రభుత్వానికి, మంత్రి కొల్లు రవీంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నవభారత నిర్మాణ శిల్పి రాజీవ్ గాంధీ: కొడమంచిలి చంద్రశేఖర్

**కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ పట్టాభి భవన్ లో ఘనంగా 35వ వర్ధంతి వేడుకలు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమం కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన పట్టాభి భవన్ నందు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అందే శ్రీరామ్ మూర్తి ఆదేశానుసారం.. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొడ మంచిలి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్ మాట్లాడుతూ...దేశంలో యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, వారిని రాజకీయ భాగస్వాములను చేసిన మహానేత రాజీవ్ గాంధీ. టెలికాం, ఐటీ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, శాస్త్ర సాంకేతిక రంగాలలో దేశాన్ని అగ్రపథాన నిలిపిన నవభారత నిర్మాణ శిల్పి ఆయన.అని కొనియాడారు.మరో కాంగ్రెస్ నాయకులు చిల్లికోటి ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశ సమగ్రత, అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ఘన నివాళి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు:నల్లబోలు సామ్యూల్అత్తర్ జమాని బేగంగరికిపాటి శంకర్ రావుసయ్యద్ నూరుద్దీన్ప్రసాద్ చౌదరిఅబ్దుల్ రహమాన్రియాజ్అలీ అబ్బాస్ముర్బర్ భాషవసంత నందిని తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ గారికి శ్రద్ధాంజలి ఘటించారు.

## ప్రతి వేడుక జాతి చైతన్యం కోసం నిర్వహించాలి : అన్నవరపు కిషోర్

అవనిగడ్డ / ప్రజా భూమి ప్రతినిధి
అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామంలో మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్, పాల్గొన్నారు. కృష్ణాజిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన్ అధ్యక్షత వహించారు, సమావేశాన్ని ఉద్దేశించి కిషోర్ మాట్లాడుతూ కోల్పోయిన హక్కులను తీరిగి పొందడం కోసం మాలల చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు.దేశంలో కొంత కాలంగా రాజ్యాంగ వెతిరేక పాలన నడుస్తుందని ముఖ్యంగా ఎస్సి కులస్తులపై రాజకీయ సామాజిక పరమైన దాడులు అదికంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు.
దళి తులపై జరుగుతున్న దాడులను డాక్టర్ బాబాసాహెబ్ ఆలోచన విధానంతో నిర్మూలించుకునే పోరా టాలు నిర్వహిండంతోనే అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి సాధ్యమౌతుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు జ్యోతుల బాబి. తెనాలి రాజేశ్వరరావు, దళిత నాయకులు మద్దాల వీరస్వామి, దోవారి నాగేంద్రబాబు, దోవారి కుటుంబ రావు, గ్రామస్తులు మహిళలు పెద్ద సంక్యలో పాల్గొన్నారు.





## జానపద కళలు తెలుగు జాతి వారసత్వ సంపద


**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చైర్మన్లు కొనకళ్ళ నారాయణ, గుమ్మడి గోపాలకృష్ణమండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా సజ్జా రామకోటయ్య**

**- సజ్జా రాజేష్ మెమోరియల్ క్రికెట్, షటిల్ విజేతలకు బహుమతి ప్రదానం, సాంస్కృతిక ప్రదర్శనల బృందాలకు సత్కారం**

అవనిగడ్డ / చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి
తెలుగు జాతి వారసత్వ సంపదగా నిలిచే జానపద కళారూపాలను పరిరక్షించి భావితరాలకు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. చల్లపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాల వెనుక స్థలంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు చిరంజీవి వేడుకలు పురస్కరించుకుని స్వర్గీయ సజ్జా రామకోటయ్య - సజ్జా రాజేష్ మెమోరియల్ ఆధ్వర్యంలో గ్రామ ప్రముఖులు సజ్జా చలపతిరావు పర్యవేక్షణలో ఈ నెల పదో తేదీ నుంచి పది రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్, షటిల్ టోర్నమెంట్ ఉత్సాహ భరితమైన వాతావరణంలో జరిగాయి. బుధవారం రాత్రి క్రికెట్, షటిల్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి క్రికెట్ ప్రథమ బహుమతి విజేత జట్టు సజ్జా యూత్ జట్టుకు టీడీపీ నేత గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తికొండ కళ్యాణ్ రూ.50వేలు, ద్వితీయ బహుమతి విజేత అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ జట్టు పోలీస్ జట్టు కెప్టెన్ కే.ఈశ్వరరావుకు రావెళ్ల ఫౌండేషన్ ప్రెసిడెంట్, టీడీపీ నేత రావెళ్ల ఉదయ్ కుమార్ రూ.30వేలు, తృతీయ బహుమతి విజేతకు అడపా గురవయ్య - అడపా రాంబాబు సోదరులు రూ.20 వేలు అందచేశారు. షటిల్ టోర్నమెంట్ విజేత జట్టుకు రూ.15వేలు, ద్వితీయ బహుమతి విజేత జట్టుకు రూ.10వేలు, తృతీయ బహుమతి విజేత జట్టుకు రూ.5వేలు చొప్పున నగదు బహుమతులును ఎంవీ ట్రేడర్స్, శారదా గ్రాండియర్ నిర్వాహకులు అందచేశారు. విజేతలను అతిథులు సత్కరించి నగదు బహుమతులు ట్రోఫీలు అందచేశారు. ఉత్తమ క్రీడాకారులకు సైతం దాతలు ప్రోత్సాహక నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మరుగున పడుతున్న డప్పు, కోలాట కళలను ప్రదర్శనలను ప్రతి ఏటా నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహి స్తున్న సజ్జా చలపతిరావును అభినందించారు.
అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చిన ఈ ప్రాంత కళాకారులను, క్రికెట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిఉన్నారన్నారు. కళలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, చలపతిరావు సేవలు కళాకారులకు వరంగా నిలుస్తున్నాయన్నారు. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నా నిరాడంబర జీవితంతో రాజకీయ రంగంలో విలువలను భావితరాలకు అందించిన స్ఫూర్తి ప్రదాత మండలి వెంకట కృష్ణారావు అని తెలిపారు. దివిసీమ ఉప్పెనలో ప్రపంచమే విస్తుపోయే స్థాయిలో కృష్ణారావు సేవ చేశారని స్మరించుకున్నారు. జానపద కళలు కోలాటం, డప్పు కళలను ఆదరిస్తున్న ప్రేక్షకులు, ప్రోత్సహిస్తున్న నిర్వాహకులు ప్రతి ఒక్కరూ అభినందనీయులు అన్నారు.
ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రా మ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ నేత గుత్తికొండ కళ్యాణ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, పలు కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, గుడివాక శివరావు, సహకార సంఘ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, నీటి సంఘ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, అడపా గురవయ్య, సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ దుర్గా ఆంజనేయులు, మిక్కిలినేని మధు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మోర్ల శివ, వాసిరెడ్డి ఫణి, మిత్రా, గొర్రెపాటి పిచ్చేశ్వర రావు (మునసబు), దిరిశం వెంకట్రావ్, బుల్లా కిషోర్, దాసి సీతారామరాజు, కైతేపల్లి దాస్, చోడవరపు ఆదినారాయణ, కోట సత్యం, కోట పద్మావతి, బావిశెట్టి కనకదుర్గ, యడ్లపల్లి బుజ్జి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొడాలి మురళి, టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి టీడీపీ దిరిశం బాలకోటయ్య, టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి చంద్రశేఖర్ (చిట్టి), డీఆర్ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏలియా, కొడాలి సుబ్బారావు, బెల్లంకొండ అర్జునరావు (చిలక), పినిశెట్టి నిరంజన్, నందేటి శ్రీను, షేక్ సిలార్, బత్తుల ప్రసాద్, పైడిపాముల రాజేంద్ర, అన్నపరెడ్డి శ్రీనివాసరావు (శ్రీనమ్మ), డేవిడ్, మేడికొండ రవి, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, గ్రామస్థులు, కళాభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## పెడనలో వడగాల్పులకు యువకుడు బలి



ప్రజాభూమి పెడన
పట్నంలోని 23వ వార్డు బ్రహ్మపురానికి చెందిన బల్ల మల్లికార్జున రావు (35) కాడితే గాని డొక్కాడని రెక్కాడితే గాని డొక్కాడని కలంకారి కార్మికుడు. కలంకారి వస్త్రాల ఉడుకుల బాన దగ్గర పనిచేస్తూ ఉండగా నీరసం వచ్చి పని చేయలేక ఇంటికి వెళ్లి విశ్రాంతి తీసుకుందామని ఇంటికి వెళ్లి పడుకున్నాడు ఆ తర్వాత ఎంత లేపిన లెగలేదని మృతుడు తల్లి తెలిపింది. ఆరోగ్యంతో బాధపడుతున్న నాకు అన్నీ తానై అండగా ఉంటున్న తరుణంలో ఇలా వడగాల్పులు కు బలవుతాడని అనుకోలేదని ఆ తల్లి బోరున విలపి స్తుం ది... తీవ్రమైన వడగాల్పులతో జిల్లాని ఆరెంజ్ అలర్ట్ జోన్లో పడగా పనులకు ఉదయం 10 గంట ల నుండి మూడు గంటల వరకు విరామం ఇవ్వాలని అధికారులు ప్రకటించిన రెక్కాడితే గాని డొక్కాడ న త్రామి కుల బలహీనతను ఆసరాగా చేసుకుని కొంతమంది యజ మానులు వెట్టి చాకిరి చేయించుకుని కార్మికుల ప్రాణాలు బలి కొంటున్నారని ఆరోపణలు పట్టణంలో విస్తృతంగా వినపడుతున్నాయి.

## వేట నిషేధ భృతి రూ.20 వేల పంపిణీ ..మత్స్యకారుల్లో హర్షాతిరేకాలు



**పెద్ద కానూరు, సారంగిపాలెం లబ్ధిదారులతో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ భేటీ**

**గ్రామంలోనే రూ.1.25 కోట్లకు పైగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ**

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్
కానూరు పంచాయతీ పరిధిలోని పెద్ద కానూరు, సారంగిపాలెం గ్రామాల్లో మత్స్యకార భరోసా లబ్ధిదారులతో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ సమావేశమయ్యారు. పెద్ద కానూరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ వద్ద మత్స్యకార సేవ పథకం కింద రూ.20,000 చొప్పున లబ్ధి పొందిన బోటు యజమానులను, కళాశీలను ఆయన ఈరోజు (గురువారం) మర్యాద పూర్వకంగా కలిశారు.ఒకే గ్రామంలో రూ.1.25 కోట్ల లబ్ధిఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. కానూరు గ్రామంలో మొత్తం 626 మంది మత్స్యకారులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి రూ.20,000 చొప్పున, కేవలం ఈ ఒక్క గ్రామంలోనే రూ.1,25,20,000 (కోటి ఇరవై ఐదు లక్షల ఇరవై వేల రూపాయలు) నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. వేట నిషేధ కాలంలోనే ఈ సాయాన్ని అందించడం ఎంతో సంతోషకరమన్నారు.ఆర్థిక సాయం రెట్టింపుపై మత్స్యకారుల ఆనందంగత ప్రభుత్వ హయాంలో వేట నిషేధ భృతి కేవలం రూ.10,000 మాత్రమే ఉండేదని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ మొత్తాన్ని రూ.20,000కు పెంచి ఇచ్చిందని లబ్ధిదారులు కొనియాడారు. సకాలంలో తమను ఆదుకున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా మత్స్యకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, బోటు యజమానులు అయిన పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, మోపిదేవి కృష్ణ మూర్తి, పీత ఏడుకొండలు, శేరూ భార్గవ్, పీత వాకలయ్య, చెక్క కిరణ్, మోకా రాము, మోకా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ చైర్మన్ ఎం.ఎస్. బేగ్



**కలెక్టరేట్లో శాలువాతో ఘన సత్కారం**

**పాల్గొన్న గ్రంథాలయ కార్యదర్శి వి. రవికుమార్**


మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టర్ డీకే బాలాజీకి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.ఎస్. బేగ్, గ్రంథా ల య కార్యదర్శి వి. రవికుమార్ కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు కల్పిస్తున్న వసతులపై అధికారులతో పలు విషయాలను చర్చించారు.

## కృష్ణా విశ్వవిద్యాలయం పరీక్ష ఫలితాలు విడుదల

**యూజీ, పీజీ, లా, ఫార్మసీ, ఎడ్యుకేషన్ ఫలితాల ప్రకటన**

**జూన్ 10 లోపు రీవాల్యుయేషన్కు దరఖాస్తు చేసుకోవచ్చు: పరీక్షల నియంత్రణాధికారి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన వివిధ కోర్సుల రెగ్యులర్ మరియు సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కూన రామ్‌జీ ఈ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి పి. వీర బ్రహ్మాచారి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.విడుదలైన ఫలితాల వివరాలు:యూజీ: IV సెమిస్టర్పీజీ, బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, లా మరియు ఎడ్యుకేషన్ కోర్సుల వన్ టైమ్ అపర్చునిటీ పరీక్షలుఎల్ఎల్.బి / బి.ఎ.ఎల్ఎల్.బి: I & V సెమిస్టర్ఎల్ఎల్.ఎమ్: I సెమిస్టర్బి.పి.ఎడ్ / డి.పి.ఎడ్: IV సెమిస్టర్ (రెగ్యులర్ & సప్లిమెంటరీ)జూన్ 10 వరకు రీవాల్యుయేషన్కు అవకాశంపైన పేర్కొన్న అన్ని కోర్సుల (యూజీ IV సెమిస్టర్, ఎల్ఎల్.బి, ఎల్ఎల్.ఎమ్, బి.పి.ఎడ్, డి.పి.ఎడ్) పరీక్షల రీవాల్యుయేషన్ ఫీజు చెల్లింపునకు 10-06-2026 చివరి తేదీగా నిర్ణయించారు. ఆసక్తి గల విద్యార్థులు నిర్ణీత గడువులోపు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.పారదర్శకతకు కట్టుబడి ఉన్నాంఈ సందర్భంగా ఉపకులపతి కూన రామ్‌జీ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షల నిర్వహణలో పారదర్శకతకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. ఉష శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఎండ తీవ్రత దృష్ట్యా తగ్గిన జాగ్రత్తలు అవసరం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రత, వడగాల్పుల దృష్ట్యా కార్మికుల రక్షణ కోసం కార్మిక శాఖ క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పడి, జిల్లాలోని లేబర్ చౌక్‌లు, నిర్మాణ రంగాలు, ఇటుక బట్టీలు, జాతీయ, రాష్ట్ర రహదారి పనుల ప్రదేశాలు, వాణిజ్య సంస్థలను నిరంతరం సందర్శిస్తున్నాయి. ఈ సందర్భంగా యాజమాన్యాలకు, కార్మికులకు వడదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు.కార్మిక చట్టాల ప్రకారం తీవ్రమైన ఎండల నుంచి కార్మికులను రక్షించే బాధ్యత



యాజమాన్యాలదేనని కార్మిక శాఖ స్పష్టం చేసింది. మధ్యాహ్నం 12:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండే సమయంలో బహిరంగ పనులు, రోడ్డు పనులు చేపట్టకుండా పని వేళలను ఉదయం లేదా సాయంత్రం సమయాలకు మార్చుకోవాలని సూచించింది.అలాగే పని ప్రదేశాలలో చల్లని తాగునీరు, ఓఆర్ఎస్, ప్యాకెట్లు, మజ్జిగ అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు తాత్కాలిక చలువ పందిళ్లు లేదా టెంట్లు ఏర్పాటు చేయాలని యాజమాన్యాలకు ఆదేశించారు.ప్రతి పనిస్థలంలో ఐస్ ప్యాక్‌లు, అవసరమైన మందులతో కూడిన ప్రథమ చికిత్స కిట్ సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫోన్ నంబర్లను ప్రదర్శించాలని తెలిపారు.కార్మికులు కూడా పరస్పరం ఒకరినొకరు గమనించుకుంటూ జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు.ఎవరికైనా కళ్లు తిరగడం, కండరాల నొప్పులు, తీవ్రమైన అలసట, వాంతులు వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వారిని నీడకు తరలించి, ఐస్ ప్యాక్‌లతో శరీరాన్ని చల్లబరిచి తక్షణ వైద్య సహాయం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనల్లో నీడ, తాగునీటి వసతి కల్పించని, మధ్యాహ్న సమయ నియమాలను పాటించని యాజమాన్యాలకు తగిన సూచనలు జారీ చేస్తున్నట్లు కార్మిక శాఖ అధికారులు తెలిపారు.

## నాటు సారా నిర్మూలనే లక్ష్యం - ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మస్తానయ్య

**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "నవోదయం 2.0" కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది ముసునూరు మండలం సూరేపల్లి గ్రామంలో దాడులు నిర్వహించి చల్లారి జ్యోతిని అదుపులోకి తీసుకొని మూడు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెంకు చెందిన



వడిత్య రవిబాబు సారా సరఫరాలో పాల్గొన్నట్లు గుర్తించి అతనిపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మస్తానయ్య తెలిపారు. ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు, నాటు సారా తయారీ, అమ్మకాలు, నిల్వలు నేరమని హెచ్చరిస్తూ, సమాచారం తెలిసిన వారు 9440902462 నంబర్‌కు తెలియజేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

-రెడ్డి అప్పలనాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరులో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీఎస్ ఆర్టీసీ జోన్-2 చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.గురువారం గడియారపు స్తంభం సెంటర్‌లో కూనిశెట్టి మురళికృష్ణ ఆధ్వర్యంలో, చొదిమెళ్ళలో బెజవాడ నాగభూషణం కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎండల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా కూలీలు, వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని, ఎక్కువగా నీరు తాగాలని సూచించారు.ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, సేవాదళ్ సభ్యులు మరియు కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించాలి: రైతు సంఘం



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**

రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే వెంటనే నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. నిధులు లేకుండా రెండేళ్లలో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు.ఏలూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల వంటి నిలిచిపోయిన ప్రాజెక్టులను ముందుగా పూర్తి చేయాలని కోరారు.గోదావరి--బనకచర్ల ప్రాజెక్టు వంటి భారీ ప్రణాళికల కంటే ఇప్పటికే ప్రారంభమైన పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకుండా సాగునీటి అంశాలపై రైతు సంఘాలు, నిపుణులు, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, స్పష్టమైన రాష్ట్ర జల విధానం రూపొందించాలని డిమాండ్ చేశారు.రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులను వెంటనే పూర్తి చేసి భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.

## రాత నైపుణ్యాల పెంపులో పుస్తక పఠనం కీలకం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు కథల పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలు చదువుతూ, వాటిలోని అంశాలను రాత పుస్తకాలలో రాసి తమ భాషా నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. వేసవి సెలవుల్లో పిల్లల్లో పఠన అలవాటు, సృజనాత్మకత పెంచడమే శిబిరం లక్ష్యమని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నో స్కూల్ , భాష్యం స్కూల్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ డిమాండ్.

**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

ఏలూరు జిల్లా చింతలపూడిలో విద్యా సంవత్సరం మొదలుకాకుండానే ప్రవేశాలు నిర్వహిస్తున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్,భాష్యం స్కూల్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్ తొర్లపాటి రాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూల్, భాష్యం విద్యాసంస్థలను సందర్శించగా అక్కడ అడ్మిషన్స్ నిర్వహించడాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా శివకుమార్, రాజు మీడియాతో మాట్లాడుతూ



నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రవేశాలు నిర్వహించడం సరికాదన్నారు. పాఠ్యపుస్తకాలు ,యూనిఫామ్, టై,బెల్ట్,లు అధిక ధరలకు అమ్ముతు, ఫీజులు కూడా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫిజులు వసూలు చేయడం అంటే విద్య హక్కు చట్టానికి తూట్లు పొడవడమే అని విమర్శించారు. పేద విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదవాలంటే వేల రూపాయలు ఫీజులు చెల్లించి చదువుకోవాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమంగా అడ్మిషన్స్, నిర్వహిస్తూ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, టై,బెల్ట్, అమ్ముతున్నా విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన చింతలపూడి మండలం విద్యాశాఖ అధికారి (ఎంఈఓ ) మాత్రం కాసులకు కక్కుర్తి పడి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాయటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని శ్రీచైతన్య టెక్నో స్కూల్,భాష్యం స్కూల్, విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పై విచారణ చేసి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోలేని పక్షంలో జిల్లావ్యాప్తంగా విద్యాశాఖ అధికారులు కార్యాలయం వద్ద ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రవికిరణ్, ఆకాష్, సునీల్ పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- వృద్ధులు, దివ్యాంగులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు సూచించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేటు ఛాంబరు నుండి ఎండ తీవ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు పలుసూచనలు జారీ చేశారు.సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ అత్యవసరం అయితేనే మధ్యాహ్న సమయంలో బయటకు రావాలని రాష్ట్ర వాతావరణశాఖ హెచ్చరికలు నేపథ్యంలో ఈ నెల 26వ తేదీ వరకూ తీవ్రవడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటలు నుండి సాయత్రం 4 గంటలు వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని అన్నారు. అయితే బయటకు వచ్చేవారు తగినంత త్రాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలను గుర్తించాలని అన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలను అధిక దాహం, తలనొప్పి, వాంతులు, అలసట అటువంటి లక్షణాలు కనిపిస్తే దగ్గర్లో ఉన్న వైద్యకేంద్రాలను సంప్రదించాలని సూచించారు. ఎండ తీవ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఎటువంటి చిన్న పొరపాటు చేసినా ఎండ తీవ్రత వలన తీవ్రఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, తదితర పంటలు, మూగజీవాలను డ్రోన్ల ద్వారా సర్వేచేసి నీటిఎద్దడి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు జిల్లా దివ్యాంగులు సహాయ సంచాలకులను ఆదేశించారు. ముఖ్యమైన కూడలిలో చలి వేంద్రాలు, బస్సు కోసం నిలిచే ప్రయాణికులకు తాత్కాలిక పందర్లను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఎస్ఎస్సి, తదితర పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వెళ్ళుటకు, వచ్చుటకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేసవిలో కరెంటు కోతలు, లోవోల్టేజీ లేకుండా విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించారు. చేపలు, రొయ్యలు, తదితర చెరువులు వద్ద ఎండ సమయములో పనులు చేయకుండా తగుచర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ



డిడిని ఆదేశించారు. చిన్న, పెద్ద పరిశ్రమలు రసాయనిక పదార్థాలు దగ్గర ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లాకు కొత్తగా వచ్చిన వాహనాలను సద్వినియోగం చేసుకుని ఎటువంటి ఫోన్ కాల్ వచ్చినను సంబంధిత ప్రాంతాన్ని వెనువెంటనే చేరుకునేలా సిద్ధంగా ఉండాలని అగ్నిమాపకదళ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పర్యాటక కేంద్రాలకు, పుణ్య క్షేత్రాలకు వెళ్ళే భక్తులకు, పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఎండ తీవ్రపై ఎప్పటికప్పుడు తగు సమాచారాన్ని ప్రింటు ఉ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజెయ్యాలని డీపీఆర్వోను ఆదేశించారు. ఏలూరు, నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమీషనర్లు 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు మంచి సేవలు అందించాలని అన్నారు. పంట పొలాల్లో వివిధ రకాలు వ్యర్థాలు కాల్చకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత పరిస్థితులు, ముందస్తు జాగ్రత్తలు, తాగునీటి సరఫరా, వైద్యసేవలు తదితర అంశాలుపై ఎక్కడా ఎటువంటి లోటు లేకుండా చూడాలని అన్నారు. వడదెబ్బ కేసులు నమోదు కాకుండా గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్లు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కార్మికులు, వృద్ధులు, చిన్నారులు ఎండ ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా వివిధ శాఖలు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు వారివారి కార్యాలయంలో పాల్గొన్నారు.

### జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో
## రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో మాజీ ప్రధాని, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వర్ధంతి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన నిర్వహించారు.రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు మాట్లాడుతూ భారత దేశం లో ఎలక్ట్రానిక్స్ రంగం ఇంత పురోభివృద్ధి సాధించటానికి ప్రధాన కారణం వారి ముందుచూపే అని , 18 సంవత్సరాలకే ఓటు హక్కుకల్పించి యువత కు ప్రాధాన్యత కల్పించిన వారు రాజీవ్ జి అని , పంచాయతీ రాజ్, నగరపాలిక బిల్లులతో స్థానిక సంస్థలను బలోపేతం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. పంచాయతీ లకు కేంద్రం నుంచి నేరుగా నిధులిచ్చి మహాత్మా గాంధీ కల గ్రామస్వరాజ్యాన్ని నెరవేర్చిన గొప్ప దేశ భక్తుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.అనంతరం మామిడి పళ్ళ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లో బ్లాక్ 1 ప్రసిడెంట్ చక్కా గుప్తా, సిటీ అధ్యక్షులు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ,సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మావతి నాయుడు,కొత్తగూడెం నరసింహారావు, దండుబోయిన చంద్రశేఖర్, సేవాదళ్ సుబ్బారావు, సదేబాబుప్రసాద్, వెంకటరాజు, వెంకన్న,వెంకటేశ్వరరావు,భూషణం, కుమార్, చినబాబు, కే ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

-ఎంహెచ్ఓ లక్ష్మీనారాయణ



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఆర్. లక్ష్మీనారాయణ తెలిపారు. ఏలూరు కార్పొరేషన్ ఎంహెచ్ఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణను ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, వారికి రావాల్సిన రాయితీల విషయాలను యూనియన్ నాయకులు ఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికులకు సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన లక్ష్మీనారాయణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదిం చాలని, వాటిని కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొని ఎంహెచ్ఓకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరం

-ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

ఏలూరు నియోజకవర్గ ప్రజలకు సేవలు మరింత చేరువయ్యేలా ప్రతి గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో నిర్వహించిన వైద్య శిబిరంలో అనేక మంది ప్రజలు సేవలు పొందారు.వైద్యులు బీపీ, షుగర్ వంటి వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి శిబిరాన్ని పరిశీలించి పలువురికి మందులు అంద జేశారు.దాతల సహకారంతో ఈ సేవలను మరింత విస్తరిస్తామని తెలిపారు.కైకలూరుకు చెందిన కృష్ణ మెడికల్స్ అధినేత రాధాకృష్ణమూర్తి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీ యమన్నారు.రానున్న రోజుల్లో నెలకు ఒకసారి స్పెషలిస్టు వైద్యులతో ప్రత్యేక శిబిరాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎండలకు ప్రజలు జాగ్రత్తగా పాటించాలి

### ఏలూరు జిల్లా రెడ్ అలర్ట్.

### జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



ఏలూరు జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 నుండి 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.తీవ్ర వేడిగాలులు వీచే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు.ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు అత్యవసర పరిస్థితులలో తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బస్టాండ్లు , మార్కెట్లు, ఆసుపత్రులు వంటి కూడళువద్ద మంచినీటి సౌకర్యం, శీతలీకరణ షెల్టర్లు, నీడ ఉండేలా ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఆసుపత్రులలో వేడిగాలుల బాధితులకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వార్డులు ఏర్పాటుచేయాలని వైద్యాధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు.

# 25 నుంచి ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

25 వతేదీ నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ (ఏపీఓఎస్ఎస్) సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ (ఏపీఓఎస్ఎస్) అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై గురువారం సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో పదవ తరగతి పరీక్షలకు 30 పరీక్ష కేంద్రాలు, ఎస్ ఏస్ సి (ఏపీఓఎస్ఎస్) పరీక్షలకు 11, ఇంటర్మీడియట్‌కు 02 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పదవ తరగతి పరీక్షలకు 5,226 మంది, ఎస్ఎస్ సి పరీక్షలకు 479 మంది, ఇంటర్మీడియట్ కు 364 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. మే 25వ తేదీ నుంచి జూన్ 4 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటలు వరకు పరీక్షలు జరుగుతాని తెలిపారు. పరీక్ష గదుల్లోకి ఇన్విజిలేటర్లు, సిబ్బంది, విద్యార్థులు ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదన్నారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పరీక్షలు నిర్వహణకు 21 స్టోరేజీ పాయింట్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షలు నిర్వహణకు 40 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 40 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను, 7 ఫ్లైయింగు స్క్వాడ్లను, 5 గురు రూటు ఆఫీసర్లను,5 గురు సహాయ రూటు ఆఫీసర్లను, 260 మంది



ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని అన్నారు. ఆయా మండలాల్లోని పరీక్షా కేంద్రాలు పరిధిలో సెక్షన్ 144 అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను, ఇంటర్ నెట్ సెంటర్లను మూసివేసేలా సంబంధిత తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్తు శాఖ ఎస్ఇని జిల్లా కలెక్టరు ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లను, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఫర్నిచరు, చల్లటి త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి మున్సిపల్ కమీషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయానికి అనుగుణంగా గ్రామీణ విద్యార్థులు సంబంధిత పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరేలా బస్సు సర్వీసులు సమయాన్ని రీషెడ్యూల్ చెయ్యాలని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, పరీక్షలు నిర్వహణ సహాయ కమీషనరు ఆర్. ఆశ, సంబంధిత వివిధ శాఖలు అధికారులు వారి వారి కార్యాలయంలో నుండి హాజరైనారు.

# ముఖ్యమంత్రి కార్యాలయానికి వచ్చిన ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

- సమస్యల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన అర్జీ దారులు
- పరిష్కార నేపథ్యంలో అర్జీదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

పోలవరం జిల్లాకు చెందిన ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి వివిధ సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీలు సమర్పించగా, వాటిపై జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా చర్యలు తీసుకుని సమస్యల పరిష్కార దిశగా పని చేయడం జరిగిందని, అందులో భాగంగా వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసు కోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు అర్జీదారుల సమస్యలు పరిష్కారమైన తర్వాత వారు పొందిన సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అందులో భాగంగా అందుబాటు లో ఉన్న మొత్తం పది మంది అర్జీదారులతో కలెక్టర్ కార్యాలయం నుంచి నేరుగా ఫోన్ చేసి మాట్లాడి సమస్య పరిష్కార తీరుపై వారి స్పందన తెలుసుకున్నామన్నారు.భూ ఆక్రమణలు, భూసేకరణ సమస్యలు, భూదాన్ చట్టం, విద్యుత్ కొత్త కనెక్షన్లు, ఉద్యోగ సంబంధిత అంశాలు, నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు తదితర అంశాలపై వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకునీ పరిష్కరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా



అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించిన తీరుపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఫోన్ ద్వారా మాట్లాడిన వారిలో జి. జాన్ మోజా, సి. రామకృష్ణ, బండం రామకృష్ణ దొర, మద్దాల మదన మోహన్ రావు, గణేశుల నాగమణి, ఎన్. శంకరరావు, కునిశెట్టి జోగారావు, లంక హరిచంద్రుడు, కుంజం రాజమణి తదితర అర్జీదారులతో జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ నేరుగా ఫోన్‌లో మాట్లాడి వారి సమస్యల పరిష్కారంపై స్పందనలు తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులు తీసుకున్న చర్యలపై అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.సమస్యల పరిష్కారం అనంతరం అధికారులు తిరిగి సంప్రదించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా పరిపాలనపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు.

# ముందస్తు ఖరీఫ్ సాగు కోసం రైతులు సిద్ధం కావాలి

- గ్రామాల్లో జరుగుతున్న వ్యవసాయ అవగాహన సదస్సులకు హాజరు కావాలి.
- దీర్ఘకాలిక రకాలు సాగు చేయవద్దు.
- ఖరీఫ్‌కు విత్తనాలు ఎరువులు సిద్ధం.
- రామచంద్రపురం వ్యవసాయ అధికారి మణిదీప్.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

ఖరీఫ్ 2026 ముందస్తు బాగుకోసం రైతులు సిద్ధం కావాలని రామచంద్రాపురం మండలం వ్యవసాయాధికారి టి.వి.ఆర్. మణిదీప్ రైతులకు సూచించారు.ఈమేరకు గురువారం మణిదీప్ ఆధ్వర్యంలో మండల పరిధిలో వివిధ గ్రామాల్లో రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 19 నుండి మే 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఖరీఫ్ ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని వీటికి హాజరైన వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వరిసాగులో మెళుకువలు తెసుకోవాలని సూచించారు.రైతులు ముఖ్యంగా ముందస్తుగా సాగుకోసం సిద్ధమైనట్లతే తుఫానుల నుండి రక్షణ సాగునీరు త్వరగా విడుదల కానుండటంతో, రైతులు ముందస్తుగా ఖరీఫ్ పనులు ప్రారంభించాలని కోరారు. దీనివల్ల పంట కాలం త్వరగా పూర్తయి, కోతల సమయంలో వచ్చే తుఫానుల ముప్పు నుండి పంటలను కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. అలాగే ముందస్తుగా విత్తనాలు చల్లుకోవడం ద్వారా ఎల్ నినో వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకోవచ్చుఅని తెలియజేశారు.అలిగే మండల పరిధిలో రైతులకు ఈ ఖరీఫ్ సీజన్‌కు కావలసిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు మరియు పురుగుల మందులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏవో మణిదీప్ కోరారు.వ్యవసాయ శాఖ సూచనల మేరకు



రైతులు ఈ సీజన్‌లో దీర్ఘకాలిక పంట రకాలను సాగు చేయవద్దని తెలిపారు.తక్కువ లేదా మధ్యస్థ కాలపరిమితి గల రకాలను ఎంచుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు .వరి కోతల తర్వాత మిగిలిన గడ్డిని తగులబెట్టడం వల్ల నేల సారము దెబ్బతినడం గడ్డిని కాల్చడం వల్ల మట్టిలోని పోషకాలు, స్నేహపూర్వక కీటకాలు నశించి భూమి నిస్సారమవుతుందని పేర్కొన్నారు.పొగ వల్ల మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని,ముఖ్యంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.మే 31 లోపు ఆయా గ్రామాల్లో జరిగే వ్యవసాయ అవగాహన సదస్సులకు హాజరై, అధికారుల సూచనల ప్రకారం ముందస్తు ఖరీఫ్ సాగుకు సిద్ధం కావాలని ఏవో మణిదీప్ పేర్కొన్నారు..

## ఏటపాక నూతన సీఐకి టీడీపీ నాయకుల ఘన స్వాగతం



**ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక**


ఎటపాక సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన వి. గోపాల కృష్ణను గురువారం టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐకి తమ పూర్తి సహకారం ఉంటుందని, ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన సీఐ మాట్లాడుతూ , మండల పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు , పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఉండేలా చూస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, రాష్ట్ర నాయకులు ముప్పా శ్రీనివాస్ , నాయకులు పెనుబల్లి సాయి, బాచినేని మల్లేశ్వరరావు, చంద్ర రఘు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలి

### ఎం.బి.సి.సంఘం అధ్యక్షులు యాట్ల

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలని ఎంబిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు విద్యుత్ అధికారులను కోరారు.ఈమేరకు ఆయన గురువారం మాట్లాడుతూ ఈనెల 21నుండి 25 వరకు డివిజన్లో ఉష్ణోగ్రతలు, ఉక్కపోత అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలుపుతున్నారని,కానీ పగలు ఎంత ఎండ తీవ్రత అయిన సరే ప్రజలు తట్టుకోగలరు కానీ రాత్రుళ్ళు పదే,పదే కరెంటు పోతే కనుక ఉక్కపోత , దోమల బెడదతో ప్రజలు తట్టుకొనే పరిస్థితి లేదని పేర్కొన్నారు.దీంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారని కరెంట్ పోతున్నప్పుడు ఇంటిలో ఉన్న వేడిని తట్టుకోలేక చిన్నపిల్లలతో బయటకు వచ్చేస్తున్నారని చాలా మందికి గృహాల్లో ఇన్వేటర్లు ఉండే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రాత్రుళ్ళు కరెంటు పోకుండా, వాతావరణ పరిస్తుతులు దృష్టిలో పెట్టుకొని విద్యుత్ అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని



నాగేశ్వరరావు కోరారు. ఒక వేళ కరెంట్ పోయిన ఎడల వినియోగ దారులు ఫోన్ చేసిన ఎడల స్పందించి విద్యుత్ అధికారులు ఎప్పుడు కరెంట్ వస్తుంది అనేది సమాచారం తక్షణం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు .

# పాఠశాలలు పునః ప్రారంభనాటికి విద్యార్థులకు పుస్తకాలు సిద్ధం

- జిల్లాకు 80 శాతం పాఠ్య పుస్తకాలు రాక.
- పాఠ్య పుస్తకాలు స్టాక్ పాయింట్‌ను సందర్శించిన ఏఎంఓ రాంబాబు.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

జిల్లాలో పాఠశాలలు పునఃప్రారంభించే సమయానికి పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, డిక్షనరీలు తదితర సామగ్రిని విద్యార్థులకు అందించేందుకు విద్యాశాఖ చర్యలు చేపడుతున్నట్లు సమగ్ర శిక్షా ఏఎంఓ పి.రాంబాబు తెలిపారు.ఈమేరకు గురువారం రామచంద్రపురం పట్టణంల రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఆర్‌కేవీఎం స్టాక్ పాయింట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎంఓ రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాల పరిధిలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో



చదివే విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా 3,70,091 పాఠ్యపుస్తకాలు, 65,223 వర్క్ బుక్స్, 4,660 డిక్షనరీలు అవసరమని ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 80శాతం పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, డిక్షనరీలు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్లకు చేరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది 53 టైటిల్స్ పాఠ్య పుస్తకాలు వస్తున్నాయన్నారు. యూనిఫామ్, షూస్ తదితర సామగ్రి త్వరలోనే స్టాక్ పాయింట్లకు చేరుకోనున్నట్లు తెలిపారు. మండల స్టాక్ పాయింట్లకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్‌ను తరగతుల వారీగా విభజన చేసే ప్రక్రియను ఆయన పరిశీలించారు. పుస్తకాలను భద్రపర్చే విషయంలో అశ్రద్ధ వహించరాదన్నారు. అనంతరం ఆయన పాఠశాలలో పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థుల రెమిడియల్ తరగతులను ఆయన పరిశీలించారు.ఈకార్యక్రమంలో ఎంఈవోలు మానుపూడి శ్రీనివాస్, వాసంశెట్టి నాగేశ్వరి, సీఆర్‌పీ అరుణ తదితరులున్నారు.

## ప్రజాసేవలో అంకితభావం కలిగిన నేత పట్సమట్ల ధర్మరాజు -రెడ్డి అప్పలనాయుడు

**ప్రజా భూమి ప్రతినిధి-ఉంగుటూరు**



నియోజకవర్గ శాసనసభ్యులు పట్సమట్ల ధర్మరాజు పుట్టినరోజు సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడు పట్సమట్ల ధర్మరాజుని కొనియాడారు. ఉంగుటూరు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయని తెలిపారు.ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజా సమస్యలను శాసనసభలో ధైర్యంగా ప్రస్తావిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలతో ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ సామాజిక సౌహార్ధం, అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తున్న ధర్మరాజు నాయకత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు.రాబోయే రోజుల్లో కూడా ఆయన మరింత ప్రజాసేవ చేసి మంచి గుర్తింపు పొందాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని రెడ్డి అప్పలనాయుడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ధర్మరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీల ఐక్యతను చాటి చెప్పే వేదికగా రేల ఉత్సవాలు నిలవాలి



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

రంపచోవరంలో జరగనున్న మూడు రోజుల రేల ఉత్సవాలు కేవలం ఒక పండగలా కాకుండా, ఆదివాసీల ఐక్యతను చాటిచెప్పే వేదికగా నిలవాలని, ఈ ఉత్సవాలకు ప్రతి ఒక్క గిరిజనుడు హాజరై విజయవంతం చేయాలని, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సోయం చినబాబు పిలుపునిచ్చారు. మండలంలోని కుందులూరు పంచాయతీలో గల తెల్లవారు గూడెం గ్రామంలో ఉత్సవాల సందర్భంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేలా ఉత్సవాలకి 24 25 26 నుండి రంపచోడవరం తరలి రండి ప్రతి కుటుంబం నుంచి ఒక మనిషి రావాలని గిరిజన సంఘం అధ్యక్షులు కారం సుందరయ్య, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సోయం చినబాబు, యుటిఎఫ్ గిరిజన సంఘం నాయకులు సోడె నాగేశ్వరావు, రేలా ఉత్సవాలకి తరలి రావాలని పిలుపునిచ్చారు. గిరిజనుల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు రేలా ఉత్సవాలు ప్రతీకలని, ఇటువంటి కార్యక్రమాల ద్వారానే మన సంస్కృతిని తర్వాతి తరాలకు అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచ్ తెల్లం కన్నమ్మ, బంధం శాంతమ్మ, తెల్లం కన్నారావు, తెల్లం కృష్ణ చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రేఖపల్లిలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం.



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

గురువారం రేకపల్లి ఎన్టీఆర్ కూడలి వద్దా రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు వి ఆర్ పురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో వేసవి తాపం అధికంగా ఉన్నదని, మన ప్రాంతంలో కూడా ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ఈ చలి వెంద్రాన్ని ఏర్పాటు చేశామని బాటసారులు, స్థానికులు, మరియు శ్రామికులకు చల్లని మజ్జిగ, మంచి నీటిని చలి వెంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, జీడిగుప్ప ఎంపీటీసీ వాళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బీరకాయ ప్రకాష్ రావు, శ్రీధర్, పెందుర్తి బాలాజీ, జనసేన మండల అధ్యక్షులు మొలకాల సాయి, పవన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు - ఎం.డి.ఓ సలాం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన విశాలమైన ఆటస్థలాలు, మెరుగైన వసతులు ప్రభుత్వం కల్పిస్తోందని మండల అభివృద్ధి అధికారి సలాం తెలిపారు. అదనంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి పలు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.“బడి పిలుస్తోంది” కార్యక్రమంలో భాగంగా గురువారం ఆగిరిపల్లి మండల పరిధిలోని సర్నాల గొల్లగూడెం గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ సలాం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానసుందరం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 22 మే 2026

# 24న జిల్లాలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు - 2026 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము



కేంద్ర ప్రభుత్వ సర్వీసుల భర్తీ కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలు-2026 అనంతపురము జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు కోఆర్డినేటింగ్ సూపర్వైజర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ యుపిఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 24వ తేదీ ఆదివారం జిల్లా కేంద్రంలోని 7 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,515 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ఉదయం 09:30 నుండి 11:30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 02:30 నుండి 04:30 వరకు పేపర్-2 నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వారీగా అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తూ.. వెన్యూ కోడ్: 76005 జీసస్ నగర్ లోని ఎస్.వి. డిగ్రీ ఴ పిజి కళాశాలలో 480 మంది, వెన్యూ కోడ్ 76001 జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్-ఇూ లో 384 మంది, వెన్యూ కోడ్ 76002 జె.ఎన్.టి.యు.ఏ ఇంజనీరింగ్ కళాశాల సెంటర్-దీ లో 384 మంది, వెన్యూ కోడ్ 76003 భైరవ నగర్ లోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 480 మంది, వెన్యూ కోడ్ 76006 క్లాక్ టవర్ సమీపంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో 469 మంది, వెన్యూ కోడ్ 76007 శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో 306 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని వివరించారు. అలాగే వెన్యూ కోడ్ 76004 ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కళాశాలలో 12 మంది దివ్యాంగ అభ్యర్థుల కోసం ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, అభ్యర్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, వెలుతురు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, మెడికల్ క్యాంప్, అంబులెన్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు సరిపడా నడపాలని, ప్రధాన పోస్టల్ శాఖ ఉదయం నుండి మొత్తం పరీక్ష ఐపోయాక పరీక్ష రాసిన పేపర్లను పంపేలా ఉండాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఇంటర్నెట్ జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని డీసీఎల్ చర్యలు తీసుకోవాలని, జామర్స్ ఏర్పాటు, పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు మెటల్ డిటెక్టర్ ఫ్రిస్కింగ్ సక్రమంగా చేపట్టాలని, హాజరయ్యే అభ్యర్థులకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఏర్పాటు ఉండాలని, సీటింగ్ ప్రణాళిక పక్కాగ ఉండాలని, సెల్ ఫోన్ కలెక్షన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెన్యూ సూపర్వైజర్లను కలెక్టర్ ఆదేశించారు. లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు, రూట్ అధికారులు వారి బాధ్యతలు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాన్ని పరీక్ష ప్రారంభానికి ఒకటిన్నర గంట ముందే తెరిచి ఉంచాలని, పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు వరకు మాత్రమే పరీక్ష రాసేకి వచ్చే అభ్యర్థులకు అనుమతి ఉంటుందని, ఆ తర్వాత అనుమతి ఉండదని పేర్కొన్నారు. ఎలాంటి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే జిల్లా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షల పారదర్శకతను కాపాడటంలో అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. వెన్యూ సూపర్వైజర్లు వెంటనే తమ సంబంధిత పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి ప్రవీంద్ర సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, అదనపు ఎస్పీ వివిధ పరీక్షా కేంద్రాల సూపర్వైజర్లు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఒక నిమిషం....!!!

## -నాలుగు డబ్బాలపై విస్తృత ప్రచారం

## -చెత్తను వేరు చేసి ఇవ్వడంపై అవగాహన

## -పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణ పరిశుభ్రత, ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ లక్ష్యంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో విస్తృత చర్యలు తీసుకుంటోంది. హిందూపురం పట్టణ వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికులు, మెప్మా సిబ్బంది కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చెత్త సేకరణ, చెత్త వర్గీకరణపై అవగాహన కల్పించాలని



నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లిన అధికారులు, సిబ్బంది "ఒక నిమిషం--నాలుగు డబ్బాలు" అనే అంశాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి చెత్త బండికి అందించాలని సూచిస్తున్నారు. చెత్తను కలిపి వేయడం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, వ్యర్థాల శుద్ధి ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందని వివరిస్తున్నారు. పలు వార్డుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించి ప్రజలను పరిశుభ్రతపై సందేశాలు ఇస్తున్నారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని "చెత్తను వేరు చేయండి--పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచండి", "ఇంటి చెత్త ఇంట్లోనే వర్గీకరించండి" వంటి నినాదాలతో సిబ్బంది ర్యాలీలు, అవగాహన కల్పిస్తున్నారు. నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం చెత్తను వేరు చేసి అందిస్తేనే శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ సాధ్యమవుతుందన్నారు. ఇంటి వద్ద ఉన్న చెత్తను రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో, కాలువల్లో పడేయకుండా తప్పనిసరిగా చెత్త బండికే ఇవ్వాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, చెత్త వర్గీకరణ ద్వారా వ్యాధుల తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు రానున్న రోజుల్లో అన్ని వార్డుల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య విభాగం అధికారులు, కార్మికులు, వార్డు కార్యదర్శులు భాగస్వాములు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తామని, ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.

# హమాలీల కూలీ రేట్లు పెంచాలి -సివిల్ సప్లై కార్మికుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సివిల్ సప్లై గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా హిందూపురం వెలుగు కార్యాలయం సమీపంలో ఉన్న సివిల్ సప్లై గోదాము వద్ద హమాలీలు నిరసన వ్యక్తం చేశారు. వీరి నిరసనకు సిఐటియు నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి జిలాన్ రాము మాట్లాడుతూ, సివిల్ సప్లై కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీరందరికీ ఒక నెల వేతనం పెండింగ్ ఉందని, అనంతపురం జిల్లాలో కార్మికులకు మూడు నెలలు జీతం రావాల్సి ఉందన్నారు. కార్మికులకు అరకొరగా వచ్చే ఆదాయం కూడా నెలల కొద్దీ కూలి పెండింగ్ ఉండడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం కూలి రేట్లు పెంచాల్సి ఉండగా దానికి సంబంధించిన అగ్రిమెంటు 2025 డిసెంబర్ 31 నాటికి ముగిసినప్పటికీ ప్రభుత్వం కొత్త అగ్రిమెంట్ ప్రకారం 2026 కు సంబంధించి కూలీ రేట్లు పెంచలేదని తెలిపారు. కార్మికులకు ప్రతినెల 5వ తేదీ లోపు వేతనం రావాల్సి ఉండగా 20వ తేదీ వచ్చినప్పటికీ జీతం అందలేదని వాపోయారు. అలాగే గ్రామాల్లో, పట్టణాల్లో ఎఫ్.సి.షాపులు దూరంగా మార్గంలో వల్ల అక్కడికి లారీ, ట్రాక్టర్ వెళ్ళేందుకు హమాలీలకు పనిభారం పెరిగిందని పేర్కొన్నారు. కొత్తగా పనిలోకి చేరిన కార్మికులకు పి.పి.ఎఫ్ నెంబర్లు ఇవ్వడం లేదని,ఇలా అనేక రకాలుగా కార్మికులు సమస్య ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వం వెంటనే కార్మిక సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో హమాలీలంతా ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మురళీ, ప్రసాద్, రామాంజి, వెంకటేష్, నాగార్జున, తరుణ్, గోపి, దొర, మునిరాజ్, మణి దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గోవధ ఉత్తర్వులను పకడ్బందీగా అమలు చేయాలి

## -విశ్వహిందూ పరిషత్ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అత్యున్నత సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గోవధ ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణప్ప చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా కార్యదర్శి నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. త్వరలోనే బక్రీద్ పండుగ జరగనున్న నేపథ్యంలో గోహత్య జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. న్యాయస్థానాల ఆదేశాల మేరకు విడుదల చేసిన ఉత్తర్వులను జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ కార్యాలయం లలో వినతి పత్రాన్ని అందజేసి గోవధ ఉత్తర్వులను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు ప్రకాష్ రావు, నాగరాజ్ ప్రసాద్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -మున్సిపల్ కార్యాలయంలో బైఠాయింపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత మూడు రోజులుగా చేపట్టిన నిరసనలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి మాట్లాడుతూ, 19 మంది కార్మికులు హిందూపురం మున్సిపాలిటీ సేవల్లో గత 20 సంవత్సరాల నుండి పనిచేసే కొంతమంది రిటైర్ కావడం కొంతమంది చనిపోవడం జరిగిందని తెలిపారు. ఆయా కుటుంబాల సభ్యులకు ఉద్యోగం కల్పించాలని ఏడాదిగా గత కమిషనర్లతో పాటు ప్రస్తుత కమిషనర్ కు వినతిపత్రాలు సమర్పించి న్యాయం చేయాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న మల్లికార్జున రెండు నెలల క్రితం అప్కాస్ లో రిటైర్డ్ అయిన, డెత్ అయిన వారి కుటుంబ సభ్యులకు అడిషనల్ వర్కర్లుగా పనిలోకి తీసుకుంటామని, అందుకు సంబంధించి రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని చెప్పడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటే చెప్పిన మాటకు భిన్నంగా గతంలో పనిచేసిన కుటుంబ సభ్యులకు సంబంధం లేని వ్యక్తులను 25 మందిని పనిలోకి తీసుకొని 20 నుండి 30 సంవత్సరాలు పని చేసిన కుటుంబాల సభ్యులకు అన్యాయం చేశారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 45 వేల మంది కార్మికులు కనీస వేతనానికి నోచుకోవడం లేదన్నారు అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు లేకుండా ఉన్నంతకాలం కార్మికులతో బానిసలుగా పని చేయించుకున్న ప్రభుత్వం, అధికారులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ న్యాయమైన కార్మిక సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్మికులంతా కలిసి పనులు పూర్తిగా ఆపేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చంద్రశేఖర్, కుమార్, చంద్ర, అనిల్, మహేశ్వరమ్మ, కవితమ్మ, సుబ్బలమ్మ, రామాంజనప్ప, నారమ్మ, గంగమ్మ, అంజి, గంగప్ప, శివానంద్, హనుమంతు, నరసప్ప, పెద్దప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాగులపాడులో ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

## - : సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామంలో గురువారం ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా రైతులు, ప్రజల నుంచి వివిధ సమస్యలను జాయింట్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకుని వినతిపత్రాలను స్వీకరించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయం తనిఖీ అనంతరం ఉరవకొండ తహశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండలం రాచర్ల గ్రామానికి సంబంధించిన మ్యుటేషన్ యొక్క వ్యక్తిగత ధృవీకరణ చేపట్టారు.

# శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి-విద్యార్థి సంఘాల నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా పాఠశాల నిర్వహిస్తున్న పట్టణంలోని సత్యనారాయణ పేటలో ఉన్న శ్రీ చైతన్య యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పాఠశాల ముందు విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ. విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షులు భరత్ చంద్ర మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తూ ఇక్కడే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, టైలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి అధిక ధరలకు అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు, శిబిరాలు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ ఏ మాత్రం సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కనీసం క్రీడా మైదానం, విద్యార్థులకు సరిపడే మరుగుదొడ్లు లేవన్నారు. అయితే ఫీజులు మాత్రం యూకేజీ, ఎల్ కేజీ ,నర్సరీకి రూ.23,000 నుంచి రూ.30000 వరకు వసూలు చేస్తారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పైన విద్యాశాఖ అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు బద్రీ, నాగేంద్ర, చంద్రశేఖర్, శివ, భానుప్రసాద్, వెంకీ, ధనుష్, అరవింద్, ముబారక్, వరుణ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలకు ముప్పుగా మారిన మడూరు రహదారి.. ప్రతి ప్రయాణం ప్రమాదమేనా?

## గుంతల రోడ్డుతో వాహనదారుల అవస్థలు

ప్రజా భూమి తొండూరు :



తొండూరు మండలంలోని ప్రధాన రహదారి నుంచి మడూరు గ్రామానికి వెళ్లే కనెక్టివిటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. రహదారి మొత్తం భారీ గుంతలతో నిండిపోవడంతో ప్రజలు నిత్యం భయాందోళనల మధ్య ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రతి రోజూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి సమయంలో గుంతలు స్పష్టంగా కనిపించక పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని చెబుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు, గర్భిణీలు, వృద్ధులు ఈ రహదారిపై ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజూ అవస్థలు ఎదుర్కొంటున్నారు.

## ఆర్అండ్‌బీ అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం

ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారంగా కొత్త రహదారి నిర్మాణం చేపట్టాలని మడూరు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10 వేల జరిమానా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధించినట్లు టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహనాల తనిఖీల సందర్భంగా మద్యం సేవించి తుఫాన్ వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ ను పోలీసులు గుర్తించడం జరిగిందన్నారు. వెంటనే అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి



న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి రూ.10 వేల జరిమానా విధించినట్లు సిఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానాతో పాటు ఆరు నెలల వరకు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టకుండా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని సూచించారు.

# 23 న చెండోడు లో రక్త దాన శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి కోట

కోట మండలం చెండోడు గ్రామం లోని ఎం. వి.రావు. ఫౌండేషన్ కార్యాలయం వద్ద శనివారం రక్త దాతలు సహకారం తో రక్త దాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని ఎం. వి. రావు. ఫౌండేషన్ చైర్మన్ ఎం. లీలా. మోహన్ కృష్ణ తెలిపారు.శనివారం రక్త దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేసి ఆపదలో వున్న వారి ప్రాణాలను కాపాడాలి అని మోహన్ కృష్ణ కోరారు. రక్త దాతలు వారి పేర్లను ఈ సెల్ నెంబర్ కు 9440096224 తెలియ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.మే 23 వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు ఈ బ్లడ్ క్యాంపు ప్రారంభం అవుతుంది అని లీలా మోహన్ కృష్ణ తెలిపారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

## - ఎస్సై. తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె



ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్డుపై వాహనాల రాకపోకలకు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లను ఆయన తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులను కోరారు. అడ్డదిడ్డంగా తోపుడు బండ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే జరిమానాలు విధించడంతో పాటు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వ్యాపారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పోలీసు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## డీసీసీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు విజయ జ్యోతి

ప్రజా భూమి, కడప సిటీ:



మే 21 గురువారం భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కడపలోని డీసీసీ కార్యాలయంలో ఘనంగా ని వాళి కార్యక్రమం నిర్వహించా రు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్య క్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆధ్వర్యంలో డీసీసీ కార్య లయ ప్రాంగణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడ రాజీవ్ గాంధీ దేశానికి ఆధుని క, సాంకేతిక విజ్ఞానాన్ని పరిచయం చేసిన దూరదృష్టి కలి గిన నాయకుడని కొనియాడా రు. యువతకు ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుంచి18 సంవత్సరాలకు త గ్గించడం,కంప్యూటర్,టెలికాశీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వ డం, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయడం వంటి ఎన్నో సంస్కరణలను ఆయన చేపట్టారని పేర్కొన్నా రు. రాజీవ్ గాంధీ 1944 ఆగ స్టు 20న జన్మించి, 1984లో భారతదేశ అత్యంత యువ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని తెలిపారు.దే శాన్ని 21వ శతాబ్దం వైపు తి సుకెళ్లాలనే దూరదృష్టితో స మాచార సాంకేతిక రంగ అభి వృద్ధికి బాటలు వేసిన నాయ కుడిగా ఆయన చరిత్రలో ని లిచిపోయారని అన్నారు.199 1 మే 21న తమిళనాడులోని శ్రీపెరంబుదూర్ వద్ద జరిగిన దుర్ఘటనలో ఆయన మరణిం చడం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు.దేశప్రయోజనాలను కొద్దిమంది పారిశ్రామిక వె త్తలకు తాకట్టు పెట్టిన మోదీ, అమిత్ షా లు ద్రోహులు అన్ రు.పశ్చిమ ఆసియా యుద్ధ ఉద్రిక్తత ల కారణంగా చమురు వినియోగం తగ్గించుకోవాలని మోదీ పొదుపు చర్యలు చూసి చారన్నారు.కానీ అంబానీ మా త్రం తన చమురును బయట దేశాలకు ఎగుమతి చేస్తూ ఆ వచ్చిన డబ్బును ఫండ్ గా మోడీకి ఇస్తున్నారని విజయ జ్యోతి విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు,కోవిడ్ కష్టాల నుశీ చి దేశంలో చమురు సంక్షేమం వరకుప్రతిదానికి మోదీ, అమి త్ షా, ఆర్ఎస్ఎస్ లదే భా ధ్యత అని ఆమె విమర్శించా రు.దేశాన్ని భయంకరమైన ఆ ర్థిక సంక్షోభం ముంచేతనున్న దని విజయ జ్యోతి మరోసారి హెచ్చరించారు.ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులుసిరా జుద్దీన్,జిల్లా మహిళా అధ్యక్ష రాలు సుభాన్ బి,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరతో టి విజయకుమార్, నంది మం డలం సుశీల్ కుమార్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమ ల్ బాషా,యూత్ కాంగ్రెస్ రా ష్ట్ర ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షు లు కోటపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి బీటెక్ రవితో సమావేశం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ని జోన్5(కడప, కర్నూల్, నంద్యా ల) కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసరెడ్డి గురువారం బీటెక్ రవిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బీటెక్ రవితో ఆయన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే దిశగా చర్చించారు. పులివెందుల నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థా యి నుంచి మరింత బలోపేతం చేయడం, ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చేరవే యడం, రానున్న రోజుల్లో పార్టీ కార్యాచరణను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై ఆయనతో చర్చించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ఇంచార్జ్లు, సీనియర్ నేతలు ,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి తెలిపారు. జరగబోయే రోజులు ఇక మంచి రోజులే అని ఎవరు అధైర్య పడవద్దని అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## షిరిడి సాయిబాబాకి విశేష పూజలు

### ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహిం చారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి,పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనా మావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారా లతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహిం చడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో భూమిరెడ్డి సురేంద్ర రెడ్డికి ఘన సన్మానం



ప్రజాభూమి,పులివెందుల

స్థానిక మండలం కొండాపురం గ్రామానికి చెందిన భూమిరెడ్డి నారాయణరెడ్డి వెంకటసుబ్బమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు భూమిరెడ్డి సురేంద్ర రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కస్టమ్స్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగిగా ఎన్నికైన సందర్భంగా బేస్తవారం ఉదయం తన స్వగ్రామంలో ని నివాసంలో సురేంద్ర రెడ్డిని రెడ్డి సంఘం నాయకులు పెద్దిరెడ్డి చేన్న కృష్ణారెడ్డి, బాది రెడ్డి వెంకటరామిరెడ్డి, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేళ్ల వెంకటసుబ్బారెడ్డి , బోవిల్ల నందగోపాల్ రెడ్డి, కత్తెర పల్లె శ్రీనివాసులురెడ్డి, గంగసాని వేణుగోపాల్ రెడ్డి, అఖిలభారత రెడ్డి సంఘం జిల్లా మీడియా ఇన్చార్జి ,కాస నరసింహారెడ్డి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సురేంద్ర రెడ్డి మారుమూల గ్రామం కొండాపురంలో జన్మించి ప్రాథమిక విద్య బద్వేలు పట్టణంలో కొనసాగించి అనంతరం ఇంటర్మీడియట్ నెల్లూరు నారాయణ కళాశాలలో కొనసాగించి అనంతరం త్రిబుల్ ఐటీ చెన్నై లోని కాంచీపురంలో కష్టపడి విద్యాభ్యాసం పూర్తి చేసి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై నేడు కస్టమ్స్ ఆఫీసర్ గా ఎన్నిక కావడంపట్ల వారు తమ సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు, సురేందర్ రెడ్డి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు, అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, నేను ఈ స్థాయికి చేరుకోవడానికి కారకులైన నా యొక్క తల్లిదండ్రులు, మా పెదనాన్న, నా మేనమామ, రామారెడ్డి,మా అత్త, ఉమా మల్లేశ్వరి,వారి సలహా సూచనలే నేను ఈ స్థాయికి చేరుకోవడానికి కారణమని సురేంద్ర రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో నాగ ఓబుల్ రెడ్డి, గాజుల పల్లె సుబ్బారెడ్డి, జి రామ మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామలింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, బి రఘురాం రెడ్డి, రిటైర్డ్ మిలిటరీ, వై శివశంకర్ రెడ్డి, వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తొండూరులో ప్రభుత్వ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు



ప్రజా భూమి తొండూరు :

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక తొండూరు ప్రభుత్వ కార్యాలయాల సిబ్బందికి గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో రక్తపోటు,మధుమేహం,హీమోగ్లోబిన్,క్యాన్సర్ పరీక్షలు చేశారు. మండల తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. అనంతరం సిబ్బందికి జీవన నైపుణ్యాలు,పోషకాహారం,వ్యాయామం,యోగా,ధ్యానం,సరైన నిద్ర ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధురవాణి,ఎంపీడీఓ విష్ణుప్రసాద్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య,డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణారెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు నాగేశ్వరి,సుబ్బలక్ష్మమ్మ,ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### - అటవీ క్షేత్రాధికారి నూతన కార్యాలయ భవనం ప్రారంభం - డీఎఫ్వో వినీత్ కుమార్

ప్రజాభూమి, వేంపల్లె





ఎర్రచందనం అక్రమ రవాణా నివారణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డీఎఫ్వో వినీత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక పట్టణంలో నూతనంగా నిర్మించిన అటవీ క్షేత్రాధికారి కార్యాలయ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డీఎఫ్వో వినీత్ కుమార్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర నిఘా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేంపల్లె ఫారెస్ట్ రేంజ్ పరిధిలో 31 వేల హెక్టార్ల అటవీ భూమి ఉన్నట్లు తెలిపారు. అటవీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించేందుకు రహదారులు లేక అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందుకే రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. రహదారులు లేక చాలాచోట్ల నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, దీంతో పెట్రోలింగ్, పర్యవేక్షణ కష్టతరంగా మారుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఫారెస్ట్ రేంజ్ అధికారి బాల సుబ్రమణ్యం, డీఆర్వో వెంకట సుబ్బయ్యతో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన యర్రసాని చెంద్రాయుడు, పద్మావతి ల కుమారుడు దేవిడ్, కీర్తనల వివాహ వేడుకలు పట్టణంలోనిపాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ గురువారం జరిగిన వివాహ వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, లు హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు. అనంతరం వివాహ వేడుకల్లో హాజరైన బంధుమిత్రులతో వారు కాసేపు ముచ్చటించారు.



## అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా కాసినాయన మండలం బాలమ్మ సత్రంలో అనాధాశ్రమంలో గురువారం బెంగళూరుకు చెందిన కొండవీటి రాజా రమేష్, అంబిక కుమార్తె చరణ్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి శ్రీనివాసులు, వై. పోలయ్య, భాస్కర్ రెడ్డి, ఓబయ్య మాట్లాడుతూ లక్షలు, కోట్లు సంపాదిస్తున్న సంపాదించిన సంపదలో సంతోషం ఉండదని మనం సంపాదించిన వాటిలో వృద్ధులకు, పేదలకు అన్నదానానికి సహకారం అందించినప్పుడు వచ్చే ఆనందం మరి ఎందులోనూ ఉండదని పేర్కొన్నారు. ఎవరు లేని అవ్వ తాతలకు మనము ఉన్నామని భరోసా కల్పించి మన పుట్టినరోజు వేడుకల్లో, శుభకార్యాలలో ఆరోజు వారికి పలకరించి భోజనానికి వారితో పాటు మనం పాల్గొనడంలో ఉన్న సంతోషం మరి ఎందులో లేదన్నారు. అనంతరం రాజా రమేష్, అంబిక కుమార్తె చరణ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అవ్వ తాతలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అవ్వ తాతలు మాట్లాడుతూ దాతలు మాకు మంచి ఇందు భోజనం ఏర్పాటు చేసిన శరణ్య నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బాలమ్మ సత్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు

ప్రజాభూమి ప్రతినిధి రైల్వేకోడూరు





రైల్వే కోడూరు శెట్టిగుంట గ్రామం లక్ష్మిగారిపల్లి నందు గంగమ్మ తల్లి జాతర సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈరోజు ఉదయం హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి , కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ , మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, అంబటి మురళి, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, అంబటి కిషోర్, తొండం రాజేంద్ర, బాలిశెట్టి హరి, ఇర్ఫాన్, పత్తి నరసింహులు, పత్తి పెంచలయ్య, ఉప్పుటూరు దేవేంద్ర, మనోహర్ యాదవ్ పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి - ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు

### జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ హెచ్చరిక

ప్రజాభూమి, కడప సిటీ:



జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 187 కేసులు నమోదు, రూ.51,790 జరిమానా విదిశీ చామని కడప ఎస్ పి షెల్కే నచికేత్ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ త ప్పనిసరిగా ధరించాలని,ట్రా ఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ హెచ్చరించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 187 కేసులు నమోదు చేసి, రూ. 51,790 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పితెలిపారు. కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలనిజిల్లాఎస్.పిసూచించారు.రాంగ్ రూట్ డ్రైవిం గ్ ప్రమాదకరమని ,రాంగ్ రూ ట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు.

## ఉప్పరపల్లె లో అక్రమ కట్టడాలు

### పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది?



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అక్రమ గృహ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాఖరాజు పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 262లో, సుమారు 5 సెంట్ల స్థలంలో స్థానికేతరుడు ఒకరు అక్రమంగా గృహ నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. స్థానికుల అండదండలతోనే ఈ కబ్జాలు జరుగుతున్నాయని, లేఅవుట్లోని రహదారులను సైతం తొలగించి నిర్మాణాలు చేస్తున్నారని స్థానికుడు జింక నరసింహ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేదలకు ఇళ్లు కట్టుకోవడానికి స్థలాలు దొరకడం లేదు కానీ, ధనవంతులు ఇష్టారాజ్యంగా భూములను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. దీనిపై రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై వీఆర్వో హరికృష్ణను వివరణ కోరగా.. రికార్డులను పరిశీలించి, మండల తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలను జేసీబీలతో కూల్చివేస్తామని స్పష్టం చేశారు.

## మాధవరం-1 పంచాయతీలో అర్హత లేని స్థానికేతరుల ఓట్లను తక్షణమే తొలగించాలి

### జనసేన నాయకుడు డేరంగుల శ్రీకాంత్ డిమాండ్



ప్రజాభూమి, సిద్ధవటం: మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం ఉండని స్థానికేతరుల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తక్షణమే తొలగించాలని జనసేన పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీలేఖ భర్త డేరంగుల శ్రీకాంత్ నియోజకవర్గ ఎన్నికల అధికారులను డిమాండ్ చేశారు. గురువారం రామకృష్ణాపురంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా డేరంగుల శ్రీకాంత్ మాట్లాడుతూ.. మాధవరం గ్రామంలోని 7 పోలింగ్ బూత్లలో స్థానికేతరుల ఓట్లు భారీగా ఉన్నాయని, వాటిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని కోరారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆ పార్టీ సానుభూతిపరుల ఓట్లను ఇక్కడ చేర్చారని, వీరెవరూ ప్రస్తుతం గ్రామంలో నివసించడం లేదని ఆయన ఆరోపించారు. వీరంతా ఎన్నికల రోజున మాత్రమే చుట్టం చూపుగా వచ్చి ఓట్లు వేసి వెళ్తున్నారనిమండిపడ్డారు.ఒక ప్రాంతంలోనివాసం ఉంటూ.. మరో బూత్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఓటర్లను గుర్తించి, వారు ప్రస్తుతం నివసిస్తున్న పరిధిలోని బూత్లలోనే ఓటు హక్కు కల్పించేలా ఓటర్ల జాబితాను క్రమబద్ధీకరించాలని అధికారులను కోరారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేయకపోతే వచ్చే స్థానిక ఎలక్షన్లలో పరిస్థితి తారుమారు అయ్యే ప్రమాదం వుందని సూచించారు.ఎన్నికల అధికారులు తక్షణమేస్పందించి దొంగ ఓట్లను ఏరివేసి, గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## ప్రజల కోసం ప్రతి క్షణం... సమస్యల పరిష్కారమే లక్ష్యం

### రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం-ప్రజా దర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందులను అభివృద్ధి చేయడమే నా ప్రధాన ధ్యేయమని, రైతుల ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వామని, రాష్ట్రంలో వైకాపా పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని , ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి అన్నారు. గురువారం పులివెందుల పట్టణం లోని టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం నుండి వచ్చిన ప్రజల నుండి పలు సమస్యలను సావదానంగా విని , వారిచ్చిన అర్జీలనుస్వీకరించారు. ప్రజలతో మమే కమై వారి సమస్యలను విని సంబంధిత అధికా రులతో చరవాణిలో మాట్లాడి సమస్యల పరిష్కా రానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందుల ను తెలుసుకుని,వాటి పరిష్కారం కోసం ఎల్లప్పు డూ కృషి చేస్తాను అన్నారు. పులివెందుల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా ప్రధాన ధ్యేయం అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తుంద న్నారు. రాష్ట్రంలోవైకాపా పని అయిపోయిందని, జరగబోయే ఎన్నికలలో అన్ని టిడిపి కైవశం చేసుకోవడం జరుగుతుంద న్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు 90% ట్రిప్పులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏపీఐఐసీ భూసేకరణకు ఊతం

## ఎకరాకు రూ.28 లక్షల నష్టపరిహారం.. రైతుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు




సత్యవేడు మండలంలోని ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటీపాకం గ్రామాలలో ఏపీఐఐసీ పరిశ్రమల అభివృద్ధి కోసం చేపడుతున్న భూసేకరణలో రైతులకు ఎకరాకు రూ. 28 లక్షల నష్టపరిహారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్రరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశమయ్యారు. భూసేకరణ, నష్టపరిహారం, రైతుల సంక్షేమంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు నష్టపరిహారంతో పాటు మామిడి చెట్లు, ఇతర వృక్షాలు, బోర్‌వెల్లు, షెడ్లు, గోడలు, కట్టడాలు వంటి స్థిరాస్తులకు ప్రత్యేక అంచనాల ప్రకారం అదనపు పరిహారం కూడా చెల్లిస్తామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియ కొనసాగిస్తామని పేర్కొన్నారు. భూములు ఇచ్చే రైతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించిన రైతుల పిల్లలకు శ్రీ సిటీ పరిధిలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏపీఐఐసీ ద్వారా ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంచి యువతకు ఉద్యోగాలు అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గతంలో రైతుల సహకారంతో అభివృద్ధి చెందిన శ్రీ సిటీ ప్రస్తుతం రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదిగిందని గుర్తు చేశారు. తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, గూడూరు ప్రాంతాలు శ్రీ సిటీ ఏర్పాటుతో వేగంగా అభివృద్ధి చెందాయని, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు, మౌలిక వసతులు ఏర్పడి ప్రాంత రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. రైతులు తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పత్రాలు, వెబ్‌ల్యాండ్ రికార్డులు మరియు ఇతర ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నష్టపరిహారంపై అభ్యంతరాలు ఉన్న వారు చట్టబద్ధంగా ఆర్బిట్రేషన్‌కు వెళ్లే అవకాశం ఉందని, ముందుగా పరిహారం స్వీకరించి తరువాత కూడా ఆర్బిట్రేషన్ దాఖలు చేసుకోవచ్చని వివరించారు. కోర్టు కేసులు, చట్టపరమైన ప్రక్రియలు కొనసాగుతున్నప్పటికీ ప్రాజెక్టు పనులు ముందుకు సాగుతున్నాయని, రాళ్లకుప్పం ప్రాంతానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలు పరిష్కారమైన వెంటనే అక్కడ కూడా భూసేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న రైతులు తమ సమస్యలను సానుకూలంగా విని స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు తహసీల్దార్ శివప్రసాద్, ఇరుగుళం, కొల్లడం, పెద్ద ఈటీపాకం గ్రామాల వీఆర్వోలు, భూసేకరణ అధికారులు, సుమారు 130 మంది రైతులు పాల్గొన్నారు.

# భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేయించి, దేశ అభివృద్ధికి పునాదులు వేసి, ప్రపంచీకరణకు నాంది పలికి భారతదేశానికి సాంకేతిక పితామహుడిగా, దేశంలో ఎన్నో గొప్ప ప్రాజెక్టులు నిర్మించి త్రాగునీరు, సాగునీరు ద్వారా దేశాన్ని హరిత విప్లవం వైపు నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, భారతదేశం కోసం ప్రాణాలకు అర్పించిన గొప్ప మహనీయుడని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, చిరంజీవి, మాస్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సంతకం ఫోర్జరీ.. 22ఏ భూమి విక్రయానికి భారీ మోసం బట్టబయలు

**- నిషేధిత భూమిని అమ్మేందుకు నకిలీ ప్రొసీడింగ్స్ తయారీ**
**- గంగవరం ఘటనలో దళారుల ముఠాపై పోలీసుల దర్యాప్తు**

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు




చిత్తూరు జిల్లాలో భారీ భూకుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఏకంగా జిల్లా కలెక్టర్ సంతకాన్నే ఫోర్జరీ చేసి 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి భూమిని తొలగించినట్లు నకిలీ ప్రొసీడింగ్స్ సృష్టించిన ఘటన సంచలనంగా మారింది. గంగవరం మండలంలో చోటుచేసుకున్న ఈ వ్యవహారం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల్లో కలకలం రేపుతోంది. గంగవరం ప్రాంతానికి చెందిన మంజునాథరెడ్డి పేరుపై జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వే నెంబర్ 244/1లో 1.11 సెంట్ల భూమి 22ఏ నిషేధిత జాబితాలో ఉందని తెలిసిన దళారుల ముఠా, ఆ భూమిని జాబితా నుంచి తొలగించి అమ్మేలా చేస్తామని నమ్మబలికింది. ఇందుకోసం రూ. 5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు రెవెన్యూ అధికారులను సంప్రదించిన ముఠా, పాత ప్రొసీడింగ్ కాపీని సేకరించి అందులో తేదీలు, సర్వే నెంబర్లు మార్పులు చేసి నకిలీ ఆర్డర్ కాపీని తయారు చేసింది. అనంతరం కలెక్టర్ నకిలీ సంతకంతో ఉన్న ఆ ప్రొసీడింగ్ ఆధారంగా నిషేధిత భూమిని రిజిస్ట్రేషన్ చేయించేందుకు పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లింది. అయితే సమర్పించిన ప్రొసీడింగ్ కాపీలో పూర్తి తేదీ లేకుండా కేవలం 2024 సంవత్సరం మాత్రమే ఉండటంతో సబ్ రిజిస్ట్రార్‌కు అనుమానం వచ్చింది. దీంతో ఆ పత్రాలను జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపి పరిశీలించాలని కోరారు. అక్కడి నుంచి కలెక్టరేట్‌కు పంపించగా అసలు విషయం బయటపడింది. పత్రాలు పూర్తిగా నకిలీవని గుర్తించిన కలెక్టరేట్ అధికారులు వెంటనే కలెక్టర్‌కు సమాచారం అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.

# అక్కంపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఆటో -- పలువురికి తీవ్ర గాయాలు.**

ప్రజా భూమి ప్రతినిధి తడ



తిరుపతి జిల్లా తడ మండలం అక్కంపేట బస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. వేగంగా వెళ్తున్న ఒక ఆటో అదుపుతప్పి రోడ్డుపక్కన నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక గ్రామస్తులు అప్రమత్తమై క్షతగాత్రులను రక్షించేందుకు ముందుకొచ్చారు. వెంటనే అత్యవసర సిబ్బందికి సమాచారం అందించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనకు ఆటో అధిక వేగమే కారణమై ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మాజీ ఎంపీపీ ఆడి వరాలమ్మ దశదిన కర్మకు హాజరైన తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం మాజీ ఎంపీపీ, స్వర్గీయ ఆడి రామకృష్ణారెడ్డి ధర్మపత్ని ఆడి వరాలమ్మ దశదిన కర్మ కార్యక్రమం గురువారం చుట్టుగుంట రామాపురంలోని వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై ఆడి వరాలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు సద్గతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రముఖులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడి వరాలమ్మకు శ్రద్ధాంజలి ఘటించారు.

# కాపు గున్నేరు దళితవాడలో గడ్డి వామి దగ్ధం

## సుమారు 350 కట్టల గడ్డి మోపులు బూడిద

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి రూరల్..



మండలంలోని కాపు గున్నేరు దళితవాడలో గురువారం గడ్డి వామి అగ్నికి ఆహుతైంది. బాధితుడు బావులూరు అంకయ్య తెలిపిన వివరాల ప్రకారం, వామిలో సుమారు 350 కట్టలకు పైగా గడ్డి మోపులు ఉన్నాయి. మంటలు అంటుకోవడంతో అవన్నీ పూర్తిగా దగ్ధమయాయని, రూ: 50,000 వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# రైలు ప్రయాణికులే టార్గెట్ - అంతర్రాష్ట్ర ముఠా పట్టివేత

**చెన్నై--సూళ్లూరుపేట లోకల్ రైల్లో ప్రయాణికులను బెదిరించిన ముగ్గురు అరెస్ట్.**

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట



చెన్నై నుండి సూళ్లూరుపేట వరకు నడిచే లోకల్ రైళ్లలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర నేర ముఠాను సూళ్లూరుపేట జీఆర్పి, ఆర్పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా ఛేదించారు. రైలులో ఒంటరిగా ప్రయాణించే వారిని భయభ్రాంతులకు గురిచేసి సెల్‌ఫోన్లు, నగదు లాక్కుంటున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి దోపిడీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాకు చెందిన ఇదయరాజా (27), వై సూర్య (28), టి విజయ్ (27) అనే ముగ్గురు వ్యక్తులు చెన్నై--సూళ్లూరుపేట లోకల్ రైళ్లలో తరచుగా ప్రయాణిస్తూ ప్రయాణికులను బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్నారు. రాత్రి సమయాల్లో తక్కువ రద్దీ ఉన్న బోగీల్లోకి ఎక్కి ప్రయాణికులను భయపెట్టి వారి వద్ద ఉన్న ఖరీదైన సెల్‌ఫోన్లు, నగదు లాక్కొని పరారవుతున్నట్లు సమాచారం అందింది. ఇటీవల ప్రయాణికుల నుంచి వరుస ఫిర్యాదులు రావడంతో నెల్లూరు డీఎస్ఆర్పీ మురళీధర్, నెల్లూరు జీఆర్పి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. వారి ఆదేశాల మేరకు నెల్లూరు జీఆర్పి ఆర్పిఎస్ఐ హరిచందన ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చెన్నై--సూళ్లూరుపేట రైలుమార్గంలో నిఘా ముమ్మరం చేశారు. ఈ ఆపరేషన్‌లో సూళ్లూరుపేట జీఆర్పి సిబ్బంది కే. శ్రీనివాసరావు, శివయ్య, శ్రావణ్, మహిళా కానిస్టేబుల్ రెడ్డమ్మతో పాటు సూళ్లూరుపేట ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా దోపిడీ ఘటనల్లో వారి ప్రమేయం వెలుగులోకి వచ్చింది. నిందితుల వద్ద నుంచి పలు సెల్‌ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని రైల్వే కోర్టులో హాజరుపరచగా గౌరవ న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దర్యాప్తులో సంచలన విషయాలు బయటపడ్డాయి. నిందితులపై గతంలో తిరుపతి, రేణిగుంట, పొన్నేరి ప్రాంతాల్లో పలు దొంగతన కేసులతో పాటు హత్య కేసు కూడా నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రైల్వే ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని వ్యవస్థీకృతంగా దోపిడీలు చేస్తున్న ఈ ముఠాపై మరిన్ని కేసులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే పోలీసులు ప్రయాణికులకు పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, విలువైన వస్తువులను బహిరంగంగా ప్రదర్శించవద్దని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే జీఆర్పి లేదా ఆర్పిఎఫ్ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

# ఘనంగా శాంతారామ్ రావు జె. పవార్ వర్ధంతి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మున్సిపల్ , శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ స్వర్గీయ శాంతా రామ్ రావు జె. పవార్ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ది స్కూల్ ఆవరణలో వున్న ఆయన కాంస్య విగ్రహం వద్ద కుటుంబ సభ్యులు, వారి సంస్థల్లో పనిచేసే సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజకీయంగా, వ్యాపార పరంగా ప్రత్యేకమైన శైలి కలిగిన వ్యక్తి అని అన్నారు. సౌమ్యుడిగా, పట్టణ అభివృద్ధి లోనూ, ఆలయ అభివృద్ధి లోను తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని అని అన్నారు. ఇప్పుడు కుటుంబ సభ్యులు కూడా ఆయన చూపిన మార్గం లోనే పయనిస్తూ ఎన్నో సంస్థలు ఏర్పాటు చేసి, ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తె అర్చన ఎస్.పవార్, పి వి ఆర్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి.పవార్, డైరెక్టర్ల ముకుంద రావు జె.పవార్, పరమేశ్వర రావు వి. పవార్, జనార్దన్ రావు జె.పవార్ మరియు రైతు సేవా సమితి నాయకుడు మోహన్ రావు, పదోల్కర్ మహేశ్వర రావు, సిద్ధార్థ్ జె.పవార్, హెచ్.బాబు, నారాయణ, ప్రసన్న , ది స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట మండలం గాజులమండ్యం ఇండస్ట్రియల్ పార్క్‌లో హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ నూతన తయారీ కేంద్రం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



పరమపూజ్య శ్రీమద్ విద్యాధీశ తీర్థ స్వామీజీ దివ్య సాన్నిధ్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి చిరంజీవ్ చౌదరి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు టీవీ మోహన్ దాస్ పై, ప్రకాష్ పై, వినాయక్ పై కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ. 85 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో నిర్మించిన ఈ పరిశ్రమ ద్వారా సుమారు వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రోజుకు 10 వేల లీటర్ల పాల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్... దక్షిణ భారతదేశంలో హ్యాంగ్యో సంస్థకు కీలక తయారీ కేంద్రంగా నిలవనుంది. 1997లో ప్రారంభమైన హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో ప్రముఖ బ్రాండ్‌గా ఎదిగింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళ, గోవా రాష్ట్రాల్లో సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది.

# తిరుపతిలో ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి "శాప్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ లీగ్స్ -- 2026"

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి "శాప్ అథ్లెటిక్స్ స్పోర్ట్స్ లీగ్స్ -- 2026" పోటీలు గురువారం ఉదయం ఎస్.వి. యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్-16, అండర్-20 బాలురు, బాలికల విభాగాల్లో వివిధ అథ్లెటిక్స్ ఈవెంట్లలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 60 మంది క్రీడాకారులు, శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల తేదీలు, వేదిక వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. అండర్-20 విభాగంలో జి. సాయి అభినవ్ రెడ్డి (100 మీటర్లు), పి. మనస్ కుమార్ (400 మీటర్లు), ఎల్. లాధ్రే హుస్సేన్ (800 మీటర్లు), బి. రేతీష్ (లాంగ్ జంప్), సి. మల్లికార్జున (హై జంప్), డి. ప్రవీణ్ కుమార్ (జావెలిన్ త్రో) ప్రతిభ కనబరిచారు. బాలికల విభాగంలో జె. భువనేశ్వరి, ఎం. చందు శ్రీ, ఈ. షణ్ముఖ ప్రియ, బి. భావన ఎంపికయ్యారు. అండర్-16 విభాగంలో కె. మహేంద్ర, ఎన్. ప్రణీత్, శ్రీకుమార్, పి. నేహాల్ వెంకట్, బి. శర్మి, డి. సోనాక్షి, ఎన్.వి. స్నేహ స్నిగ్ధ తదితరులు ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్. శశిధర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఇటువంటి పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదపడతాయని పేర్కొన్నారు.



# కరకంబాడి అమరా ఆసుపత్రిలో ఉచిత ఆర్థోపెడిక్ డిజిటల్ సెకండ్ ఒపీనియన్ సేవలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




మే 20 నుంచి నవంబర్ 19 వరకు అమర హాస్పిటల్ ప్రత్యేక సేవలు అందిస్తోంది. రేణిగుంట మండలం కరకంబాడిలోని అమరా ఆసుపత్రిలో ఆధునిక వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఉచితంగా "ఆర్థోపెడిక్ డిజిటల్ సెకండ్ ఒపీనియన్ సర్వీస్"ను గురువారం ప్రారంభించారు. ఈ సేవలు మే 20, 2026 నుంచి నవంబర్ 19, 2026 వరకు ఆరు నెలలపాటు అందుబాటులో ఉండనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, రోగులు తమ వైద్య నివేదికలు, స్కానింగ్‌లు, పరీక్షల వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా అప్లోడ్ చేసి నిపుణుల అభిప్రాయాన్ని సులభంగా పొందే విధంగా ఈ సేవలను రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా శస్త్రచికిత్స అవసరమా లేదా, ప్రస్తుతం కొనసాగుతున్న చికిత్స సరైనదేనా, ప్రత్యామ్నాయ వైద్య విధానాలు ఉన్నాయా వంటి అంశాలపై నిపుణుల సలహాలు అందిస్తామని తెలియజేశారు. అనవసర వైద్య పరీక్షలు, అధిక చికిత్స ఖర్చులను తగ్గించుకోవడంలో ఈ డిజిటల్ సెకండ్ ఒపీనియన్ సేవలు రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. రోగులు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వివరాలను అప్లోడ్ చేయగానే వైద్య నిపుణులు కేసును పరిశీలించి తగిన సూచనలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కుమార్ రెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ ముని కృష్ణయ్య, వేణుగోపాల్, పీఆర్ఓ మునినాదం, హేమంత్ ,హాస్పటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# హీట్‌వేవ్ హెచ్చరిక.. అప్రమత్తంగా ఉండాలి

**వేసవిలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి: సీఐ మురళి నాయుడు.**

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు



సత్యవేడు నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఎండల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సత్యవేడు సీఐ మురళి నాయుడు సూచించారు. వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా కొన్ని సూచనలు పాటించి హీట్‌వేవ్ ప్రభావం నుంచి రక్షించుకోవాలని కోరారు. మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బజార్లు, రహదారులపై తిరగడం తగ్గించాలని తెలిపారు. రోజుకు తగినంత ద్రవపదార్థాలు తీసుకోవాలని, ఓఆర్ఎస్, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటి పానీయాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేత రంగు, వదులుగా ఉండే పత్తి దుస్తులు ధరించాలని, నలుపు వంటి ముదురు రంగు దుస్తులు ధరించకుండా ఉండాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు తరచూ మంచినీరు, ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చిన్నపిల్లలను బయటకు తీసుకెళ్లరాదని సూచించారు. ప్రజా ఆరోగ్య రక్షణలో భాగంగాచల్లని షెల్టర్లు ఏర్పాటు చేయడం, మధ్యాహ్న సమయంలో పనివేళలు తగ్గించడం, ప్రజలకు తాగునీరు మరియు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచడం అవసరమని, స్వచ్ఛంద సేవా సంస్థలు చలివేంద్రాలు, తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సీఐ మురళి నాయుడు విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- శిల్పకళ, భక్తి, సంప్రదాయాల సమ్మేళనంగా దివ్యక్షేత్రం
- ఒకే ప్రాంగణంలో మూడు దివ్య రూపాల్లో శ్రీమహావిష్ణువు దర్శనం
- రుణ విమోచనం ప్రసాదించే మహిమాన్విత క్షేత్రం శ్రీ గోవిందరాజస్వామి ఆలయం





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి లోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మే 23 నుండి 31వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు మే 22న శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుండి 8 గంటల మధ్య ఈ కార్యక్రమం వైభవంగా జరగనుంది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, సహస్రనామార్చన సేవలు నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం సేనాధిపతి ఉత్సవం, గంగుంద్ర మండపంలో ఆస్థానం, యాగ శాలలో శాస్త్రోక్త అంకురార్పణ కార్యక్రమాలు జరుగుతాయి.

ఆలయ ప్రాశస్త్యం

కలియుగ వైకుంఠమైన తిరుపతిలో వెలసిన శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం భక్తి, చరిత్ర, శిల్పకళ, ఆగమ సంప్రదాయాల సమ్మేళనంగా యుగయుగాలుగా భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తోంది. ఈ దివ్యక్షేత్రాన్ని దర్శించుకున్న భక్తులకు రుణ విమోచనం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక ఆనందం కలుగుతాయని స్థల పురాణం పేర్కొంటోంది. స్వామివారి దివ్య మంగళ విగ్రహం భక్తుల హృదయాలలో విశ్వాసాన్ని నింపుతూ, జీవన సాఫల్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది.

స్థల పురాణ వైభవం

పురాణాల ప్రకారం, శ్రీ మహావిష్ణువు భూలోకంలో శ్రీనివాసుడిగా అవతరించి తిరుమలలో నివసించే సమయంలో వివాహ మహోత్సవం నిమిత్తం కుబేరుని వద్ద నుండి ధనం అప్పుగా తీసుకున్నారని విశ్వసిస్తారు. ఆ ధనాన్ని కొలిచే బాధ్యతను శ్రీనివాసుడి అన్నయ్య అయిన శ్రీ గోవిందరాజ స్వామివారికి అప్పగించారని స్థల పురాణం తెలియజేస్తోంది. ధనాన్ని కొలుస్తూ అలసిన స్వామివారు ఆదిశేషునిపై శయనించిన దివ్య రూపమే నేటి శ్రీ గోవిందరాజ స్వామివారి దర్శనమని భక్తుల విశ్వాసం.

గర్భాలయంలో దివ్య దర్శనం

ఆదిశేషునిపై శయనిస్తున్న స్వామివారు గర్భాలయంలో దివ్య కాంతులతో దర్శనమిస్తూ భక్తుల హృదయాలకు ప్రశాంతతను ప్రసాదిస్తున్నారు. స్వామివారి నాభి నుండి బ్రహ్మదేవుడు ఉద్భవించినట్లు, పాదాల వద్ద శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, మోక్షం కోసం తపస్సు చేస్తున్న మధు--కైటభ రాక్షసులు కొలువై ఉన్న దృశ్యం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతోంది.

దర్శనం -- నిత్య సేవలు

ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో స్వామివారి సేవలు ప్రారంభమవుతాయి. ఉదయం 5.30 గంటలకు విశ్వరూప దర్శనం, 6.30 గంటలకు తోమాల సేవ, 7.30 గంటలకు అర్చన, 8 గంటలకు అర్చనానంతర దర్శనం నిర్వహిస్తారు. రాత్రి 8.30 గంటలకు ఏకాంత సేవతో నిత్య కార్యక్రమాలు ముగుస్తాయి. ఈ సేవల్లో పాల్గొనే భక్తులు అపార ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు.

భక్తులకు ఉచిత అన్నప్రసాదాలు

శ్రీ గోవిందరాజ స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చక్కెర పొంగలి, అన్నం, సాంబారు, రసం, కర్రీ, చట్నీ, మజ్జిగతో రుచికరమైన భోజనం వడ్డిస్తున్నారు.

అదేవిధంగా, ఆలయం సమీపంలోని పాత మ్యూజియంలో ప్రతిరోజూ ఉచిత అన్నప్రసాదాలను అందిస్తున్నారు.

2026 ఫిబ్రవరి నెల నుండి సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సాంబారు అన్నం, పెరుగు అన్నం కూడా పంపిణీ చేస్తున్నారు.

రాజగోపుర శిల్ప వైభవం

ఆలయంలోకి ప్రవేశించగానే దర్శనమిచ్చే ఏడు అంతస్తుల మహారాజగోపురం విజయనగర శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. స్థానిక పాలకుడు మట్ల అనంతరాజు నిర్మించిన ఈ గోపురం ద్రావిడ, విజయనగర నిర్మాణ శైలుల సమ్మేళనంగా శతాబ్దాలుగా భక్తులను ఆకట్టుకుంటోంది. మూడు అంతస్తులతో నిర్మించిన పడి కావిలి గోపురం, మహాద్వార గోపురం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా, విమాన గోపురం బంగారు తాపడంతో దివ్య కాంతులను విరజిమ్ముతోంది.

బంగారు తాపడం -- మహాసంప్రోక్షణ

ఆలయంలో 70 సంవత్సరాల క్రితం ప్రతిష్టించిన పాత ధ్వజస్తంభం స్థానంలో 2018 ఏప్రిల్ 7న నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. అనంతరం 2018 ఏప్రిల్ 12న వైఖానస ఆగమోక్తంగా మహాసంప్రోక్షణ నిర్వహించారు. ఆలయ విమాన గోపురానికి 100 కిలోల బంగారంతో తాపడం పనులను 2021 సెప్టెంబర్ 14న ప్రారంభించి, 2023 మే 25న బంగారు తాపడం విమాన గోపుర మహాసంప్రోక్షణను అత్యంత వైభవంగా నిర్వహించారు.

క్షేత్ర వైభవం

ఈ మహాక్షేత్రంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్థానక రూపంలో, శ్రీ పార్థసారథి స్వామివారు ఆసీన రూపంలో, శ్రీ గోవిందరాజ స్వామివారు శయన రూపంలో దర్శనమిస్తారు. ఒకే ప్రాంగణంలో నిల్చున్న, కూర్చున్న, శయనించిన విష్ణుమూర్తుల సన్నిధులు దర్శనమివ్వడం ప్రపంచంలోనే అరుదైన విశేషంగా భావించబడుతోంది.

ఉప ఆలయాలు -- ఆధ్యాత్మిక సంపద

ఆలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీ పుండరీకవల్లి అమ్మవారు, సుదర్శన చక్రత్తాళ్వార్ సన్నిధి, భగవద్రామానుజాచార్యులు, తిరుమలనంబి, అనంతాళ్వారుల సన్నిధులు భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయి. వైష్ణవ సంప్రదాయానికి ప్రతీకలుగా ఈ దివ్య సన్నిధులు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

మండపాల శిల్ప సౌందర్యం

ధ్వజారోహణ మండపం, మహామండపం, అర్ధమంటపం, అంతరాలయ మండపం, గర్భాలయ మండపం, బుగ్గ మండపాలు, రాములవారి మండపం, వాహన మండపం, ఉత్సవ మండపాలు అద్భుత శిల్ప సంపదతో భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

ఉత్సవాల వైభవం

భగవద్రామానుజాచార్యుల ఆదేశాల మేరకు తిరుమల తరహాలో శ్రీ గోవిందరాజ స్వామి వారికి నిత్య, వార, పక్ష, మాస, సంవత్సరోత్సవాలను టీటీడీ అత్యంత వైభవంగా నిర్వహిస్తోంది. వైశాఖ మాసంలో బ్రహ్మోత్సవాలు, మాఘమాసంలో తెప్పోత్సవాలు, చైత్రమాసంలో వసంతోత్సవాలు, అశ్వయుజమాసంలో పవిత్రోత్సవాలు, జ్యేష్ఠాభిషేకం, పుష్పయాగం, పొన్నకాల్వ ఉత్సవం విశేషంగా జరుగుతాయి. ప్రతి పౌర్ణమికి గరుడసేవ, మూలమూర్తికి పూలంగి సేవ భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతున్నాయి.

ప్రసాదాల మాధుర్యం

ప్రతిరోజూ భక్తులకు పొంగలి, పులిహోర, పెరుగన్నం, దోసెలను నైవేద్య ప్రసాదాలుగా అందిస్తున్నారు. ప్రత్యేక పర్వదినాల్లో చక్కెర పొంగలి, సీరా, క్షీరాన్నం, బెల్లం దోశ, అప్పం, లడ్డూ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. జీయర్ వ్యవస్థ వైభవం. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంతో పాటు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయ కైంకర్యాలను పర్యవేక్షించేందుకు ఉత్తర మాడ వీధిలో పెద్ద జీయర్ మఠం, సన్నిధి వీధిలో చిన్న జీయర్ మఠాన్ని భగవద్రామానుజాచార్యులు ఏర్పాటు చేశారు.

పుష్కరిణి ఆధ్యాత్మిక కాంతి

ఆలయానికి ఎదురుగా సుమారు 2.5 ఎకరాల విస్తీర్ణంలో వెలసిన స్వామివారి పుష్కరిణి ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్ముతోంది. ప్రతిరోజూ టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించే భక్తి, ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు భక్తులను ఆహ్లాదపరుస్తున్నాయి. ప్రతి ఏడాది నిర్వహించే ఏడు రోజుల తెప్పోత్సవాలు వేలాది మంది భక్తులను ఆకర్షిస్తుంటాయి. పుష్కరిణిలో అలంకరించిన తెప్పపై స్వామివారి విహారం దర్శించుకోవడం భక్తులకు అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తోంది. రామాయణం, మహాభారతం, భాగవత ఘట్టాలతో, శిల్పకళా సంపదతో, వైష్ణవ సంప్రదాయ మహిమతో వెలసిన ఈ మహాక్షేత్రం తిరుపతి ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెబుతోంది.

## ఎమ్మెల్యేకు సుధీర్ రెడ్డి కీ ముందస్తు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి టీడీపీ నేతలు వినూత్న రీతిలో ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొట్టంబేడు మండల తంగేళ్లపాలెం సింగిల్ విండో సహకార బ్యాంక్ చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, టీడీపీ తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి అలియాస్ బాలసుబ్రమణ్యం గురువారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకేలు, పూలదండలకు బదులుగా నోట్ బుక్స్ అందించి ఎమ్మెల్యేకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ బుక్స్ ఇవ్వడం ద్వారా అర్థవంతమైన సందేశాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేతలు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సైతం వారి ఆలోచనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదమరిలో సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా యాదమరి మండలంలో మే 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ హెలిప్యాడ్ ప్రాంతం, సభా ప్రాంగణం, హెల్త్ కేర్ యూనిట్, ప్రజల పార్కింగ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. హెలిప్యాడ్ వద్ద భద్రత, అగ్నిమాపక చర్యలు, బారికేడింగ్, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలు, పార్కింగ్ నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న సంజీవని ప్రాజెక్టు హెల్త్ కేర్ సెంటర్‌తో పాటు సభా ప్రాంగణాన్ని ప్రత్యేక భద్రతా ప్రాంతాలుగా గుర్తించి సమగ్ర పరిశీలన నిర్వహించారు. ఫైర్ సర్వీసులు, ఆరోగ్య శాఖ, ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, డ్రోన్ మానిటరింగ్ తదితర విభాగాలతో సమన్వయంగా భద్రతా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ డా. తరుణ్ పహ్వా, అడిషనల్ ఎస్పీ దేవదాస్, చిత్తూరు ఎస్డీపీఓ వెంకటనారాయణ, ఫైర్ అధికారులు, ఎమ్మార్వో, యాదమరి ఎస్ఐ ఈశ్వరయ్య, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.




## ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ కేంద్రం పనుల పరిశీలన



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

జూలై నాటికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, నెయ్యి తయారీ కేంద్రం పనులు పూర్తి చేయాలి . టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ తిరుపతిలోని టిటిడి ఎస్వీ గోశాలలో నిర్మాణంలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులను టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ఈవో ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు పెండింగ్ పనులను సమీక్షించామని తెలిపారు. నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనులను మరియు చివరి దశలో ఉన్న నెయ్యి తయారీ కేంద్రం పెండింగ్ పనులు జూలై నెలాఖరు నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీ గోశాలలో రోజుకు సుమారు 2 వేల లీటర్ల పాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్వీ గోశాల నుండి సేకరించే పాలను వినియోగించి స్వామివారి కైంకర్యాలు, సేవల కోసం పాలు, పెరుగు, నెయ్యి తదితర ఉత్పత్తులను టిటిడి స్వయంగా తయారు చేసేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా, నెయ్యి తయారీ ప్లాంట్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తయ్యాయని, వెంటనే ట్రయల్ రన్ నిర్వహించి మిగిలిన పనులను పూర్తి చేయాలని సూచించారు. పాలు ఇచ్చే దేశీయ ఆవులను మరింతగా సమీకరించేందుకు చర్యలు చేపట్టాలని, టిటిడి తరఫున చేపట్టాల్సిన నీరు, విద్యుత్, ఫ్యాన్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లైటింగ్, సైన్ బోర్డులు తదితర మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా మజ్జిగ, వెన్న తయారీ అనంతరం వెన్న నుండి నెయ్యి ఉత్పత్తి చేసే ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్వామివారి ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు వినియోగించే నెయ్యిని ఎస్వీ గోశాల నుండే సరఫరా చేసేలా పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ ద్వారా రోజుకు 2 వేల లీటర్ల పాల నుండి సుమారు 80 కిలోల నెయ్యి తయారు చేసే అవకాశం ఉందని, దశలవారీగా యూనిట్ సామర్థ్యాన్ని 10 వేల లీటర్ల వరకు పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జేఈవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, ఈఈ శ్రీ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు దిశానిర్దేశంలో ప్రగతి పథంలో తుడా

## -- రాష్ట్రంలో నంబర్ వన్ లక్ష్యంగా ముందుకు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తుడా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తెలిపారు. ఏడాది పాలనపై నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ చెప్పిన పనిని చేసి చూపించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. విజయవంతమైన ఏడాది పాలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక శుభాభినందనలు తెలియజేస్తూ, తుడా పూర్వ ఛైర్మన్‌ల సేవలను గుర్తు చేసుకుని వారికి ధన్యవాదాలు తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో పారదర్శక పాలనతో తుడా ఎన్నో మైలురాళ్లు అధిగమించిందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి భూ బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు పేద లబ్ధిదారులపై ఎలాంటి భారం పడకుండా సుమారు రూ.17.50 కోట్ల రిజిస్ట్రేషన్ ఫీజును ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేసిందన్నారు. ఈ-డిప్ లాటరీ విధానం ద్వారా అత్యంత పారదర్శకంగా 1,711 మంది లబ్ధిదారులకు భూ కేటాయింపులు చేసి, ఉచిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశామని వెల్లడించారు. తుడా ఏర్పడి 81 సంవత్సరాలు అవుతున్నా, ఈ ఒక్క ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 400 ఎకరాల ల్యాండ్ పూలింగ్ చేసి సంస్థకు రూ.400 నుంచి రూ.500 కోట్ల వరకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టామని తెలిపారు. తిరుపతి పరిసర ప్రాంతాల జీవనాడి అయిన స్వర్ణముఖి నదిని కాపాడేందుకు "ఆపరేషన్ స్వర్ణ" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని చెప్పారు. నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఆక్రమణలను అడ్డుకుంటూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తుడా పరిధిలోని 9 నియోజకవర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని, మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా తుడా పరిధిలోకి రావాలని ఆశిస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని, ఉప్పరపల్లి పరిధిలో రహదారి విస్తరణ, ఆధునిక డ్రైనేజీ నిర్మాణ పనులను వేగంగా చేపట్టామని తెలిపారు. తెలుగు గంగ పైప్‌లైన్ తరలింపు పనులను కూడా సమన్వయం చేస్తూ రహదారుల నిర్మాణాన్ని సుగమం చేస్తున్నామని వెల్లడించారు. ఏడాది కాలంలో 3 బోర్డు సమావేశాలు, అభివృద్ధిపై 30 ప్రత్యేక సమావేశాలు, కలెక్టరేట్‌లో 12 సమీక్షా సమావేశాలు నిర్వహించామని తెలిపారు. అవిలాల చెరువు సుందరీకరణ పనులను వేగవంతం చేసి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజల విశ్వాసంతో 1,500 ఎకరాలకు అప్రూవల్స్ మంజూరు చేశామని, మంచి హోటళ్ల అభివృద్ధికి కూడా అనుమతులు ఇచ్చామని తెలిపారు. తిరుపతి గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి రిసార్టులు, కన్వెన్షన్ సెంటర్ల ఏర్పాటుకు అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లు, గ్రాజువీ సర్టిఫికేషన్ ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఈ ఏడాది కేవలం ఆరంభం మాత్రమేనని, తుడా పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. తుడా అభివృద్ధి నమూనాపై ఢిల్లీలో ప్రత్యేక ప్రెజెంటేషన్ ఇచ్చామని, జపాన్, సౌత్ కొరియా, యూకే దేశాల పర్యటనల్లో కూడా ప్రశంసలు లభించాయని చెప్పారు. నిరంతరం సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మీడియాతో ఆత్మీయ సమావేశం.. విలేకరులకు ప్రత్యేక విందు ఇచ్చిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తుడా చైర్మన్‌గా విజయవంతంగా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి నగరంలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో ప్రత్యేకంగా సమావేశమై వారి గౌరవార్థం ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, గత 365 రోజులుగా తుడా సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తుడా పరిధిలో జరిగిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రతి పాత్రికేయ మిత్రునికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తుడాను రాష్ట్రంలోనే అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దే ప్రయాణంలో మీడియా తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు. తుడా కార్యకలాపాలలో పారదర్శకతను పెంచడానికి విలేకరుల స్పందన ఎంతో ముఖ్యమని, భవిష్యత్తులోనూ ఇదే విధమైన ఆత్మీయ బంధం, సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రెస్ మీట్ అనంతరం డా. డాలర్స్ దివాకర్ రెడ్డి విలేకరులందరినీ వ్యక్తిగతంగా కలిసి కుశలప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరికీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. అధికారిక అంశాలతో ప్రారంభమైన సమావేశం, అనంతరం విలేకరులతో స్నేహపూర్వక అనధికారిక ముచ్చట్లతో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల బ్యూరో చీఫ్‌లు, రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు, వీడియో జర్నలిస్టులు మరియు తుడా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మండుటెండల్లో కమ్మవారిపాలెంకు కరెంటు కష్టాలు

### ఐ వోల్టేజ్‌తో అస్తవ్యస్తం.. కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి




ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం పంచాయతీ పరిధిలో గల కమ్మవారి పాలెం గ్రామంలో తీవ్ర విద్యుత్ సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మండుటెండలు భగ్గుమంటున్న ఈ సమయంలో గ్రామంలో తరచూ కరెంటు కోతలు ఏర్పడుతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. గ్రామంలో సుమారు 82 ఇళ్లకు ఒకే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో విద్యుత్ సరఫరా సక్రమంగా అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఐ వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండటంతో ఫ్యాన్లు తిరగక, విద్యుత్ పరికరాలు పనిచేయక ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. తక్కువ సామర్థ్యంతో ఉన్న ట్రాన్స్ఫార్మర్ తరచూ వేడెక్కి ఆగిపోతుండటంతో ఎప్పుడు కాలిపోతుందోనన్న భయాందోళన గ్రామస్తుల్లో నెలకొంది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవి కాలంలో తాగునీటి మోటార్లు కూడా సరిగా పనిచేయక ఇబ్బందులు మరింత పెరిగాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కమ్మవారిపాలెం గ్రామానికి కొత్త ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి వెంటనే ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## త్రాగునీరు దుర్వినియోగం నియంత్రించండి

### పబ్లిక్ కుళాయిలను కొనసాగించండి.. మిద్దెల హరి



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధి లోని త్రాగునీరు కుళాయిలు , పబ్లిక్ కుళాయిలు దుర్వినియోగం అయితే తొలగిస్తే అభ్యంతరం రాదని కాని సాధారణ ప్రజలు ఉపయోగించే పబ్లిక్ కుళాయిలను మూసివేస్తున్నామని పత్రికా ముఖముగా తెలియజేయడం కమిషనర్ ఏకపక్ష నిర్ణయంగా ఉన్నదని మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి పత్రిక ప్రకటనపై స్పందిస్తూ 1965 పురపాలక సంగం చట్ట ప్రకారం అనధికార త్రాగు నీరు కుళాయిలను తొలగించే అధికారం అధికారులకు ఉంటుంది. కానీ కౌన్సిల్ తీర్మానం చేసి ఏర్పాటు చేసిన పబ్లిక్ కుళాయిలను తొలగించడానికి సిడిఎంఏ అనుమతి తీసుకోవాలని, శ్రీకాళహస్తి పురపాలక సంఘం వద్ద వ్యక్తిగత కుళాయిలను రద్దు చేయమని వందల సంఖ్యలో దరఖాస్తులు విన్నతులు ఉన్నాయని గత పాలకవర్గంలో 2016 -2019లో 600 వ్యక్తిగత కుళాయిలు అసైన్మెంట్ రద్దుకు కౌన్సిల్ తీర్మానం చేసి జణహీూ కి పంపిన అనుమతి రాలేదని అటువంటి వారి బకాయిలు లక్షల్లో పేరుకుపోయాయని ప్రస్తుతం కొనసాగుతున్నదని పబ్లిక్ కుళాయిలు కొనసాగింపునకు కమిషనర్ తన నిర్ణయాన్ని పున: సమీపించుకోవాలని పత్రికాముఖంగా కోరుతున్నాను లేనిపక్షంలో బాధిత ప్రజలతో పురపాలక సంఘం ముట్టడి కార్యక్రమం చేస్తాను. స్పందన రాకపోతే హైకోర్టును ఆశ్రయిస్తానని మిద్దెల హరి తెలిపారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శుక్రవారం 22 మే 2026

# ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరు స్మగ్లర్లకు జైలు శిక్ష

## గుడ్ ట్రయల్ మానిటరింగ్‌తో నేరం రుజువు చేసిన తిరుపతి జిల్లా పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా యర్రావారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎర్రచందనం అక్రమరవాణా కేసులో ఇద్దరు స్మగ్లర్లకు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. నిందితులకు రూ.20 వేల జరిమానా కూడా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. 2014లో శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్‌లో అక్రమంగా ప్రవేశించి ఎర్రచందనం చెట్లను నరికి రవాణాచేస్తున్న ఇద్దరు నిందితులను అప్పటి యర్రావారిపాలెం ఎస్ఐ ఎస్. రహీముల్లా, సిబ్బంది అరెస్టు చేసికేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి ఏ. నరసింహమూర్తి ఇద్దరు నిందితులకు శిక్ష ఖరారు చేశారు.

శిక్ష పడిన నిందితులు: ఎస్. చలపతి (57), బోడెవండ్లపల్లి, యర్రావారిపాలెం మండలం బి. సుబ్రహ్మణ్యం (33), ఓఎస్ గొల్లపల్లి గ్రామం, యల్లమంద, యర్రావారిపాలెం మండలం

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పర్యవేక్షణలో అమలు చేస్తున్న "గుడ్ ట్రయల్ మానిటరింగ్" వ్యవస్థ ద్వారా కేసును పటిష్టంగా నడిపించడంతో నేరం రుజువై ఈ తీర్పు వెలువడింది. నిందితులు కోర్టుకు గైర్హాజరు కావడంతో నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయగా, అనంతరం వారు కోర్టులో లొంగిపోయారు. రిమాండ్ అనంతరం గురువారం కోర్టులో హాజరుపరచగా శిక్ష ఖరారైంది. ఈ సందర్భంగా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ, ఈ తీర్పు చట్టాన్ని ఉల్లంఘించే వారికి గుణపాఠమని అన్నారు. జిల్లాలో అటవీ సంపదను రక్షించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని, ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం నిరంతరం కొనసాగుతుందని హెచ్చరించారు.. ఈ కేసు దర్యాప్తు, పర్యవేక్షణ, కోర్టు లైజనింగ్‌లో కృషి చేసిన చంద్రగిరి డీఎస్పీ బేతపూడి ప్రసాద్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. అమరనారాయణ, అప్పటి ఎస్ఐ రహీముల్లా, భాకరాపేట సీఐ టి.వి. సత్యనారాయణ, ఎస్ఐ బి.వి. లోకేష్, హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు కానిస్టేబుల్ కె. శివలను ఎస్పీ అభినందించారు. అక్రమ రవాణాపై పోరాటాన్ని జిల్లా పోలీసులు మరింత కట్టుదిట్టంగా కొనసాగిస్తారని తెలిపారు.

# చీమలపాడు గ్రామం ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు



ప్రజాభూమి, ప్రతినిధి వాకాడు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామాల్లోని భూ సమస్యలు, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చడం కోసం "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు పర్యటనలు" అనే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తిరుపతి వారి ఆదేశాల మేరకు గురువారం వాకాడు మండలం చీమలపాడు గ్రామములో మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సభకు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరవడం జరిగినది.తహసిల్దార్ వాకాడు,రీసెర్వే డిప్యూటీ తహసీల్దార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్,మండల సర్వేయర్, ఏపీ ఆర్, గ్రామ రెవెన్యూ అధికారి తిరుమూరు మరియు గ్రామ సర్వే గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సమస్యల శాశ్వత పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

# చెట్టుకు ఉరివేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కలకలం



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండల పరిధిలోని వెస్ట్ వరత్తురు గ్రామంలోని కొత్తకండ్రిగ కాలువ వద్ద విషాద ఘటన చోటుచేసుకుంది. సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు తువ్వాలతో ఉరివేసుకుని మృతి చెందిన స్థితిలో కనిపించాడు. స్థానికులు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, బి.ఎన్.కండ్రిగ ఎస్ఐ హరి ప్రసాద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఘటన రెండు నుంచి మూడు రోజుల క్రితమే జరిగి ఉండవచ్చని మృతదేహం కుళ్లిన స్థితిలో ఉన్నట్లు వెల్లడించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదనికేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా వ్యక్తి కనిపించకుండా పోయినట్లయితే సమాచారం ఇవ్వాలని కోరారు.

## అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం కొరకు...

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి

నంది హిల్స్ వద్ద అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం కొరకు... శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి .ఈవో వెంకటేశ్వర్లు . అనుమతి కొరకు రిక్వెజేషన్ లెటర్స్ ఇవ్వడం జరిగింది... వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు.. అధ్యక్షులు... మధు గురుస్వామి.. జీవి అమర్నాథ్ సెక్రటరీ... మురళి గురుస్వామి కృష్ణారెడ్డి,సురేంద్ర,డి. మురళి. రాజేష్, ట్రెజరర్... సుధాకర్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.





# నేటి యువతకు భారతరత్న రాజీవ్ గాంధీ స్ఫూర్తి ప్రదాత

## -తిరుపతి అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

భారతదేశ ప్రధానిగా అత్యుత్తమ సేవలందించి, ఐటీ రంగానికి పునాదులు వేసి, నూతన సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచిన వ్యక్తి భారతరత్న రాజీవ్ గాంధీ అని తిరుపతి అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తిరుపతి అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి పాత మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి రాజీవ్ గాంధీ నిరంతరం కృషి చేశారని కొనియాడారు. ప్రధానిగా దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని వివరించారు. నేటి యువతకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఆధునిక భారతావని నిర్మాణానికి ఆయన కలలు కన్నారని వాటిని అమలు చేయడానికి పరితపించారని వివరించారు. రాజీవ్ గాంధీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రగామి దేశంగా ఎదిగేదని తెలిపారు. ఆ దిశగా నాడు ఆయన వేసిన తొలి అడుగులే నేడు ఆయన లేకున్నా అమలవుతున్నాయని ఇది గొప్ప విషయమని చెప్పారు.గ్రామ స్వరాజ్య సాధనకు పునాదులు వేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు , యువతకు 18ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కీలక సంస్కరణలు తీసుకువచ్చారని వివరించారు. ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నేటి ఆధునిక భారత పురోగతిలో రాజీవ్ గాంధీ గారి ఆలోచన విధానం చెరగని ముద్ర వేసిందని చెప్పారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ దేశంలో సంస్కరణలకు ఆద్యుడు భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మహనీయుడికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. దేశ పురోగతిలో ప్రధానంగా విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక సంస్కరణల అమలు ప్రాధాన్యతను గుర్తించి ఆదిశగా చర్యలు చేపట్టిన మేధావి స్వర్గీయ రాజీవ్ గాంధీ అన్నారు. ఎన్ఎస్ యుఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన నేత స్వర్గీయ రాజీవ్ అన్నారు దేశంలో ఐటీ రంగం విస్తరించడానికి సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి యువతకు ఉపాధి అవకాశాలు పెరగడానికి నాడు ఆ మహనీయుడు చూపిన చొరవే కారణమని తెలియజేశారు. టెలికమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయనకే చెల్లుతుందన్నారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ బోయన నరేంద్రబాబు, ఎస్టీ విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఆమూరి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు గౌడుగుచింత గోపి, పార్థసారధి రెడ్డి, ఎస్ టి విభాగం తిరుపతి అధ్యక్షుడు కొమరగిరి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాటలకే పరిమితమైన "ఆపరేషన్ స్వర్ణ".. స్వర్ణముఖి నదిని కాపాడే నాధుడే లేడా..?

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి పరిసర ప్రాంతాల జీవనాడిగా భావించే స్వర్ణముఖి నది రోజురోజుకు అక్రమ ఆక్రమణలు, నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌తో కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటోంది. "ఆపరేషన్ స్వర్ణ" పేరుతో భారీ ప్రకటనలు చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నదిని పరిరక్షిస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు జరుగుతున్న అక్రమాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### స్వర్ణముఖి నదిలో నిర్మాణ వ్యర్థాల మాఫియా ఎవరి అండతో..?

పాత భవనాల కూల్చివేతల నుంచి వస్తున్న కాంక్రీట్, మట్టి, రాళ్లు, చెత్తను రాత్రివేళల్లో నేరుగా స్వర్ణముఖి నదిలో పడేస్తున్న ఘటనలు పలుచోట్ల కనిపిస్తున్నాయి. ఇది నది సహజ ప్రవాహాన్ని పూర్తిగా దెబ్బతీస్తోంది. ఇంత బహిరంగంగా జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్న ప్రజల్లో వ్యక్తమవుతోంది.

### ఆపరేషన్ స్వర్ణ కేవలం మీడియా ప్రకటనలకే పరిమితమైందా..?

"స్వర్ణముఖి పరిరక్షణ" పేరుతో సమావేశాలు, ఫొటో సెషన్లు, ప్రకటనలు పెద్దఎత్తున జరిగాయి. కానీ క్షేత్ర స్థాయిలో మార్పు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. అక్రమంగా ప్లాట్లు వేయడం, మట్టితో నది పూడ్చివేతలు కొనసాగుతున్నా కఠిన చర్యలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు.



వార్తల్లో వచ్చినా స్పందించని అధికారులు ఎందుకు..?


స్వర్ణముఖి నదిలో అక్రమ ప్లాట్లు, ఆక్రమణలు, వ్యర్థాల డంపింగ్‌పై పలుమార్లు వార్తా పత్రికల్లో కథనాలు వచ్చినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం చర్చనీయాంశమైంది. మీడియాలో బయటపడిన తర్వాత కూడా పరిశీలన లేకపోవడం వెనుక కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### స్వర్ణముఖి నదిని పూడ్చేస్తే భవిష్యత్ తరాల పరిస్థితి ఏమిటి..?

నది సహజ ప్రవాహం దెబ్బతింటే భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు వరదల ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేడు నిర్లక్ష్యం చేస్తే రేపు తిరుపతి పరిసర ప్రాంతాలు తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి రావచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది.

### అక్రమ ప్లాట్లపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు..?

నది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా ప్లాట్లు వేస్తున్న వారిపై ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారో అధికారులు ప్రజలకు వెల్లడించాలన్న



డిమాండ్ వినిపిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన దాఖలాలు ఎందుకు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎందుకు కనిపించడం లేదు..?

రెవెన్యూ, తుడా, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు పరస్పరం బాధ్యతలు నెట్టుకుంటున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో సంయుక్త చర్యలు కనిపించడం లేదని విమర్శలు వస్తున్నాయి. నది పరిరక్షణకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తారా లేదా అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

### నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లకు అనుమతులు ఎవరు ఇస్తున్నారు..?

స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, అక్కడి భూముల స్వభావంపై సరైన పరిశీలన జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నది ప్రాంతాలను సైతం ప్లాట్లుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### పర్యావరణ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితమా..?

పర్యావరణ పరిరక్షణ పేరుతో అనేక చట్టాలు, నిబంధనలు ఉన్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. నదిలో వ్యర్థాలు వేయడం, మట్టితో పూడ్చివేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే అక్రమాలు పెరుగుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి.

### స్వర్ణముఖి నది ఆక్రమణలపై డ్రోన్ సర్వే ఎందుకు నిర్వహించడం లేదు..?

సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో డ్రోన్ సర్వే ద్వారా నది ఆక్రమణలను గుర్తించడం సాధ్యమేనని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయి సర్వే నిర్వహించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

### నది పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని ఎందుకు పెంచడం లేదు..?

స్వర్ణముఖి పరిరక్షణలో స్థానిక ప్రజలు, పర్యావరణ సంస్థలు, యువతను భాగస్వామ్యం చేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పలువురు సూచిస్తున్నారు. కానీ ఇప్పటివరకు ప్రజలతో అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక సమావేశాలు నిర్వహించకపోవడం బాధాకరమని చెబుతున్నారు.

### స్వర్ణముఖి పరిరక్షణపై ప్రభుత్వం వైఖరి ఏమిటి..?

ఒకవైపు పర్యావరణ పరిరక్షణపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూనే, మరోవైపు స్వర్ణముఖి నదిలో జరుగుతున్న అక్రమాలపై మౌనం పాటించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన "ఆపరేషన్ స్వర్ణ" నిజంగా అమలవుతుందా లేక ప్రకటనలకే పరిమితమవుతుందా అన్నది ప్రజలు గమనిస్తున్నారు.

# కాణిపాకం ఆలయంలో వసతి సముదాయాల ప్రారంభం

## - దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,కాణిపాకం;:

చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో స్వామివారి ఆశీస్సులతో నూతనంగా నిర్మించిన బ్లాక్-1, బ్లాక్-2 వసతి సముదాయాలను గురువారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసన సభ్యులు మురళి మోహన్, చిత్తూరు శాసన సభ్యులు జగన్ మోహన్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మనీ నాయుడు, ఈవో పెంచల కిషోర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు మీడియాతో మాట్లాడుతూ రూ.14 కోట్ల 74 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ వసతి సముదాయాల్లో మొత్తం 83 గదులు, 15 సూట్ రూములు, రెండు కామన్ హాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడవే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ, దాతలు, ఆలయ పాలకవర్గాల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ధూపదీప నైవేద్య పథకం కింద కనీస వసతులు కూడా లేని ఆలయాల్లో అర్చకులను నియమించి ప్రతి నెలా రూ.10 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం 183 ఆలయాలకు రూ.3.39 కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల హామీ మేరకు ధూపదీప నైవేద్య పథకాన్ని బలోపేతం చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6,229 ఆలయాలకు రూ.74.74 కోట్లతో ఈ పథకం అమలు చేస్తున్నామని, భవిష్యత్తులో 10 వేల ఆలయాలకు విస్తరించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. కామన్ గుడ్ ఫండ్ ద్వారా చిత్తూరు జిల్లాలో 30 ఆలయాల పునర్నిర్మాణ పనులకు రూ.64.33 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పనులు ప్రారంభించగా, కొన్ని చోట్ల టెండర్లు పూర్తి చేసి కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో "శ్రీవాణి భజన మందిరాలు" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆలయం లేని గ్రామాలు, తాండాలు, గిరిజన ప్రాంతాలు, దళిత వాడల్లో భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో 10 భజన మందిరాలకు రూ.1.50 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్లలో 5 వేల శ్రీవాణి భజన మందిరాలు నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామంలో లభ్యమయ్యే భూమి పరిమాణాన్ని బట్టి రూ.20 లక్షలు, రూ.30 లక్షలు, రూ.40 లక్షల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్నామని చెప్పారు. గ్రామస్తుల అభీష్టం మేరకు ఏ దేవత విగ్రహాలు కావాలో వాటినే ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ ప్రక్షాళనలో భాగంగా గత 23 నెలల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కామన్ గుడ్ ఫండ్ కింద 691 ఆలయాలకు రూ.812.67 కోట్లతో జీర్ణోద్ధరణ పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత భారీ స్థాయిలో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు ఎప్పుడూ జరగలేదన్నారు. 2027 జూన్ 26 నుంచి ప్రారంభమయ్యే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గోదావరి పరివాహక ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే 43 ఆలయాల పునర్నిర్మాణ పనులకు రూ.51.79 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 980 ఆలయ ధర్మకర్తల మండళ్ల నియామకాలు పూర్తి చేశామని, మరో 438 ఆలయాలకు త్వరలోనే నియామకాలు చేపడతామని వెల్లడించారు. గతంలో వినాయక చవితి బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం వచ్చినప్పుడు స్థానిక ప్రజాప్రతినిధులు కోరిన మేరకు అర్ధగిరి దేవస్థానంను టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దేవాదాయ, పర్యాటక శాఖలు కలిసి జూన్ 15 నాటికి ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేస్తాయని చెప్పారు. ఆయుర్వేద, నక్షత్ర వృక్షాలతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.అలాగే మొగిలేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి త్వరలో ధార్మిక పరిషత్ ఆమోదం తీసుకుని శంకుస్థాపన చేపడతామని పేర్కొన్నారు. అరగొండ చౌడేశ్వరి అమ్మవారి ఆలయం అభివృద్ధికి దాతల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ ద్వారా నిధులు కేటాయించినట్లు తెలిపారు. కాణిపాకం ఆలయ అభివృద్ధిలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా రూ.25 కోట్లతో రెండు కళ్యాణ మండపాలు, గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. పుష్కరిణి మార్పిడి పనులకు రూ.3 కోట్లు, బస్ స్టాండ్ నిర్మాణానికి రూ.16 కోట్లు, డోనర్ గెస్ట్ హౌస్‌కు రూ.4 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దేవాదాయ శాఖలో ఇంత విస్తృత స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు గతంలో ఎప్పుడూ చూడలేదని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళన కార్యక్రమాల తర్వాత ఆలయాల్లో భక్తుల రద్దీ, సేవా కార్యక్రమాలు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ప్రధాన ఆలయాల్లో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విస్తరించామని, ప్రస్తుతం 52 ఆలయాల్లో ప్రతిరోజూ భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్నామని చెప్పారు. త్వరలో ఈ కార్యక్రమాన్ని 116 ఆలయాలకు విస్తరించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి భక్తుడికి స్వామివారి ప్రసాదం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పేర్కొన్నారు.

# కే.వడ్డేపల్లి పంచాయతీలో రీ సర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు....

## రీ సర్వే పనులను వేగవంతం చేయాలి:జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని పాకాల మండలంలో రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు మండల రెవెన్యూ అధికారులకు గురువారం పలు సూచనలు చేశారు. కె.వడ్డేపల్లి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు తనిఖీ చేశారు.4వ విడత రీ సర్వే కార్యక్రమంలో భాగంగా 6 గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్నదని,2 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూత్నింగ్ పూర్తి అయినదని పాకాల తహశీల్దార్ శివరాం సుబ్బయ్య వివరించగా,రీ సర్వే మరింత వేగవంతంగా జరిపి త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ రెవిన్యూ మరియు సర్వే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాఘవయ్య,డిప్యూటీ తాసిల్దార్,ఆర్.ఐ,రెవిన్యూ మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
శుక్రవారం 22 మే 2026

# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ - భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు

- శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా తాగునీరు, అన్న ప్రసాదాల పంపిణీ
- రేడియో-బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో భక్తులకు దర్శన సమాచారం
- వేసవి వేడికి ఇబ్బంది కలగకుండా చలువ పందిళ్లు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి,తిరుమల: వేసవి రద్దీ నేపథ్యంలో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొనడంతో భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కల్పించేందుకు బాటగంగమ్మ సర్కిల్ నుండి గోగర్భం డ్యామ్ సర్కిల్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్ వరకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, మ్యూజియం ప్రాంగణం, నారాయణగిరి ఉద్యానవనాల్లో నీడనిచ్చే షెల్టర్లు ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో వేచి ఉండే భక్తుల కోసం కూల్ పెయింటింగ్ పనులు, అదనపు తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా శ్రీవారి ఆలయం పరిసరాలు, లడ్డూ కౌంటర్లు, భక్తుల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాల్లో చలువ పందిళ్ల నిర్మాణం చేపట్టారు. ఇదే సమయంలో నాలుగు మాడ వీధుల్లో సింథటిక్ ఎనామెల్ కూల్ పెయింట్ వేయడం ద్వారా భక్తులు నేల వేడి నుండి ఉపశమనం పొందేలా చర్యలు తీసుకున్నారు. బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. టీటీడీ అన్న ప్రసాద విభాగం ఆధ్వర్యంలో శ్రీవారి సేవకుల ద్వారా క్యూలైన్లలోని భక్తులకు నిరంతరాయంగా తాగునీరు, అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. ఉదయం అల్పాహారంగా పాలు ఉప్మా, పొంగల్, మధ్యాహ్నం సాంబారన్నం, పులిహోర, టమోట రైస్, రాత్రి పాలు ఉప్మా, సాంబారన్నం భక్తులకు నిరంతరాయంగా పంపిణీ చేయడం జరుగుతోంది. అదేవిధంగా టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు మొబైల్ వాటర్ డ్రమ్ములతో ఎప్పటికప్పుడు తాగునీరు పంపిణీ చేయడం జరుగుతోంది. రద్దీకి అనుగుణంగా ఔటర్ రింగ్ రోడ్డులో క్యూలైన్ల వెంబడి ఒక మొబైల్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అందుబాటులో ఉంచడం జరిగింది. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి గదులు నిర్మిచబడ్డాయి. దీంతో 60వేల మంది భక్తులకు మించి తిరుమలలో వసతి కేటాయించడానికి వీలుపడదు. ప్రస్తుతం తిరుమలలో దాదాపు





7500 గదులు, ఐదు యాత్రికుల వసతి సముదాయాలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. గదులు పొందలేని భక్తులు తిరుమలలోని పీఏసీ-1, పీఏసీ-2, పీఏసీ-3, పీఏసీ (పద్మనాభ నిలయం), పీఏసీ-5 లలో ఉన్న దాదాపు తొమ్మిదివేల లాకర్లు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కూడా భక్తులతో కిక్కిరిసి ఉన్నాయి. తిరుమలలో భక్తులు స్వామివారికి తలనీలాల సమర్పణ కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో ప్రధాన కల్యాణకట్టతో 11 మినీ కల్యాణ కట్టలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. నిరంతరాయంగా క్షురకులు భక్తులకు సేవలు అందిస్తున్నారు. గత ఐదు రోజుల్లోనే 4,32,213 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. ఇందులో అత్యధికంగా మే 16, 17వ తారీఖుల్లో 90 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అదేవిధంగా గత ఐదురోజుల్లో తలనీలాలు సమర్పించే భక్తుల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. అత్యధికంగా మే 18, 19, 20వ తారీఖుల్లో 43 వేలకు పైగా భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించడం విశేషం. అదేవిధంగా గత ఐదురోజుల్లో తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో దాదాపు 19 లక్షలకు పైగా భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ అందించడం జరిగింది. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తులకు నీడ, చల్లని వాతావరణం, తాగునీరు, అన్న ప్రసాదాలు, పరిశుభ్రత, వసతి, తలనీలాల సమర్పణ, లడ్డూలు వంటి అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు అందించడం కోసం టీటీడీ యంత్రాంగం విశేష కృషి చేస్తోంది. కాగా వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది దర్శన క్యూలైన్లు, నారాయణగిరి షెడ్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్మెంట్ లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు.

# "హలో కుమ్మర.. చలో శాలివాహన శంఖారావం"

## శ్రీకాళహస్తి మహాసభకు కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ మద్దతు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న రెండవ శాలివాహన శంఖారావం మహాసభను విజయవంతం చేయాలని తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. గానుగపెంట రమేష్ పిలుపునిచ్చారు. ఈ మహాసభకు కుమ్మరిలో అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ పూర్తి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా సర్వసభ్య సమావేశం శ్రీకాళహస్తిలోని శ్రీశ్రీశ్రీ పొన్నాలమ్మ దేవస్థానం ఏసీ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తిలో శాలివాహన అన్నసత్రం, సంక్షేమ భవన నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణపై చర్చించనున్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, ఆన్‌లైన్ సేవల వినియోగంపై సీనియర్ అతిథుల ద్వారా సూచనలు ఇవ్వనున్నారు. 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడంతో పాటు, నూతన విద్యా విధానం, ఉన్నత విద్య, ఉచిత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలపై తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కుమ్మర శాలివాహనుల ఐక్యత, వనభోజనాలు, మొల్లమాంబ, శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు, సంఘ బలోపేతం, ప్రతి జిల్లాలో సంఘ విస్తరణ, మండల స్థాయి కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై చర్చించనున్నారు. స్థానిక సంస్థల రాజకీయాల్లో కుమ్మర శాలివాహనుల భాగస్వామ్యం పెరగాలని, ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేయనున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న కుమ్మర కుల బంధువులకు సంక్షేమ కార్యక్రమాలు చేరాలంటే మండల స్థాయి కమిటీలు అత్యవసరమని, నాయకత్వాన్ని గుర్తించి సంఘటితంగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లాల్లో ఉన్న కుమ్మర కుల బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శాలివాహన శంఖారావం మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా సీనియర్ నాయకుడు, పలమనేరు శాసనసభ్యుడు అమర్‌నాథ్‌రెడ్డిని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సీఆర్ రాజన్‌ను మర్యాద





పూర్వకంగా కలవడం ఆనందంగా అనిపించిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆశీస్సులు, సూచనలు ప్రజాసేవలో మరింత ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవ కార్యక్రమాల్లో నిరంతరం ప్రజలకు అండగా నిలవాలని వారు సూచించినట్లు తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసం నాయకత్వం అందిస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి, డాక్టర్ సీఆర్ రాజన్ సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

# తుడా చైర్మన్‌గా ఏడాది పూర్తి.. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి





గురువారం తుడా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పచ్చదనాన్ని పెంపొందించడానికి, పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి తుడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ మైలురాయిని మొక్కలు నాటే కార్యక్రమంతో ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడా ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్లానింగ్ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యాదమరిలో సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి,యాదమరి : ఈనెల 23న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు యాదమరి పర్యటన నేపథ్యంలో ముందస్తు పర్యటనలో భాగంగా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్ ఏర్పాట్లు పరిశీలించారు సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారుముఖ్యమంత్రి



పర్యటనలో వివిధ శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలి అని గురువారం యాదమరి మండల తాహసిల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. యాదమరి పీహెచ్సీలో 'సంజజీవని హెల్త్ ప్రాజెక్టు'తో ముఖ్యమంత్రి పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ పాల్గొన్నారు, ప్రజా వేదిక కార్యక్రమం నందు వచ్చే ప్రజలకు త్రాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, బహిరంగ సభ, యాదమరి పి హెచ్ సి ఆసుపత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. యాదమరి మండలం బహిరంగ సభ, పి హెచ్ సి, హెలిప్యాడ్ తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు, హే లిప్యాడ్ నందు, ప్రజా వేదిక నందు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లు రేపటి లోపు పూర్తిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిఆర్డిఎ పిడి శ్రీదేవి, డిఎం హెచ్ ఓ డా.నాగశశి భూషణ్ రెడ్డి, డిఐఓ హనుమంత రావు, ఆర్ బి ఎస్ కె డా.గిరి, మలేరియా అధికారి డా.నవీన్, స్టేట్ డిఐఎన్ సి టీమ్, యాదమరి తహసీల్దార్ జిపి.పార్థ సారధి, పొలిటికల్ లీడర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కి ఘనస్వాగతం...

ప్రజాభూమి ప్రతినిధి,కడప:

వైయస్సార్ కడప జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కడప విమానాశ్రయమునకు గురువారం సాయంత్రం 6.35 గం.లకు చేరుకున్న రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్,రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,ప్రభుత్వ విప్ మరియు




కడప శాసన సభ్యురాలు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ డా.నిధిమీనా,రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, యోగివేమన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్, డి సి సి బి బ్యాంక్ చైర్మన్ సూర్య నారాయణ,డి సి ఎం ఎస్ చైర్మన్ జయప్రకాష్,ఎ ఎఫ్ సి ఓ ఎఫ్ చైర్మన్ యాదగిరి రామ్ ప్రసాద్,షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్,ఆర్ డి ఓమురళీ,డి ఈ ఓ శంషుద్దీన్, సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ, నాయకులు భూపేష్ రెడ్డి, హరిప్రసాద్,రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి,పుత్తా నరసింహా రెడ్డి, జగన్మోహన్ రాజు,బీటెక్ రవి,రితేష్ కుమార్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి, పుట్టాలక్ష్మి రెడ్డి,మన్సూర్ అలీ ఖాన్,అమీర్ బాబు,ప్రజా ప్రతినిధులు, అభిమానులు తదితరులు ఘన స్వాగతం పలికారు.

# తూగుట్ల మధును విమర్శించే స్థాయి వైసీపీ నాయకులకు లేదు - టీడీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల

టీసీపీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డిని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదనని పులివెందుల పట్లణ టీడీపీ నాయకులు అకుల ప్రసాద్, పెంచలయ్య, భాస్కర్, నామా ప్రతాప్,నారాయణరెడ్డి, శ్రీను వైసీపీ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ విభాగ అధ్యక్ష పదవి రావడంతో వైసీపీ నాయకుడు కొంగనపల్లి రవి శంకర్ అలియాస్ సత్తిరవి సీఎం అయినట్లు గాల్లో తేలుతున్నాడని నామ ప్రతాప్ ఎద్దేవా చేశారు. తూగుట్ల మధుసూదన్ రెడ్డిపై మాట్లాడే ముందు తన స్థాయి ఏమిటో తెలుసుకోవాలని వారు ఘాటుగా హెచ్చరించారు. ఎవరి




స్థాయి ఏమిటో ప్రజలకు బాగా తెలుసన్నారు. మతిభ్రమం చి మాట్లాడుతున్నాడా, అహంకారంతో మాట్లాడు తున్నాడా అర్థం కావడం లేదని ఘాటుగా విమ ర్శించారు. నువ్వు కౌన్సిలర్ ఏ వార్డులో నిలబడినా అక్కడ నేను నీకు పోటీగా నిలబడతాను.. ముందు నీవు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ముందు స్పష్టంగా మాట్లాడడం నేర్చుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచింది వైసీపీనే అని, ఇప్పుడు పెట్రోల్ ధరలపై నాటకాలు చేయడం హాస్యాస్పదమన్నారు. జగన్ పాలనలో పరిశ్రమలు రాష్ట్రం విడిచిపోతే మాట్లాడని నాయకులు, ఇప్పుడు అభివృద్ధిపై విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. సంక్షేమం పేరుతో బటను నొక్కి ఖజానా ఖాళీ చేసన వైసీపీ నేతలు ఆర్థిక క్రమశిక్షణ గురించి మాట్లాడటం హాస్యాస్పద మన్నారు. ప్రజలు ఇప్పుడు విమర్శలు కాదు అభివృద్ధి మరియు ఉద్యోగాలు కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్‌కు శ్రీకారం

## -నాలుగు వారాల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు
## -రేపు కలెక్టర్ చే ప్రారంభం
## -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పురపాలక శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. గురువారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కార్యక్రమ వివరాలను



వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 23 నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ప్రతి పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పట్టణాలను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి వారం మే 23 నుంచి 28 వరకు రోడ్ల స్వీపింగ్, బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాలు, ఉమ్మివేసే ప్రదేశాల శుభ్రపరిచే పనులు, వార్డుల్లో పేరుకుపోయిన చెత్త దిబ్బల తొలగింపు కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రెండవ వారం మే 29 నుంచి జూన్ 4 వరకు కాలువలు, నాళాల్లో పేరుకుపోయిన సిల్ట్, చెత్త తొలగింపు, బ్యాక్‌లైన్ల శుభ్రత పనులు నిర్వహిస్తామని చెప్పారు. మూడవ వారం జూన్ 5 నుంచి 11 వరకు ఇంటింటా చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించేలా ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. భారీ స్థాయిలో వ్యర్థాలు ఉత్పత్తి చేసే సముదాయాలు, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 ప్రకారం తమ చెత్తను తామే ప్రాసెసింగ్ చేసుకోవాలని, లేనిపక్షంలో నీటి సరఫరా, విద్యుత్ నిలిపివేత వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా వాణిజ్య, బహిరంగ ప్రదేశాల్లో సామూహిక శుభ్రత కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. నాల్గవ వారం జూన్ 12 నుంచి 20 వరకు పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ల శుభ్రత, ప్రతి వార్డులో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల తొలగింపు, "జీవీపీ ఫ్రీ వార్డు చాలెంజ్" కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు శనివారం ఉదయం 6 గంటలకు పరిగి బస్టాండ్‌లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రజలు, మార్కెట్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని బస్టాండ్ పరిసర ప్రాంతాలను సామూహికంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# అక్రమ మద్యం రవాణాపై ఎక్సైజ్ విభాగం ఉక్కుపాదం

## -మూడు కేసులు నమోదు, 24 మద్యం సీసాలు స్వాధీనం--ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూ పురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల్లో ఎక్సైజ్ అధికా



రులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం రవాణా, నిల్వలపై ప్రత్యేక దాడులు చేపట్టి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. దాడులకు సంబంధించి ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపించి వివరాలను వెల్లడించారు. చిలమత్తూరు మండలం వడ్డీ చెన్నంపల్లిలో అంజినప్ప అనే వ్యక్తి నుంచి 9 ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే హిందూపురం మండలానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి వద్ద నుంచి 7 బెంగళూరు బ్రాందీ బాటిళ్లను పట్టుకున్నారు. అదేవిధంగా పెనుకొండ దారిలో మహమ్మద్ ఖాన్ అనే వ్యక్తి వద్ద నుంచి 8 బెంగళూరు బ్రాందీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా24 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులపై మూడు కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ఎన్. లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. ఇక గతంలో వివిధ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన చిలమత్తూరు మండలానికి చెందిన ఐదుగురు వ్యక్తులపై బీఎన్ఎస్ఎస్ సెక్షన్ ప్రకారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజు, నారాయణస్వామి తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడికి లైసెన్స్ తప్పనిసరి

## - ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
## - సీఐ టి. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండ దంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాలని, ఉల్లంఘిస్తే చట్టపర మైన చర్యలు తప్పవని సీఐ టి. నరసింహులు హెచ్చరించారు. గురువారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో సీఐ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించి నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కిరణ్ కుమార్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లేళ్ల అప్పిరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి పేర్లతో రూ.75 లక్షల మోసం చేసిన వ్యవహారంపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి అనుచరుల దౌర్జన్యం.. ఎలక్ట్రీషియన్లకు కేటాయించిన భూమి కబ్జాకు యత్నం**

**వారసత్వ భూమిపై సీపీఎం నేతల కన్ను.. అక్రమంగా పొలంలోకి చొరబడి పంట ధ్వంసం జగనన్న రీ-సర్వేలో తప్పిదం..**

**రికార్డుల్లో మాయమైన 20 సెంట్ల భూమి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏపీ స్టేట్ పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:
గుంటూరుకు చెందిన సూర్య ప్రసాద్ రావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. కోటిరెడ్డి అనే వ్యక్తితో కలిసి ఉమ్మడిగా వ్యవసాయ ఆధారిత వ్యాపారం కొరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. అందులో భాగంగా సుమారు రూ. 75 లక్షల మొత్తాన్ని పెట్టుబడిగా సమకూర్చాను. ఈ క్రమంలో సదరు భాగస్వామి ఒక డాక్టర్ కలిసి మంగళగిరి ప్రాంతంలో ఒక హాస్పిటల్ నిర్మిస్తున్నట్లు తెలిసింది. తాను పెట్టిన పెట్టుబడి డబ్బుల గురించి, వ్యాపార లావాదేవీల గురించి నిలదీయగా.. సదరు కోటిరెడ్డి, మంగళగిరికి చెందిన సదరు డాక్టర్ తీవ్రంగా స్పందించారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపేస్తామని నేరుగా బెదిరింపులకు దిగారు. దీనిపై గతంలో పోలీసులను కూడా ఆశ్రయించిన ఎలాంటి న్యాయం జరగలేదు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో వీరు కోటిరెడ్డికి సంబంధించిన భూములు అమ్ముకుంటున్నట్లు తెలిసింది. తన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాను. దీంతో వారు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, అప్పటి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణరెడ్డి గారి పేర్లు చెబుతూ.. "మా వెనుక అంతటి పెద్ద నాయకులు ఉన్నారు, మమ్మల్ని ఏమీ చేయలేవు" అని హెచ్చరించారు. అంతేకాకుండా సదరు నాయకుల అనుచరులను, మనుషులను పంపించి తనను, తన కుటుంబ సభ్యులను చంపేస్తామని నిరంతరం భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని నేతలు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏపీ స్టేట్ పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వనపర్తి వీరభద్రరావులకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.సత్య సాయి జిల్లా ధర్మవరంకు చెందిన గోవిందరాజు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నంబర్ 650-2 లో గల 2 ఎకరాల భూమిని గతంలో ఎలక్ట్రీషియన్లుగా పనిచేసే తమకు కేటాయించడం జరిగింది. అయితే 2024 ఫిబ్రవరి నెలలో అప్పటి వైఎస్ఆర్సిపి నాయకులు, అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ఈ భూమిని వేరే వాళ్లకు కట్టబెట్టారు. దీనిపై తాము ప్రశ్నించగా... "మీరు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటేనే ఈ భూమి మీ పేరు మీద ఉంచుతాం, లేదంటే ఇవ్వం" అంటూ బహిరంగంగానే బెదిరింపులకు దిగారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, కండువా కప్పుకోవడానికి నిరాకరించిన తమకు ఆ భూమి దక్కకుండా అన్యాయం చేశారు. దీనిపై స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టాం. తమ పోరాటానికి దిగివచ్చిన రెవెన్యూ అధికారులు, నిబంధనలకు విరుద్ధంగా వేరే వాళ్లకు ఇచ్చిన ఆ పట్టాను రద్దు చేశారు. అక్రమ పట్టా రద్దయినప్పటికీ ఆ 2 ఎకరాల భూమిని ఇప్పటివరకు అసలైన లబ్ధిదారులైన తమకు తిరిగి అప్పగించలేదు. అధికారులు కాలయాపన చేస్తూ భూమిని తమ ఆధీనంలోకి ఇవ్వడం లేదు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి వెంకటలక్ష్మణరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..సర్వే నెం. 1588లో తమకు 19.72 సెంట్లు వారసత్వ భూమి కలదు. ఈ భూమిపై తమకు పూర్తి హక్కులు ఉండి దశాబ్దాలుగా తమ ఆధీనంలో సాగు చేసుకుంటున్నాము. అయితే ఇటీవల సి.పి.ఎం పార్టీకి చెందిన తెల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో పూనెం వీరాస్వామి, పూనెం శేఖర్, కరిగితి కన్నయ్య, పొట్టేలు పాపమ్మ, సోయం సోమమ్మ, కోర్స విజయలక్ష్మి, మరికొందరు గిరిజనులు ఏకమై తమ భూమిలోకి దౌర్జన్యంగా చొరబడ్డారు. తాము ఎంతో ఖర్చు పెట్టి పెంచిన జామాయిల్ పంటను అక్రమంగా నరికివేసి తమకు భారీ నష్టం కలిగించారు. అంతేకాకుండా ఆ భూమిని ట్రాక్టర్లతో దున్ని, అందులో అపరాలు చల్లి, భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయ బలాన్ని చూపుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని తమ సొంత భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా మమ్మల్ని ప్రాణభయానికి గురిచేస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన పచ్చల లక్ష్మీనారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. జి.కొండూరు మండలం కందులపాడు గ్రామం లోని సర్వే నెంబర్ 31/3 లో నలుగురు అన్నదమ్ములకు వారసత్వంగా వచ్చిన 1 ఎకరా 18 సెంట్ల భూమి ఉంది. దీనికి సంబంధించిన రికా ర్డులు పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగ ల్‌లో స్పష్టంగా నమోదై ఉన్నాయి. అయితే ఇటీవల ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష (రీ సర్వే) లో ఈ భూమి విస్తీర్ణం భారీగా తగ్గిపోయింది. కొత్త సర్వే ప్రకారం కేవలం 0.98 సెంట్లు (ఒక చోట 0.92 సెంట్లు, గుడిమీరు కట్ట వద్ద విడిగా ఉన్న 0.06 సెంట్లు కలిపి) మాత్రమే రికార్డుల్లో చూపించారు. దీనివల్ల అసలు భూమి కంటే 0.20 సెంట్లు తక్కువగా నమోదైంది. తమ భూమి తగ్గడానికి ప్రధాన కారణం పక్కనే ఉన్న సరిహద్దు దారుల భూమిని (రీ సర్వే నెం 31/02 తప్పుగా కొలవడమే. అక్కడ ఉండాల్సిన 0.87 సెంట్లకు గాను, రికార్డుల్లో పొరపాటున 1.00 ఎకరాగా నమోదు చేస్తూ, 0.13 సెంట్లు అదనంగా కలిపారు. మిగిలిన 0.07 సెంట్లు సర్వే నెంబర్ 31/4 లో కలిసిపోయింది. రీ సర్వే అధికారుల పొరపాటు వల్ల తమకు దక్కాల్సిన 0.20 సెంట్లు భూమి పక్కవారైనా సరిహద్దు దారుల ఆక్రమణలోకి వెళ్లిపోయింది. దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నాము. కావున వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన మధుసూదన బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెం. 1256 లో తమకు సుమారు 8.20 సెంట్లు భూమి కలదు. ఈ భూమి తమ పూర్వీకుల నుండి తమకు వారసత్వంగా సంక్ర మించిన సొంత భూమి. గత రెండు మూడు సంవత్సరాల నుండి బుట్టాయిగూడెం రెవెన్యూ పరిధిలోని పద్మవారి గూడెం గ్రామానికి చెందిన కొందరు గిరిజనులు మమ్మల్ని తమ సొంత భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నారు.

మమ్మ ల్ని వ్యవసాయం చేసుకోనివ్వ కుండా ఇబ్బం దులకు గురిచేస్తున్నారు. అంతేకాకుండా, తాము ఎంతో కష్టపడి పండించిన జామాయిల్ పంటను సైతం వారు అక్రమంగా నరుక్కుని పట్టుకుపోతున్నారు. ప్రస్తుతం కూడా వారు ఆ భూమిని ఆక్రమించుకోవడానికి సిద్ధపడుతున్నారు. తమ సొంత భూమిలోకి మమ్మల్ని వెళ్ళనివ్వకుండా దౌర్జన్యం చేస్తూ తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారు. కావున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.బాపట్ల జిల్లా రేపల్లే మండలం గుడ్డికాయ లంక గ్రామానికి చెందిన పార్థసారధి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు గ్రామానికి సుమారు ఒక కిలోమీటర్ దూరంలో సాగులో ఉన్న మాగాని వ్యవసాయ భూమి ఉంది. అయితే గతంలో జగనన్న ఇళ్ల స్థలాల పథకం కింద సేకరించే భూముల జాబితాలో ఈ భూమిని చేర్చి, రెవెన్యూ రికార్డులలో 'హోల్డ్' లో పెట్టారు. దీనివల్ల భూమికి సంబంధించిన ఆన్‌లైన్ రికార్డులైన 1B (వన్-బి), అడంగల్ రాకుండా నిలిచిపోయాయి. దీనివల్ల తన సొంత భూమిపై హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. కావున వారిపై చర్యలు తీసుకోని ప్రస్తుతం జరుగుతున్న రీసర్వేలో సదరు భూమిని క్షుణ్ణంగా విచారణ చేసి, అది ఇళ్ల స్థలానికి పనికొచ్చే భూమి కాదని సాగులో ఉన్న ఉత్పాదక మాగాని వ్యవసాయ భూమి అని నిర్ధారించాలని వేడుకున్నాడు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన రామకృష్ణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం చింతలదేవి గ్రామంలో తన పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి ఉంది. మొత్తం 8 సర్వే నంబర్లలో కలిపి సుమారు 16 ఎకరాల భూమి తమ ఆధీనంలో ఉంది. అయితే ఈ భూమిని రెవెన్యూ రికార్డులలో పొరపాటున 'చుక్కల భూమి'22A కింద చేర్చారు.

ఈ తప్పును సరిదిద్ది, తనకు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ గత 9 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాను. ఈ భూమిపై తనకు ఉన్న పూర్తి హక్కులను నిరూపించే అన్ని రకాల అసలు సర్టిఫికేట్లు, పత్రాలను జతపరిచి కొండాపురం తాసిల్దార్ గారికి సమర్పించాం. అంతేకాకుండా ఆర్డీఓ కావలి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ గారికి కూడా పలుమార్లు "స్పందన" కార్యక్రమాల్లో అర్జీలు సమర్పించాం. అయినా ఎలాంటి న్యాయం జరగలే దు. కావున వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు. వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పిం చాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



# చకచకా 22ఎ నిషేధిత జాబితా భూములకు విముక్తి



**ఇప్పటికే 1.6 లక్షల ఎకరాలపై రైతులకు శాశ్వత హక్కులు**

**మరో 1.9 లక్షల ఎకరాల చుక్కల భూములకు త్వరలో మోక్షం**

**లక్షల ఇంటి స్థలాలు, ఇళ్ల పట్టాలపై నిషేధం ఎత్తివేత**

**పట్టణ ప్రాంతాల్లో 10 వేల పేదల గృహ నిర్మాణాల క్రమబద్ధీకరణ**

**త్వరలో మరో 25 వేల గృహాలకు మోక్షం**

**పేదలకు అనుకూలంగా ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం**

**భూ హక్కుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం**

**రెండేళ్లలో రైతులకు భరోసా...పేదలకు ప్రాధాన్యం**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో భూ బకాసురులు.. రైతులు, భూ యజమానులు, పేదల భూములను అడ్డగోలుగా దోచుకున్నారు. ఇందుకోసం రెవెన్యూ వ్యవస్థను పూర్తి స్థాయిలో భ్రష్టు పట్టించారు. రీ సర్వే పేరుతో రైతులకు లేనిపోని సమస్యలు సృష్టిచండంతో పాటు ఉన్న పొలం కంటే తక్కువ విస్తీర్ణం పట్టాదారుపుస్తకాల్లో చూపించింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. లెక్కలేనన్ని సమస్యలు రెవెన్యూ శాఖలో సృష్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చాలా శ్రమించాల్సి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా భూములకు సంబంధించిన ఫిర్యాదులే 90 శాతం వస్తున్నాయంటే గత ప్రభుత్వం ఏ స్థాయిలో సమస్యలు సృష్టించిందో అవగాహన చేసుకోవచ్చు. రెవెన్యూ సమస్యల్లేని రాష్ట్రంగా ఏపీ ఉండాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ మార్గదర్శకంలో ఈ రెండేళ్లలో ఎన్నో సంస్కరణలను రెవెన్యూ శాఖలో తీసుకొచ్చారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ లాంటి నల్ల చట్టాన్ని, ఇబ్బందికరంగా ఉన్న నాలా చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి కీలక నిర్ణయం తీసుకుంది. అంతే కాదు భూ ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిటేడ్ యాక్ట్‌ను తీసుకొచ్చారు. రైతులకు ఊరట కలిగించేందుకు ఆర్ఓఆర్ యాక్ట్‌ను సవరించారు. రీ సర్వేపై గ్రామసభలు, అన్ని రకాల భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు నిర్వహించి అక్కడిక్కడే రైతుల సమస్యలను పరిష్కరించారు. రీ సర్వే 2.0లో రైతలను భాగాస్వాములను చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో వివాదాలకు తావులేని భూ రికార్డులను రూపొం ది స్తున్నారు. రెవెన్యూ వ్యవస్థలో బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగిస్తూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ శాఖలను అనుసంధిస్తూ భూములకు డిజిటల్ భద్రతను ప్రభుత్వం కల్పిస్తోంది. రైతులే నేరుగా ఆన్లైన్లో తమ భూములకు సంబంధించి 1బి, అడంగల్‌కు సొంతంగా డిజిటల్ లాక్ చేసుకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. దీంతో రైతుల అనుమతి లేకుండా ఏ అధికారి కూడా ఆ భూమిని మ్యుటేషన్ గానీ, రిజిస్ట్రేషన్ గానీ చేయడానకి వీల్లేదు. అలాగే 15 రకాల భద్రతా అంశాలతో రాజముద్రతో పకడ్బందీగా రూపొందించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను కూడా రైతులకు ప్రభుత్వం అందిస్తోంది.

## 22ఎ నిషేధిత భూములకు విముక్తి

రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటూ, భూ యజమాన్య హక్కులు కలిగి ఉండి కూడా గత ప్రభుత్వ నిర్వాకంతో భూములు 22ఎ నిషేధిత జాబితాలో ఉండడంతో ఇబ్బందులకు గురౌతున్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వే పేరుతో భూములు కొట్టేయాలనే దుర్బుద్ధితో అనేక వందల ఎకరాలను 22ఎ జాబితాలో చేర్చింది. రైతుల ఇబ్బందులను గమనించిన కూటమి ప్రభుత్వం ఐదు రకాల భూములైనటువంటి... నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూములు, మాజీ సైనికాధికారులు భూములు, స్వాతంత్ర్య సమర యోధుల భూములు, రాజకీయ బాధితుల భూములు, 1954కు అసైన్ చేసిన భూములు, ఒకే సర్వే నెంబర్ కారణంగా 22ఎ జాబితాలోకి వెళ్లిన భూములకు విముక్తి కలిగించింది. అంతేకాదు 22ఏ జాబితా నుంచి తొలగింపు ప్రక్రియను కూడా చాలా సులభతరం చేసింది. 9 రకాల పత్రాల్లో ఏ ఒక్క పత్రం ఉన్నా ఈ భూములకు 22ఎ నుండి విముక్తి లభిస్తుంది. దీంతోపాటు ఏళ్ల పాటు నుండి సమస్యాత్మకంగా ఉన్న గ్రామ సర్వీసు ఈనామ్ భూములకు కూడా మోక్షం కల్పించారు.

1.3 లక్షల గ్రామ సర్వీసు ఇనామ్ భూములకు పూర్తి హక్కులు కల్పించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే 33 వేల ఎకరాల షరతులగల పట్టా భూములను కూడా 22ఎ జాబితా నుండి తొలగించారు. ఈ భూములను రైతులు నిరంభ్యతరంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చు. అవసరాలకు విక్రయించుకోవచ్చు. అదేవిధంగా చుక్కల భూముల జాబితాలో ఉండి 22ఎలో ఉన్న మరో లక్షా 90 వేల ఎకరాల భూములకు మరికొన్ని రోజుల్లో విముక్తి కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వబోతోంది. ఇప్పటికే ఈ భూములపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. రైతులు, భూ యజమానుల హక్కుల పరిరక్షణ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రానున్న కాలంలో ఈ అడుగులు మరింత వేగంగా పడబోతున్నాయి.

## పేదలకు పెద్ద ఊరట... లక్షల ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు

ఎన్టీఆర్ ప్రభుత్వ కాలం నుంచి పేద ప్రజలకు అసైన్డ్ చేసిన ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితా నుండి తొలగించి వారికి పూర్తి హక్కులు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 10 ఏళ్ల కాలం ముగిసిన అసైన్డ్ ఇళ్ల స్థలాలన్నింటికీ రిజిస్ట్రేషన్ చేసి పూర్తి హక్కులు కల్పించాలని, అసైన్డ్ పట్టా, ఇంటి పన్ను రసీదు తప్ప మరేమీ కోరకుండా రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రార్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ స్థలాలు 22ఎలో ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములకు సంబంధించి ఇళ్ల పట్టాలు, ఇళ్లు రెగ్యులరైజేషన్ చేసుకున్న వారికి రెండేళ్లలోనే పూర్తి హక్కులు కల్పించింది.

దీంతో పట్టణ పేదలకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించింది. అలాగే పేదలకు ఇళ్ల పథకం కింద అసైన్డ్ స్థలాలు పొందిన పేదలందరికీ కూడా పట్టా పొందిన రెండేళ్లకే పూర్తి హక్కులు కల్పించాలని ఆలోచిస్తోంది. దీనిపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం వెలువడనుంది. ఇక పట్టణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న 10 వేల కుటుంబాల గృహాలను రెగ్యులరైజ్ చేసింది. మరో 25 వేల గృహాలను త్వరలో క్రమబద్ధీకరించనున్నారు. గ్రామకంఠాల్లో తరతరాలు ఇంటి స్థలాలు కలిగి ఉన్న, ఇళ్లు నిర్మించుకున్న వారికి లింక్ డాక్యుమెంట్లు లేనప్పటికీ...వారికీ పూర్తి హక్కులను ప్రభుత్వం కల్పించింది. ఈ నిర్ణయాల ద్వారా లక్షల సంఖ్యలో లబ్దిదారులకు ఇళ్ల స్థలాలపై పూర్తి హక్కులు లభించనున్నాయి. ఈ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వంగా వ్యవహరించింది.

## ఏళ్ల తరబడి పెండింగ్ సమస్యలకు పరిష్కారం

ఒకవైపు రెవెన్యూ వ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్కరణలు తీసుకొస్తూనే మరోవైపు ఒక గ్రామానికో, కొందరి రైతులకో పరిమితమై ఏళ్లగా పరిష్కారం కాని భూ సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక్ చొరవతో పరిష్కరించబడ్డాయి. తిరుపతి జిల్లాలోని శెట్టిపల్లి గ్రామంలో రెండు వేల కోట్ల రూపాయల విలువ చేసే 380 ఎకరాల భూమిని 2,111 మంది లబ్దిదారులకు అన్ని అడ్డుంకులను తొలగించి అప్పగించారు.

శ్రీసత్య సాయి జిల్లా నల్లమడ మండలం గోపెపల్లి గ్రామంలో 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న 305 ఎకరాలకు పరిష్కారం చూపి రైతుల కళ్లల్లో ప్రభుత్వం ఆనందం నింపింది. ఏలూరు జిల్లాల్లో ఒక్క రోజులోనే 142 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి భూ యాజమానులకు ఊరటనిచ్చారు. సత్యసాయి జల్లా ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామంలో 13.59 ఎకరాల్లో ఉన్న ఇళ్ల పట్టాల భూములు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండగా నిషేధిత జాబితా నుండి తొలగించి 226 కుటుంబాలకు ప్రభుత్వం పెద్ద ఉపశమనం కల్పించింది.

# మొగిలీశ్వర స్వామి దేవస్థాన హుండీ ఆదాయం రూ.5.18 లక్షలు


ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు
చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలోని శ్రీ మొగిలీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. చిత్తూరు సహాయ కమిషనర్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎం.బి. విజయకుమార్,




కార్యనిర్వహణాధికారి ఎ. మునిరాజ ఆధ్వర్యంలో పరాకామణి కార్యక్రమం జరిగింది.85 రోజుల వ్యవధికి గాను దేవస్థానం హుండీల ద్వారా రూ.4,62,417 ఆదాయం లభించగా, అన్నదాన హుండీల ద్వారా రూ.55,953 ఆదాయం వచ్చింది. మొత్తం కలిపి రూ.5,18,370 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సోమశేఖర్ నాయుడు, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది, హోంగార్డ్ పి. రామమూర్తి, భ్రమరాంబిక సేవా సమితి బృందం, వాయల్పాడు సభ్యులు, ఆలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణం బాధాకరం : తిరుపతి ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి :
తిరుపతి వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, సూళ్లూరుపేట నియోజక వర్గానికి చెందిన దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణ వార్త నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఢిల్లీలో ఉన్న తనతో ఈరోజు మధ్యాహ్నం ఫోన్ చేసి పలు అంశాల గురించి చర్చిం చాడని ఎంపీ తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధతతో, ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ సేవలందించిన మునిశేఖర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.




# మండే ఎండల్లో చల్లని మనసు..



**- ఎక్కడికక్కడ చలివేంద్రాలు, నీటి తొట్టెల ఏర్పాటు**

**- మనిషికే కాదు.. మూగజీవాల దాహార్తినీ తీర్చుతున్న అధికార యంత్రాంగం**

**- ఓ చిన్న నీటి పాత్ర.. ఎన్నో ప్రాణాలకు జీవధార: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
మండు వేసవిలో ప్రజలు, పక్షులు, పశువులు దాహంతో ఇబ్బందులు పడకుండా జిల్లా యం త్రాంగం మాన వ త్వంతో ముందుకు సాగు తోం ది. జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులు తమ కార్యాల యాల్లో సందర్శకులు, పక్ష్యాదుల కోసం ప్రత్యేక తాగునీటి ఏర్పాట్లు చేశారు. గ్రామాల్లో పశువుల తొట్టెలను ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసి.. నిరంతరం పర్య వేక్షి స్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగ ణాల్లో ఏర్పాటు చేసిన నీటి పాత్రల వద్ద వివిధ రకాల



పక్షులు నీరు తాగుతున్న దృశ్యాలు ప్రతి ఒక్కరి మనసును హత్తు కుంటున్నాయి. మండు తు న్న ఎండల్లో జీవరాశుల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చూపు తున్న చొరవ మానవత్వం, బాధ్యతాభావం హృదయాలను హత్తు కుంటున్నాయని, పర్యావరణ పరి రక్షణ పట్ల మన నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయంటూ కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు పేర్కొ న్నా రు. ఒక చిన్న నీటి పాత్ర ఎన్నో ప్రా ణాలను కాపాడ గలదని.. ప్రతి ఇల్లు, కార్యా లయం, విద్యా సంస్థ, కాలనీలో పశు పక్ష్యాదులు, మూగజీవుల కోసం నీటి పాత్రలను ఏర్పాటు చేసి ఈ మంచి కార్యక్ర మంలో అందరూ భాగస్వాములు కావాలని.. ద యను ఒక సామాజిక ఉద్యమంగా మార్చు కుం దామని, మానవత్వపు దారిలో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిద్దామని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677



## ఎండ వేడిమితో కార్పెంటర్ మృతి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామానికి చెందిన కార్పెంటర్ కాశీ వీరబ్రహ్మం గురువారం తన స్వగృహంలో ఎండ వేడిమి కారణంగా అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి

- కేతరాజుపల్లి ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు.
- ఇంధన పొదుపు దేశాభివృద్ధికి మదుపని చాటిన ఎమ్మెల్యే.
- ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుకుంటూ సభాస్థలికి వచ్చి స్ఫూర్తిదాయకంగా నిల్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

డబుల్ ఇంజన్ సర్కార్ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు



పిలుపు మేరకు ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గురువారం తన కాన్వాయ్‌ను పక్కనపెట్టి ఎలక్ట్రిక్ స్కూటర్ ను స్వయంగా నడుపుకుంటూ రావులపాలెం మండలం కేతరాజుపల్లి సభాస్థలికి చేరుకుని స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఇంధన పొదుపు, కర్బన ఉద్గారాల కట్టడి, పర్యావరణ పరిరక్షణలో కీలకమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాల్సి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు. సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రెండు ఇంజన్లతో నడుస్తుందని,రాష్ట్రంలో దానికి తగ్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో గెలిచిన సందర్భంలో 2019- 24 ఐదేళ్ల కాలంలో జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా అధోగతి పాలు చేశాడు ఇప్పటినుంచి పరిపాలన ఎలా సాగుతుందో? అనుకున్నామని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్ధవంతంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, ప్రధాని మోడీ సహకారం అందిస్తున్నారని ఆయన కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జరుగుతున్నాయన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు అర్జీలు స్వీకరించారు. మొత్తం 32 వినతులు ప్రజలనుంచి అందగా పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

# వరి పంట అవశేషాలు కాల్చితే రైతులకే అపార నష్టం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

వరి పంట అవశేషాలు కాల్చితే రైతులకే అపారం నష్టం కలుగుతుందని రామచంద్రపురం ఆర్డీవో ఎ. సరళావతి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సరళావతి అధ్యక్షతన పోలీసు , వ్యవసాయ శాఖ అధికారులతో రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం సహాయ వ్యవసాయ సంచాలకులు బి.నాగకుమార్ మాట్లాడుతూ రామచంద్రపురం సబ్ డివిజన్లోని రెండు మండలంలో రామచంద్రపురం మండలంలో 18953 ఎకరాలు ,కే. గంగవరం మండలంలో 16287 ఎకరాల్లో ఈ ధాళ్వాలో వారి పండించారని ఆయన పేర్కొన్నారు. మొత్తం వరి కోతలు పూర్తయి అయినట్టు తెలిపారు. వరి కోతలు అనంతరం పొలాల్లో మిగిలే వరిగడ్డి, పంట అవశేషాలను కాల్చడం ఇటీవల ఎక్కువగా జరుగుతుందన్నారు. ఇది తాత్కాలికంగా సులభ మార్గంగా రైతులకు అనిపించినప్పటికీ రైతులు చేస్తున్న ఈ పొరపాటుకి పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందిన్నారు. వరి పంట అవశేషాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు నేలసారం తగ్గిపోవడం నేలలోని సేంద్రియ కార్బన్ తగ్గిపోతుందని ,1 టన్ను వరి అవశేషాలు కాల్చడం వల్ల ఒక కిలో సేంద్రీయ కార్బన్ నష్టపోతుందని ,ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయన్నారు. నేల గట్టిపడి నీరు నిల్వ ఉండే సామర్థ్యం తగ్గుతుందని తెలియజేశారు. ఒకటన్ను వరి అవశేషాలు కాల్చితే సుమారుగా 5. 5 కేజీల నత్రజని, రెండు కేజీల భాస్వరం, 2. 5 కేజీల పొటాష్ నష్టపోతాయి. గాలి కాలుష్యం కార్బన్ డయాక్సైడ్ , కార్బన్ మోనాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలవుతాయని పొగ వల్ల రోడ్డుపై విజిబిలిటీ తగ్గి ప్రమాదాలు సంభవిస్తాయి. పక్క రైతుల పొలాలకు ఆ మంటలు వ్యాపించి, ఆ రైతులు ఆస్తి, గడ్డి మేటలు ధాన్యం రాసులు, ప్రాణ నష్టాలు జరుగుతాయని పేర్కొన్నారు. అలాగే పరిసర ప్రాంతాల్లో గల విద్యుత్ తీగలు చెట్లు, పిల్లలకు నష్టం కలుగుతుందని, పంట అవశేషాలు కాల్చడం వల్ల ఆ పొగ వలన శ్వాసకోశ సమస్యలు దగ్గు వంటి , కంటి మంటలు, పిల్లలు వృద్ధులకు ఇబ్బంది కలుగుతాయని పేర్కొన్నారు. వరిగడ్డి పై డికంపోజర్ ద్రావణం పిచికారి చేసి పిచికారి చల్లడం వలన త్వరగా సేంద్రియ ఎరువుగా మారుతుందని,యంత్రాల వినియోగం అవశేషాలను నేలలో కలపడం వలన నేలలో సేంద్రియ కార్బన్ పెరిగి భూసారం పెరుగుతుందని తెలిపారు. వరి పంట అవశేషాలతో కంపోస్ట్ తయారుచేసి సేంద్రియ ఎరువుగా ఉపయోగించాలని తెలియజేశారు.



పశువుల మేతగా వినియోగం వరిగడ్డిని పశువుల మేతగా ఉపయోగించాలని, బేలర్ యంత్రం పొలాల్లో ఉన్న వరిగడ్డిని సేకరించి గట్టిగా బండిల్స్ రూపంలో తయారు చేసే యంత్రం. దాని వలన రైతులకు అదనపు ఆదాయం. ఈ వరిగడ్డిని పశువుల మేతగా మష్రూమ్ యూనిట్, పేపర్ మిల్లులు బయోమాస్ పరిశ్రమలకు సరఫరా చేయవచ్చుఅన్నారు. ఒక ఎకరంకు 60 నుంచి 80 బేలర్ రోల్స్ వరకు చేయవచ్చు. ఒక్క బేలర్ రోల్ బరువు 15 కేజీలు ఉంటుందని పేర్కొన్నారు. ఒక్క బేలర్ రోల్ ఖరీదు 100 వరకు ఉంటుందని ఒక్క బేలర్ కి రైతు ఖర్చు 30 నుంచి 35 రూపాయలు అవుతుంది. సుమారుగా ప్రతి రైతుకు సరాసరి 5000 రూపాయలు పంట అవశేషాలు బేలర్ రోల్ గా చేయించిన ఆదాయం వస్తుందని వ్యవసాయ సహాయ సంచాలకులు తెలిపారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల నష్టాలు నివారణ చర్యలు మీద గ్రామస్థాయి భూమాత రక్షణ కమిటీల ద్వారా ప్రతినెలా ఒకటి రెండు తేదీల్లో గ్రామస్థాయి సమావేశాల ద్వారా రైతులకు అవగాహనను రైతు సేవ కేంద్రాల ఇన్చార్జీలు కల్పిస్తున్నారని,రోజువారి గ్రామస్థాయి ముందస్తు సాగునీరు విడుదల మరియు ఖరీఫ్ సాగుకు సమాయుత్తం సమావేశాలు మండల వ్యవసాయ అధికారులు ఈనెల 19 నుంచి నిర్వహిస్తూ రైతులకు పంట అవశేషాలు కాల్చడం వల్ల నష్టాలు నివారణ చర్యలు అవగాహన కల్పిస్తున్నారని ఎండిఎ నాగ కుమార్ పేర్కొన్నారు. సిఐ ఎం వెంకటనారాయణ మాట్లాడుతూ పంట అవశేషాలు కాల్చడం వల్ల పక్క రైతు ప్రజలకు ఆస్తి నష్టం జరుగుతుందని, పొలాల్లో మైక్రో ఆర్గానిజం కూడా కాలిపోయి పోషకాలు ఆవిరెయ్యి తదుపరి పంటకు సరైన పోషకాలు అందవని మరియు వారు అదనపు ఎరువులు వేయడం వల్ల రైతులకు ఖర్చు పెరుగుతుందని కనుక ఏ రైతు కూడా పంట విశేషాలు కాల్చవద్దని రైతులకు విన్నపం చేశారు. అలా పంట విశేషాలు కాల్చడం వల్ల పక్కవారి ఆస్తులు నష్టం జరుగుతాయని ,దానికి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు .రెవెన్యూ డివిజనల్ అధికారిణి ఏ సరళావతి రైతుల పంట అవశేషాలు కాల్చకుండా వాటి భూముల్లో వేస్ట్ డీకంపోజర్ ద్వారా భూసారాన్ని పెంచుకోవాలని ద్వారా అదనపు ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ వేసవిలో చిన్న పిల్లలు కాలువలు, చెరువులలో స్నానం లకు, ఆటలుకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా గమనించుకోవాలని సూచించారు.

# పగడ్బందీగా పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్ పరీక్షలు

### డీఆర్వో డా.టి.తిప్పేనాయక్.

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

మే నెల 25 నుంచి జూన్ 04 వరకు జరగనున్న పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ, ఓపెన్ స్కూల్ పరీక్షలు పదో తరగతి, ఇంటర్మీడియట్ పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డా.టి. తిప్పేనాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణపై డీఆర్వో తిప్పే నాయక్.. వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 25 నుంచి జూన్ 04 వరకు జరగనున్నాయన్నారు. జిల్లాలో పదోతరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 22 పరీక్ష కేంద్రాల్లో 4,405 మంది విద్యార్థులు, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలకు 08 పరీక్షా కేంద్రాల్లో 1,386 మంది విద్యార్థులు, ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ కు సంబంధించి 11 పరీక్ష కేంద్రాల్లో 3,119 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఉదయం 09:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:45 వరకు జరిగే ఈ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎవరు ఎండ దెబ్బకు గురికాకుండా చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య



శాఖ ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నా రు, పరీక్ష కేంద్రాల పరిధిలో తగినన్ని ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. సమావేశంలో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, ఎడీసీఈబీ సెక్రటరీ వెంకటరావు, అసిస్టెంట్ కమీషనర్ ఫర్ ఎగ్జామినేషన్, పోస్టల్, ఆర్టీసీ వైద్య ఆరోగ్యం ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి పీఎండీఎస్ కిట్లు ఎంతో మేలు

-జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మండల కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి చెన్నారావు ఆధ్వర్యంలో గురువారం పీఎండీఎస్ (నవధాన్యాలు) విత్తన కిట్ల తయారీ కార్యక్రమం నిర్వహించారు. తొలి విడతగా 150 కిట్లను సిద్ధం చేసి రైతులకు రూ.1400 ధరకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకటేష్ మాట్లాడుతూ నవధాన్యాల సాగుతో భూమి సారవంతం కావడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం, సేంద్రియ కార్బన్ శాతం పెరుగుతాయని తెలి పారు. అలాగే పురుగులు, తెగుళ్ల తగ్గి జీవవైవిధ్యం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పంట దిగుబడులు, నాణ్యత పెరగడంతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ ఇంచార్జి అనంత పద్మనాభం, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏపీ ఎఫ్డిసి కార్యవర్గం ఎంపిక

ఏపిఎఫ్‌డిసి చైర్మన్‌గా భరత్ భూషణ్
వైస్ చైర్మన్‌గా మెహర్ రమేష్
మరో 14 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు



ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి

ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిల్మ్ టివి థియేటర్ అభివృద్ధి సంస్థ చైర్మన్, డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్ గా నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ పి.భరత్ భూషణ్ పేరుకే మొగ్గు చూపించింది. వైస్ చైర్మన్ గా దర్శకుడు మెహర్ రమేష్ ను ఎంపిక చేసింది. 14 మంది డైరెక్టర్లను నియమించింది. సినీ రచయిత, తెనాలి కళల కాణాచి పరిషత్ నిర్వాహకులు బుర్రా సాయి మాధవ్, చిలకలూరిపేటకు చెందిన రిటైర్డ్ అధ్యాపకులు, రచయిత డా. కందిమళ్ల సాంబశివరావులను డైరెక్టర్లుగా నియమించారు. అలాగే హీరో సుమన్ తల్వార్, హీరో శివాజీ, నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, కూచిభోట్ల వివేకానంద, నటి ఝాన్సీ, సీనియర్ జర్నలిస్ట్ కె.ఉమా మహేశ్వరరావు, దర్శకుడు వి. సముద్ర, మీర్ ఎస్., ఎ.సత్య నారాయణ, ఎస్.వెంకట కృష్ణారెడ్డి, జి.రాజ్ వెంకటేశ్వర యాదవ్, డి. సత్యనారాయణ లను డైరెక్టర్లుగా నియమించారు. ఇక టివి, సినిమా నంది అవార్డులు, నంది నాటకోత్సవాలు ఈ కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సినిమా, టివి షూటింగులు జరిగేందుకు, సినీ, టివి, రంగస్థల కళాకారుల అభివృద్ధికి ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చిత్తశుద్ధితో కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు

## సంక్షేమ వసతి గృహాలలో పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

పాఠశాలలు పునఃప్రారంభం నాటికి జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల అన్నిటిని పూర్తి సంసిద్ధతతో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువా రం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అన్ని సంక్షేమం వసతి గృహాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వసతి గృహాల్లో చేపట్టిన పనుల పురోగతి, సప్ల మెంటరీ పరీక్షలకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగ తుల నిర్వహణ, అడ్మిషన్లు, వసతి గృహాల్లో కావలసిన నిత్యవసర సరుకులు సమకూర్చుకోవడం, నెట్ జీరో కమిటీ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, డిజేబుల్ సంక్షేమ అధికారులతో చర్చించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. వేసవి సెలవులు అనంతరం తిరిగి వసతి గృహాలు తెరిచినాటికి జిల్లాలోని అన్ని వసతి గృహాలు, కేజీబీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్, కిచెన్, డార్మెంటరీ లు అన్నీ పూర్తి సంసిద్ధతతో ఉండేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేనాటికి విద్యార్థులు నూరు శాతం హాజరయ్యేలా వసతి గృహ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాల్లోకి అవసరమైన నిత్యవసర వస్తువులు సకాలంలో సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నెట్ జీరో కమిటీలోని అన్ని అంశాలను సంక్షేమ వసతి గృహాల్లో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షపు నీరుని భూమిలో ఇంకెలా చూడడంతో పాటు అవకాశం ఉన్నచోట ఆవరణాలలో మొక్కలు పెంపకంపైన దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ ఎం.శోభారాణి, బీసీ సంక్షేమ అధికారి ఎ.శ్యామల కుమారి, డా.బీఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల సమన్వయ కర్త రాజకుమారి, గిరిజన సంక్షేమ అధికారి ఎన్.నాగమల్లేశ్వర రావు; వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాసు, డ్వామా పీడీ ఎస్ మధుసూదన్, డీఆర్డీఏ డీపీఎం రాజా రాయ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి రాజశేఖర్ రెడ్డి మరణంతో లబ్ది ఎవరికి?

- నేర రాజకీయాలపై పూర్తి ఆత్మ రక్షణలో జగన్‌రెడ్డి
- అమరావతి నిర్మాణంతో రోజురోజుకీ బీపీ పెంచుకుంటున్న మాజీ సిఎం జగన్‌రెడ్డి
- విశాఖలో జగన్ మహల్ నిర్మాణానికి పెట్టిన ఖర్చెంత?
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే సంతానమే సంపద విధానం
- జగన్‌రెడ్డిపై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

తన ఐదేళ్ల పాలనను 'ఆటవిక పాలన'(జంగిల్ రాజ్)కు ప్రతీకగా మార్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని...ప్రజలు మర్చిపోతారేమోననే భయంతో నెలకోసారి బెంగుళూరు నుంచి వచ్చి తాడేపల్లి మహల్‌లో పత్రికా సమావేశాలు పెట్టనవసరంలేదని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చురకలు వేశారు. గురువారంనాడు పత్రికా సమావేశంలో జగన్‌రెడ్డి చేసిన పలు వ్యాఖ్యలపై మంత్రి నేడొక పత్రికా ప్రకటనలో ధ్వజమెత్తారు,

**నేర రాజకీయాలు-ఆత్మ రక్షణలో జగన్ రెడ్డి**

నేర చరిత్ర గల కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రికి విలువలతో కూడిన రాజకీయాలపై మాట్లాడే నైతిక హక్కు ఏమాత్రం లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌రెడ్డి, జగన్‌రెడ్డిల ఆలోచనలు, వ్యవహార సరళి రాష్ట్ర ప్రజలకు సవివరంగా తెలుసునని, ఆ నేపథ్యంలోనే జగన్‌రెడ్డి గురువారం నిర్వహించిన పత్రికా సమావేశంలో పూర్తి ఆత్మ రక్షణ ధోరణిలో ఎదుటివారిపై దాడి చేసే విఫలయత్నం చేశారని మంత్రి వివరించారు. తనకు అందని ఎత్తులో ఉన్న వారిపై ఉమ్మి వేయాలని చూస్తే...అది తనపైనే పడుతుందన్న వాస్తవాన్ని జగన్ తెలుసుకోవాలని మంత్రి ఎద్దేవా చేశారు.

**తండ్రి మరణంతో లబ్ధి ఎవరికి?**

తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి శవం సాక్షిగా ముఖ్యమంత్రి పదవి కోసం జగన్‌రెడ్డి బేరసారాలు జరిపిన వాస్తవం రాష్ట్ర ప్రజలకు తెలుసునని, తండ్రి మరణం పట్ల అనుమానాలుంటే ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎందుకు నివృత్తి చేసుకోలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్ ను నిలదీశారు. తన తాత హత్యకు కారకులైన వారిని ఉపేక్షించి వదిలేయడం తన మంచితనానికి నిదర్శనంగా జగన్‌రెడ్డి చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. అదే జగన్‌రెడ్డి బాబాయి వివేకానందరెడ్డి హత్యకు కారకులైన కుట్రదారులు, హంతకులను కాపాడడానికి విశ్వ ప్రయత్నాలు చేశారని, ఇది కూడా ఆయన మంచితనానికి నిదర్శనమా అని జగన్ స్పష్టం చేయాలని మంత్రి నిలదీశారు. దీంతో జగన్‌రెడ్డి వ్యాఖ్యలకు, చేతలకు పొంతన లేదనేది స్పష్టమవుతోందని మంత్రి అన్నారు.

**అమరావతి నిర్మాణంతో బీపీ పెంచుకుంటున్న జగన్**

తన ఐదేళ్ల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం తర్వాత శరవేగంగా సాగుతున్న రాజధాని నిర్మాణంతో జగన్ రెడ్డికి రోజురోజుకీ రక్తపోటు(బీపీ) పెరుగుతోందని, దాని కారణంగానే అసత్య ప్రచారానికి దిగజారుతున్నారని మంత్రి విమర్శించారు. తన కుటుంబం కోసం ప్రజాధనంతో విశాఖపట్నంలో కట్టుకున్న జగన్ మహల్ నిర్మాణం ఖర్చు గురించి మాట్లాడకుండా ఆరోపణలు చేయడం అనుచితం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు రాజధాని విషయంలో మూడు ముక్కలాటాడి ప్రతి పక్షంలో ఉండి నేడు తాను చేసిన 'మావిగన్' ప్రతిపాదనకు ప్రజల మద్దతు పోటెత్తుతోందని చెప్పుకోవడం జగన్‌కే చెల్లుతుందని, ప్రజలు మావిగన్‌ను నిర్ద్వందంగా తిరస్కరించారని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

**కల్తీ మద్యం తయారీదారుల పట్ల మానవత్వమా?**

కల్తీ మద్యం తయారీ ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి జోగి రమేష్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తోందంటూ మానవతావాదానికి జగన్ కొత్త నిర్వచనం చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. రమేష్‌ను జైలులో ఉంచడం మానవత్వానికి విరుద్ధమైతే...గత ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును 53 రోజులు జైలులో నిర్బంధించడం ఏ కోవలోకి వస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్ ను నిలదీశారు.

**సంతానమే సంపద-దూర దృష్టికి తార్కాణం**

సంతానోత్పత్తి నియంత్రణ కారణంగా చైనాతో పాటు పలు దేశాలు ఎదుర్కొంటున్న మానవ వనరుల సమస్యల నేపథ్యంలో...రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటును ప్రస్తుత 1.50 నుంచి 2.10కు పెంచే దిశగా దీర్ఘకాలిక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తే...తేలికచేసి మాట్లాడడం జగన్ హ్రస్వ దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టికి తార్కాణాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అధిక సంతానం బాగోకులకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేందుకు వివరణాత్మక ప్రణాళికలను కూడా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని, ఈ విషయంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు త్వరలో తగు కార్యక్రమాలను ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. జనాభా స్థిరీకరణతోనే ఆశించిన మేరకు పాపులేషన్ డివిడెండ్ లభిస్తుందన్న వాస్తవం ఆధారంగా ఈ నూతన విధానానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మంత్రి స్పష్టం చేశారు

**వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్‌రెడ్డి**

నూతన వైద్య కళాశాలల నిర్మాణం, నాడు-నేడు పనులకు సంబంధించి నిర్దేశించిన వ్యయం లక్ష్యాలలో 15 శాతం మాత్రమే ఖర్చు చేసి, మాజీ సిఎం జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం కుటిలత్వమని మంత్రి అన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.2,500 కోట్లు బకాయిలు పెట్టిన జగన్‌రెడ్డి ఈ అంశంపై మాట్లాడే హక్కు లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 22, మే 2026

## బీసీ గురుకుల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్లు

**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

విద్యతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని, దీన్ని దృష్టిలో పెట్టుకునే బీసీ గురుకులాలు విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్, షూస్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు వాటిలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురు క్రీడాకారులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి సవిత అభినందించారు. గత నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకూ రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో గుంటూరుకు చెందిన టి.నాగజ్యోతి 76 కేజీల విభాగంగా జూనియర్ స్థాయిలో పోటీ పడింది. బాలిక 355 కేజీలు ఎత్తి, జాతీయ స్థాయి రికార్డు సాధించి బంగారు పతకం గెలిచుకుంది. అదే జూనియర్ స్థాయి విభాగంలో పోటీపడిన కె.సత్యరామ్ రాజ్ 53 కేజీల విభాగంలో 110 కేజీలు ఎత్తి జాతీయ స్థాయి రికార్డు సాధించి బంగారు పతకం గెలుచుకున్నాడు. సబ్ జూనియర్ స్థాయి విభాగంగా పోటీపడిన వినోద్ కుమార్ 110 కేజీలు ఎత్తి, జాతీయ స్థాయి రికార్డు సాధించి బంగారు పతకం సాధించాడు. ఈ ముగ్గురు క్రీడాకారులతో పాటు వారికి కోచింగ్ అందజేసిన ఎండీ కమ్రుద్దీన్ ను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులతో విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్ సూట్ లతో పాటు షూస్ కూడా అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవిత బంగారు పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధం చట్టాల నిబంధనలు పాటించాల్సిందే

**- జంతు సంక్షేమ చట్టాల నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

గోవధ నిషేధం, జంతు సంక్షేమ చట్టాలు (పీసీఏ యాక్ట్, 1960), రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని.. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, డీసీపీ కేజీవీ సరిత స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బక్రీద్ సందర్భంగా జంతు వధపై చట్టపరంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై జరిగిన సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. ఎం.హనుమంతరావు, డీసీపీ కేజీవీ సరిత పాల్గొన్నారు. సమావేశంలో ఈ అధికారులు మాట్లాడుతూ ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధమని, చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. లైసెన్సు లేని వధ శాలలో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించకూడదని.. ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టు యానిమల్స్ యాక్ట్-1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించకూడదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, జంతు సంరక్షణ చట్టం, 1977ను సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా, డివిజన్, మండలస్థాయి ప్రత్యేక కమిటీలు పనిచేయాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా జిల్లాలో ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకునేలా జంతు హింస నివారణ చట్టాలు ఉల్లంఘనలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, పశుసంవర్ధక, రవాణా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చట్టాలు ఉల్లంఘనలు జరక్కుండా ప్రత్యేకంగా నిఘా పెట్టి పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఎ.శ్రీ పద్మ, ఎం.వెంకటేశ్వర్లు, గోవింద్ సాబూ, గో రక్ష సేవా సమితికి చెందిన వినోద్ కుమార్ రాజ్ పురోహిత్, గో పరివార జేఏసీకి చెందిన టి.సురేష్, గోశాల ఛైర్మన్ శివరావు, సమన్వయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణం తీవ్ర విషాదకరం - వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతి నిధి-తాడేపల్లి

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన దువ్వూరు మునిశేఖర్ రెడ్డి అకాల మరణం తీవ్ర విషాదానికి గురిచేసిందని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తెలిపారు. పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై సేవలందించిన నాయకుడిగా మునిశేఖర్ రెడ్డి పనిచేశారని వైయస్ జగన్ గుర్తుచేశారు. పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మునిశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం, మనోబలం ప్రసాదించాలని ప్రార్థించారు. మునిశేఖర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

రాష్ట్రంలో ఎండ తీవ్రత రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. సోమవారం వరకు ఎండ తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 మధ్య ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇవాళ పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో గరిష్ఠ ఉష్ణోగ్రత 48.1 డిగ్రీలు నమోదైందని, 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు దాటినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 28 జిల్లాలకుగాను 20 జిల్లాల పరిధిలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని ఆయన వెల్లడించారు. ఇందులో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో 26, ప్రకాశం 23, కృష్ణా 22, ఏలూరు 21, బాపట్ల 20, ఎన్టీఆర్ 15, గుంటూరు 14, మార్కాపురం 11 మండలాల్లో ఎండ ఉధృతి ఎక్కువగా చూపిందని పేర్కొన్నారు. అలాగే శుక్రవారం(22-05-2026) 15 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 219 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. రాబోవు రెండు రోజులు క్రింద విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యేందుకు అవకాశం ఉన్నట్లు ఏపిఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు

## నక్కపల్లిలో సైనింగ్ స్టార్స్ అభినందన కార్యక్రమం

- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసిన హోంమంత్రి అనిత
- కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది
- మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ విద్యా వ్యవస్థ అంతర్జాతీయ ప్రమాణాల దిశగా ముందుకు సాగుతోంది
- వంద రోజుల ప్రణాళికలతో ఈసారి పదో తరగతి ఫలితాలు గతంలో ఎన్నడూ లేనంతగా వచ్చాయి
- ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలను పత్రికల్లో ప్రకటనల రూపంలో ప్రచురించడం ఒక చరిత్ర..హోం మంత్రి అనిత



ప్రజాభూమి ప్రతినిధి-నక్కపల్లి


అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో సైనింగ్ స్టార్స్ అభినందన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. మొత్తం 103 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున సొంత నిధుల నుంచి నగదు బహుమతులు అందజేశారు. నగదు బహుమతితో పాటు సాలువా, మెమెంటో, ప్రశంసాపత్రాలను అందించి సత్కరించారు. అనకాపల్లి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థులను కూడా ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని మంత్రి అందజేశారు. విద్యార్థులకు మంచి ఫలితాలు తీసుకురావడంలో కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా మంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్ కలిసి సత్కరించారు. గత సంవత్సరం కూడా పాయకరావుపేట నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సొంత నిధులతో ప్రోత్సాహకాలు అందించి సన్మానించినట్లు ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ విద్యా వ్యవస్థ అంతర్జాతీయ ప్రమాణాల దిశగా ముందుకు సాగుతోందన్నారు. వంద రోజుల ప్రణాళికలతో ఈసారి పదో తరగతి ఫలితాలు గతంలో ఎన్నడూ లేనంతగా వచ్చాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలను పత్రికల్లో ప్రకటనల రూపంలో ప్రచురించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని చెప్పారు. గత ప్రభుత్వంలో విద్యార్థులకు నాసిరకం బ్యాగులు ఇచ్చారని విమర్శించారు. ఈసారి పదో తరగతి ఫలితాల్లో బాలికలే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, ఆడపిల్లలు బంగారు తల్లులని కొనియాడారు. పిల్లల పెంపకంలో ఆడ, మగ తేడా చూపకూడదని, వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు. చిన్న చిన్న తప్పిదాల వల్ల కొందరు విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన ఉండాలని, ప్రతి విద్యార్థికి ఒక స్పష్టమైన లక్ష్యం అవసరమని తెలిపారు. యువత కూడా రాజకీయాల్లోకి రావాలని హోంమంత్రి పిలుపునిచ్చారు.

## జిల్లాలో విజయవంతంగా పీ4 ముందుకు

**- బంగారు కుటుంబాల ప్రగతికి చేయూతనందిస్తున్న మార్గదర్శులు**

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన పీ 4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా ముందుకెళ్తోంది. గతేడాది రాష్ట్రంలోనే తొలిసారిగా నందిగామ నియోజకవర్గం, ముప్పాళ్లలో బంగారు కుటుంబాలకు మార్గదర్శుల ద్వారా సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. అది మొదలు కేవలం ఆర్థిక సహాయం అందించి ఊరుకోవడమే కాదు.. ఓ పేద కుటుంబాన్ని పేదరికం నుంచి పూర్తిగా బయటపడే వరకు, ఆర్థికంగా నిలదొక్కుకొని సమాజంలో సగర్వంగా నిలబడే వరకు మార్గదర్శులు.. బంగారు కుటుంబాలకు చేయూతనిస్తున్నారు. ఈ క్రమంలోనే సెంటిని బయో ప్రొడక్ట్స్ సంస్థ ద్వారా కొండ్రు వెంకటరావమ్మ బంగారు కుటుంబానికి ఇప్పటికే ఆటో, కుట్టుమిషన్ అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆసరా లభించింది. ఈ కుటుంబానికి గౌరవ ముఖ్యమంత్రి హామీతో ప్రభుత్వం అందించిన స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు సెంటిని బయో ప్రొడక్ట్స్ సంస్థ రూ. 3 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించింది. గురువారం కలెక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కొండ్రు వెంకటరావమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బంగారు కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానించి, సమాజంలో ఉన్నతంగా ఎదిగే వరకు మార్గదర్శుల ద్వారా సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. పీ4 అనేది ఓ వినూత్న కార్యక్రమమని.. రాష్ట్రంలోనే కాదు దేశంలోనూ, ప్రపంచంలోనూ ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో సెంటిని బయో ప్రొడక్ట్స్ సంస్థ యాజమాన్యానికి చెందిన కె.శ్రీవల్లి, జనరల్ మేనేజర్ కె.మనోజ్ కుమార్ పాల్గొన్నారు.



## స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు-2026

- 20 తీర్మానాలను చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరోలో నిర్ణయం
- పండుగలా మహానాడు నిర్వహించాలన్న టీడీపీ అధినేత



ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

మహానాడు-2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది. 20 తీర్మానాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. గురువారం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్‌గా జరిగిన ఈ పొలిట్ బ్యూరో భేటీలో సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పాల్గొనగా... వేర్వేరు ప్రదేశాల నుంచి మిగిలిన పొలిట్ బ్యూరో సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన సమావేశంలో మహానాడు నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ఏయే తీర్మానాలు ప్రవేశపెట్టాలి... తీర్మానాల్లో సారాంశం ఏ విధంగా ఉండాలి.. వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ నెల 27, 28వ తేదీల్లో జరగనున్న మహానాడులో మొత్తంగా 20 తీర్మానాలను ప్రవేశపెట్టాలని పొలిట్ బ్యూరోలో నిర్ణయించారు. వీటిల్లో 10 ఏపీ, 4 తెలంగాణ, 1 అండమాన్ కు సంబంధించి తీర్మానాలు ఉన్నాయి. వీటితో పాటు మరో 4 ఉమ్మడి తీర్మానాలతో పాటు... అంతిమంగా కీలక రాజకీయ తీర్మానం చేపట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయిచింది. ఇక 2026 మహానాడును స్త్రీ శక్తి థీమ్ తో నిర్వహించాలని నిర్ణయించడంతో... దాన్ని ప్రతిఫలించేలా మహానాడు ఉండాలని.. అలాగే ప్రసంగాలు ఉండాలని సీఎం ఆదేశించారు. పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు, మహిళా సాధికారతకు, వారికి హక్కులు కల్పించే విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారనే అంశాన్ని వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతీ పథకంలోనూ మహిళలను భాగస్వాములను చేసేలా చర్యలు తీసుకుంటున్నామనే విషయాన్ని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపడుతోన్న కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు వంటి వాటిపై కూలంకుషంగా చర్చించాలని సీఎం ఆదేశించారు. ఈ మహానాడులో జరిగిన చర్చతో రాష్ట్రంలో అమలవుతున్న పథకాలపై మరోసారి చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇక మన దేశం-మన బాధ్యత పేరుతో పొదుపు చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేకంగా చర్చ జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అరాచకాలను, కుట్రలను బహిర్గతం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన పెంచేలా ఉండాలని పొలిట్ బ్యూరో అభిప్రాయపడింది. ఇక తెలుగుదేశం చరిత్ర, ఎన్టీఆర్ సిద్ధాంతాలపై నేటి తరానికి తెలిసేలా మహానాడులో ప్రజెంటేషన్స్ ఇవ్వనున్నారు. హైబ్రీడ్ పద్ధతుల్లో ఈసారి మహానాడు జరుగుతున్నా... మహానాడు స్ఫూర్తి మాత్రం కొనసాగాలని సీఎం సూచించారు. మహానాడు కార్యక్రమాన్ని పండుగలా చేపట్టాలని పొలిట్ బ్యూరో సమావేశంలో సీఎం చంద్రబాబు సూచించారు. రెండు రోజుల ముందు నుంచి ప్రతి ఇంటిపై టీడీపీ జెండా ఎగరేయాలన్నారు. పార్టీ అగ్రనాయకత్వం మొదలుకుని క్షేత్ర స్థాయి కార్యకర్త వరకు మహానాడులో భాగస్వాములను చేసేలా నిర్వహించాలని టీడీపీ అధినేత ఆదేశించారు. ఇక అన్ని క్లస్టర్లల్లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టి మహానాడును ప్రారంభించాలని పొలిట్ బ్యూరో సమావేశంలో నిర్ణయించారు.

## అభివృద్ధిని గాలికి వదిలి.. పదవులు అనుభవించారు

- వైసీపీ నాయకులకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన మంత్రి నిమ్మల
- రూ.1.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

వైసిపి ఐదేళ్ల పాలనలో పలు పదవులు అనుభవించి అభివృద్ధిని పట్టించుకోలేని వైసీపీ వాళ్లు నేడు సిగ్గు లేకుండా అభివృద్ధి, తాగునీటి గురించి మాట్లాడుతున్నారని... అటువంటి వారికి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర జలవనుల్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. అబద్ధాలు అసత్యాలతో ప్రజలను మళ్లీ దగా మోసం చేయాలనుకుంటే నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు. పాలకొల్లు మండలం దిగమర్రు, పెద్ద మామిడిపల్లి, కొత్తపేట, వరిధనం, పాలకొల్లు రూరల్ గ్రామాల్లో రూ. 1.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మంత్రి నిమ్మలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరిధనం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో పాలకొల్లు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు మాట్లాడుతున్న అవాస్తవాలపై మంత్రి నిమ్మల ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. పాలకొల్లులో తాగునీటిని రోజు ఒక పూట సరఫరా జరుగుతున్న దానిపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయం చేస్తున్నారని, ఇది ఇప్పటి నుంచి అమలు జరుగుతున్నది కాదని గత ఎమ్మెల్యేల హయాంలోనూ, ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం లోను ఒక పూట సరఫరా జరగలేదా అంటూ ప్రశ్నించారు. కాలువలకు నీరు వదిలేవరకు ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకూడదని ఉద్దేశంతోనే ముందస్తుగా ఒక పూట సరఫరాతో పాటు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. వైసీపీలో సస్పెండ్ అయి అన్ని పార్టీల్లోనూ చేరేందుకు ప్రయత్నాలు చేసి చివరకు మళ్లీ వైసీపీలోకి వచ్చిన ఓ నాయకుడు అభివృద్ధి ఏం జరిగిందని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ నాయకుడు ఎమ్మెల్సీ, జడ్పీ ఛైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ వంటి పదవులు సైతం అనుభవించి కనీసం సొంతూరు ఆగర్తిపాలెం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. మరో నాయకుడైతే కనీసం ఆయన వార్డులో వైసీపీకి మూడు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికల్లో నలభై యాభై ఓట్లు మించి రాలేదని, మూడో స్థానంలో ఉందంటే అతని పరిస్థితి ఏంటో తెలుసుకోవాలన్నారు. అబద్ధాలు అసత్యాలతో ప్రజలను నమ్మించాలనుకుంటే నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. తను చేసే అభివృద్ధి, ప్రజలకు అందించే సంక్షేమాన్ని ఎవరు అడ్డగించలేరని, ఇంకా తనకు మొదటిసారి ఎన్నికల్లో 6000 మెజార్టీ, రెండోసారి 18000 మెజార్టీ, మూడోసారి 70 వేల పైబడి మెజార్టీ వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. సభలో ఈ కార్యక్రమంలో చైర్మన్ కోడి జయభాస్కర్, ఉన్నమట్ల కబర్ది , ఎమ్మార్వో యడ్ల దుర్గ కిషోర్, నాయకులు పాముల రజని కుమార్, పోతుల సూరిబాబు, ద్రాక్షారపు జ్యోతి కౌరు సందీప్ కుమార్, కౌరు మురళి, రాపాక నగేష్ కరుణాకర్, కౌరు భారతి, తమ్మినీ డి చంద్రశేఖర్, రాపాక డేవిడ్ రాజు, రాపాక విజయరాతనం, తమ్మిని డి సాయి, తమ్మిని డి రాజేష్ బండి పెద్దిరాజు, గుబ్బల కృష్ణమోహన్, పరువు సత్యనారాయణ, దో డ్డ ఏడుకొండలు, అంబటి శేషగిరి, పాముల చిట్టిబాబు, కేతరాజు, కేత రామకృష్ణ, రాయి ప్రసాద్, మాతా రత్నరాజు, అందే కోటి వీరభద్ర, ఇంటి ట్టి శ్రీరాముడు, ఇంటి ప్రసాద్, వర్ధనపు కాంతారావు, పెచ్చెట్టి నాగరాజు, కొలుకులూరి అర్జున్ రావు బూత్ కన్వీనర్లు గ్రామ ప్రజలు తదితరు నాయకులు పాల్గొన్నారు

